


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## మహిళలపై ఆ భాషేమిటి?

- వైసీపీ నేత సజ్జలపై మంత్రి లోకేష్ మండిపాటు

11

# స్వర్ణాంధ్ర సాకారానికి..

- 2047 విజన్ సాధనకు సరికొత్త మార్గాలు
- జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల ఏర్పాటుతో కొత్త చరిత్ర
- ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

2





## రోడ్లను పరిగెత్తించండి!

- శరవేగంగా ప్రాజెక్టుల నిర్మాణం సాగాలి
- అన్ని క్లియరెన్సులు జులైనాటికి పూర్తి చేయాలి
- ఈ ఏడాది 1,040 కి.మీ. జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యం
- రహదారుల అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

3

## క్వాంటమ్ వ్యాలీ.. ఓ స్పెషల్ కావాలి

- సిలికాన్ వ్యాలీలా ప్రత్యేకతను సంతరించుకోవాలి
- ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- 30న క్వాంటమ్ మిషన్‌పై విజయవాడలో వర్క్ షాప్
- ఐటీ రంగ నిపుణులనుంచి సలహాలు స్వీకరణ
- క్వాంటమ్ వాలీ ఎకోసిస్టం ఏర్పాటుపై అభిప్రాయాల సేకరణ

3





## బదిలీల్లో ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్

- మంత్రి లోకేష్ కీలక ప్రకటన
- అంతకుముందు పార్టీ ఎమ్మెల్సీలతో విస్తృత చర్చ

11

ప్రాంతాలు, కుల, మతాల మధ్య..

## విభేదాలకు వైసీపీ కుట్ర

- నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం
- వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- జులై 1 నుంచి గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని వివరించాలి
- పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం

10

## ప్రైవేటురంగాన్ని తలదన్నేలా ప్రభుత్వ విద్య

- తీర్చిదిద్దుతామని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికే సంస్కరణలు
- రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం
- కష్టపడి చదివే బాధ్యత మీది.. మేం చేయూత అందిస్తాం
- జీవితంలో ఏస్థాయికి చేరినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి
- షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రదానం చేసిన మంత్రి లోకేష్

4





## మనందరిదీ టీడీపీ కుటుంబం

- నమ్ముకున్న సిద్ధాంతం కోసం కార్యకర్తలు పనిచేయాలి
- ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పులేదు, ఇకపై ఊరుకోను
- ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదు
- సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం
- పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్

9


## అన్ని విధాలా పతనమైంది జగన్ ముఠానే

- కుటుంబ విలువలు, సామాజిక విలువలు, రాజకీయ విలువలు అన్నీ దిగజార్చారు
- తండ్రి మాటను తుంగలో తొక్కి.. తల్లీ చెల్లిని మోసం చేసి కుటుంబ విలువలు పతనం చేశారు
- ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను నరికి చంపిన నరహంతకుల్ని రక్షిస్తూ.. రక్త సంబంధాల్ని పతనం చేశారు
- కుల, మత ప్రాంతీయ విద్వేషాలతో సామాజిక విలువలు పతనం చేస్తున్నారు
- మితిమీరిన లూటీలు.. నేరాలతో రాజకీయ విలువలు పతనం చేశారు
- మహిళల శీలహనన ప్రచారాలతో నైతిక విలువలు పతనం చేశారు
- తమ పతనాన్ని ఎదుటివారికి అంటకట్టి కిరాయి రాతలు రాయిస్తున్నారు
- తన కంట్లో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసులు వెతుకున్న వర్ధెల్లి మురళి కుతంత్రం -21
- కుల విద్వేష రాజకీయాలకు దిగజారింది జగన్ ముఠానే
- ప్రజా రాజధానిని కమ్మరావతి అంటూ దిగజారుడు ప్రచారం చేశారు
- 49మంది డిఎస్పీల ప్రమోషన్లలో 45మంది కమ్మవారికి ఇచ్చారని జగన్ ముఠా పచ్చి అబద్ధపు ప్రచారం చేసింది
- 73 ఏళ్ల ఏపీ చరిత్రలో ఒక్క కమ్మకు కూడా మంత్రి పదవి ఇవ్వనిది జగన్ హయాంలో మాత్రమే
- కమ్మవారి పరిశ్రమలు, ఆస్తులపై దాడి చేయించింది జగన్ పాలనలోనే
- నిరాధార నిందలతో కోడెల శివప్రసాద్ ప్రాణాలు తీశారు

7

# స్వర్ణాంధ్ర సాకారానికి..

## 2047 విజన్ సాధనకు సరికొత్త మార్గాలు






అమరావతి (చైతన్య రథం): జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని... ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని ముఖ్యమంత్రి అన్నారు. కార్యాలయం ఏర్పాటుతోపాటు 9మందితో టీమ్ కూడా ఇస్తున్నామని... ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలకు ఇది మంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సూచించారు. సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులతో విజన్ అమలుపై చర్చించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఎమ్మెల్యే అధ్యక్షుడిగా యాక్షన్ ప్లాన్ యూనిట్

'నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, మున్సిపాలిటీ/ నగర పంచాయతీ ఛైర్మన్, ఆర్డీఓ/ సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రతీ నియోజకవర్గంలో ఇందుకోసం కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కార్యాలయాలు... నియోజకవర్గ ఎమ్మెల్యే-1, జిల్లా నోడల్ ఆఫీసర్-1, అకడెమిషియన్-1, యువ ప్రొఫెషనల్-1, విజన్ స్టాఫ్ (జివిస్‌డబ్ల్యుఎస్) ఐదుగురు.. ఇలా 9మంది టీమ్‌తో పనిచేస్తా'రని సీఎం చంద్రబాబు వివరించారు.

### వచ్చే 2 ఏళ్లలో 3వ ఆర్థిక వ్యవస్థగా భారత్

'అధికారం వచ్చిన ఏడాదిలోపే విజన్ రూపొందించుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు అయ్యే నాటికి ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్-2047' తీసుకువస్తే, దానికి అనుబంధంగా రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్ రూపొందించుకున్నాం. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇటీవల అవతరించింది. వచ్చే రెండేళ్లలో 3వ స్థానానికి చేరుకుంటాం. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులు ఆర్జిస్తున్నారు. అందులో 30 శాతంపైనే తెలుగువారు ఉన్నారు. ఇది కొనసాగించి, మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాల్సి ఉంది' అని ముఖ్యమంత్రి చెప్పారు.

- జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల ఏర్పాటుతో కొత్త చరిత్ర
- ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు



### 10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047

'పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయస్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు- బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్.. ఇలా 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ నిర్దేశించుకున్నట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి

'వాట్సప్ గవర్నన్స్ ద్వారా 400కి పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. వచ్చే 2 నెలల్లో మొత్తం ప్రభుత్వ సేవల్ని మన మిత్రతో పొందవచ్చు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, సచివాలయ స్థాయిల్లో విజన్ అమలు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' రాష్ట్రంగా ఉండాలనేది మన అంతిమ లక్ష్యం. రాష్ట్రంతోపాటు 26 జిల్లాలకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు సిద్ధం చేశాం. విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షణ, అమలుకు ప్లానింగ్ విభాగం, జీఏడీ, ఐటీఈ -సీ, ఆర్టీజీఎస్, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, ఫైనాన్స్, ఐ అండ్ పీఆర్, సీఎంఓ కలిసి పనిచేస్తున్నాయి. 26 జిల్లాలకుగాను ఐదేళ్ల రోడ్‌మ్యాప్ రూపొందించాం. లక్ష్యాలను సాధించడం కోసం యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర విజన్-2047తో పాటు ఈ నాలుగేళ్లలో ఏమి చేస్తాం అనేది ప్లాన్ చేసుకోవాలి. అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఆగస్ట్ 15కు 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు, అలాగే అమరావతిలో రతన్ టాటా హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. సేవల రంగంపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం. ఆదాయం పెరిగితే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలం. టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నాం. మానవతా దృక్పథంతో పరిపాలన సాగాలి. తల్లికి వందనం ఈనెలలో ప్రారంభిస్తున్నాం. ఆగస్ట్ 15న ఫ్రీ బస్ ఇస్తాం. దీపం పథకంలో భాగంగా ఇకనుంచి అకౌంట్‌కు నేరుగా డబ్బు జమచేస్తాం. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చాం. జీరో పావర్టీ లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆగస్ట్ 15కల్లా 15 లక్షల బంగారు కుటుంబాలను... మార్గదర్శులు దత్తత తీసుకునేలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో రిఫరల్ విధానం తీసుకొచ్చి ఎక్కువమంది మార్గదర్శులను పరిచయం చేసే అధికారులను అవార్డులు ఇస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రధానంగా 10 రంగాల అభివృద్ధి

'వ్యవసాయం; పాడి, మత్స్య -హార్టికల్చర్ రంగాలు; పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్; సేవల రంగం మరియు ఐటీ; ఆరోగ్యం, వైద్య సౌకర్యాలు; విద్య మరియు నైపుణ్యాభివృద్ధి; పర్యావరణం -సహజ వనరుల పరిరక్షణ; మౌలిక వసతులు -రోడ్లు, నీటి పథకాలు, ఇళ్లు; పట్టణాభివృద్ధి మరియు గ్రామీణాభివృద్ధి; పాలనా సామర్థ్యం, డిజిటల్ గవర్నెన్స్... ఇలా 10 రంగాలను ప్రధానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యం నిర్దేశించారు.

### డయాఫ్రమ్ కాపాడకపోవడం వల్లే పోలవరం ఆలస్యం

'గత ప్రభుత్వంలో డయాఫ్రమ్ వాల్ పరిరక్షించి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది. అయినా 2027కల్లా పూర్తిచేస్తాం. అమరావతిని 2028నాటికి నిర్మిస్తాం. విశాఖను ముంబైలా తీర్చిదిద్దేలా ప్రయత్నిస్తున్నాం. 2026కి భోగాపురం విమానాశ్రయం సాకారమవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం, విశాఖ- విజయవాడలో మెట్రోరైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఏడాదిలోనే ప్రజలకు నమ్మకాన్నిచ్చాం

'ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అన్ని వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. గత ప్రభుత్వం 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో తిరిగి 78 ప్రాజెక్టులను పునరుద్ధరించాం. పరిశ్రమలు పెట్టాలంటే భయపడిన పెట్టుబడిదారుల్లో ధైర్యం నింపుతున్నాం. సమస్యలు ఉన్నా ప్రజలకు ఏడాదిలోనే ఒక నమ్మకాన్ని ఇచ్చాం. కేంద్ర సాయాన్ని తీసుకుంటున్నాం. మరింత కష్టపడాల్సి ఉంది. మనకున్న నిధులన్నీ సమీకరించి సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. 15 శాతం వృద్ధి సాధించాలి. దీనికి నిర్దుష్టమైన ప్రణాళికలు అమలు చేస్తా'మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### రామ్మోహన్ నాయుడిని అభినందించిన సీఎం

విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు... జీరో పావర్టీ పీ-4 కార్యక్రమం కింద 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడుని ముఖ్యమంత్రి అభినందిస్తూ.. మిగిలిన ప్రజా ప్రతినిధులు కూడా దత్తత తీసుకుని మార్గదర్శి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లను పరిగెత్తించండి!

- శరవేగంగా ప్రాజెక్టు పనుల నిర్మాణం సాగాలి
- అన్ని క్లియరెన్సులు జులైనాటికి పూర్తి చేయాలి
- ఈ ఏడాది 1,040 కి.మీ. జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యం
- రహదారుల అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. అటవీ ప్రాంతాల్లో రాత్రి పూట కూడా పనులు జరిగేందుకు అవసరమైన అనుమతులు ఇవ్వాలన్నారు. 24 గంటలూ పనులు జరిగితే త్వరగా ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని సీఎం చంద్రబాబు సూచించారు. సోమవారం సచివాలయంలో రాష్ట్రంలోని రహదారుల అభివృద్ధిపై అధికారులు, కాంట్రాక్టర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి... ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తెచ్చారు.

### రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టుల నిర్మాణం

రాష్ట్రంలో మొత్తం 8,744 కి.మీ వరకు రహదారులుండగా... వీటిలో 4,406 కి.మీ మేర ఎన్‌హెచ్‌ఏఐ రహదారులు, పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కి.మీ. రహదారులు, అలాగే ఎన్‌హెచ్ (ఆర్ అండ్ బి) కింద 3,697 కి.మీ. రహదారులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3,483 కి.మీ వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నారు. వీటిలో ఎన్‌హెచ్‌ఏఐ కింద 1,392 కి.మీ. రహదారులు, 2,091 కి.మీ ఎంవోఆర్‌టీహెచ్ రహదారులు ఉన్నాయి. ఇందులో ఈ ఏడాది రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి లక్ష్యం నిర్దేశించారు. 13 ఉమ్మడి జిల్లాలో లాజిస్టిక్ పార్క్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బెంగుళూరు, కడప, విజయవాడ రహదారి 2026 జూన్‌నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం పేర్కొన్నారు. అనుమతుల విషయంలో ఎక్కడా అలసత్వం, జాప్యం కూడదని, ఆయా ప్రాజెక్టులపై అధికారులు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని ఎదురైన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించుకుని పనులు చేయాలని సీఎం సూచించారు.

### గుంతలులేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

గుంతలులేని రహదారులు కోసం గత ఏడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ముఖ్యమంత్రి ప్రారంభించిన (మిషన్ పాట్ హోల్ ఫ్రీ రోడ్స్) పనుల్లో 97 శాతం జూన్ 6నాటికి పూర్తయ్యాయి. 19,475 కి.మీ. మేర రహదారుల్లో గుంతలన్నీ పూడ్చి.. మరమ్మతులు నిర్వహించారు. మిగిలిన రహదారుల మరమ్మతులు జూలై 31నాటికి పూర్తికానున్నాయి.

# క్వాంటమ్ వ్యాలీ.. ఓ స్పెషల్ కావాలి



- సిలికాన్ వ్యాలీలా ప్రత్యేకతను సంతరించుకోవాలి
- ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- 30న క్వాంటమ్ మిషన్‌పై విజయవాడలో వర్క్ షాప్
- ఐటీ రంగ నిపుణులనుంచి సలహాలు స్వీకరణ
- క్వాంటమ్ వాలీ ఎకోసిస్టం ఏర్పాటుపై అభిప్రాయాల సేకరణ

అమరావతి (చైతన్య రథం): సిలికాన్ వ్యాలీలా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. క్వాంటమ్‌టెక్నాలజీ,ఏఐకి ఏపి స్టేట్ క్వాంటమ్ మిషన్ దారి చూపాలని సీఎం అన్నారు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ రంగ నిపుణులతో సమీక్ష చేశారు. అమరావతిలో క్వాంటమ్ వాలీ ఎకో సిస్టం ఏర్పాటుపై అభిప్రాయాలు తీసుకున్నారు.

ఈనెల 30న క్వాంటమ్ మిషన్‌పై రాజధానిలో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ నిర్మాణం నుంచి ప్రతి అంశంపై అత్యంత శద్ధ తీసుకోవాలని, ఐకానిక్‌గా బిల్డింగ్ నిర్మాణం జరగాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ అంటే నాడు నిర్మించిన బిల్డింగ్ ఎలా ఐకానిక్‌గా నిలిచిందో... అమరావతిలో నిర్మించే క్వాంటమ్ వ్యాలీ అలా ప్రత్యేకంగా నిలవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### రెండు దశల్లో మిషన్...
### రూ.4,000 కోట్ల వ్యయం

సమీక్షలో అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ అజెండాను, కార్యాచరణను వివరించారు. క్వాంటమ్ ఇన్నోవేషన్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలపడం,జాతీయ క్వాంటమ్ మిషన్‌లో భాగస్వామ్యం కావడం, నాలెడ్జ్ ఎకానమీని బలోపేతం చేయడం... ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ విజన్, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్-మెట్రాలజీ, క్వాంటమ్ మెటీరియల్స్ - డివైజ్‌లపై ప్రధానంగా దృష్టి పెడతారు. క్వాంటమ్ మిషన్‌కు ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తారు. ఇంకా ఐటీ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఐటీ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, మిషన్ డైరెక్టర్, నిపుణుల కమిటీ మిషన్‌లో భాగస్వాములుగా ఉంటారు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌ను రెండు దశలుగా పూర్తి చేయనున్నారు.

2025-27 మొదటి దశగా, 2027-2030 రెండో దశగా చేపడతారు. మొదటి దశలో మౌలికవసతుల కల్పన, ఎడ్యుకేషన్ -రీసెర్చ్, పైలెట్ ప్రోగ్రాంలు...రెండవ దశలో గ్లోబల్ లీడర్‌షిప్‌గా ఏపీ ఎదగడం, వాణిజ్యం, ఎగుమతి సామర్థ్యం పెంపొందించుకోవడం వంటి అంశాలు ప్రధానంగా ఉంటాయి. ఈ మిషన్‌కు వచ్చే ఐదేళ్లలో రూ.4,000 కోట్లు ఖర్చు కానుందని అధికారులు అంచనా వేశారు. క్వాంటమ్ ఆధారిత పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నెలకొల్పడంలో ఏపీ పైలెట్ రాష్ట్రంగా వ్యవహరిస్తోంది. త్వరలోనే ఈ క్వాంటమ్ మిషన్ కోసం డైరెక్టర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌కు ఐబీఎం సారథ్యం వహిస్తుంది. ఈ నెలలో జరిగే క్వాంటమ్ మిషన్ వర్క్‌షాపునకు ఐటీ, ఫార్మా, ఆగ్రో, హెల్త్, యూనివర్సిటీలు, కాలేజీలు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు, ఇన్నోవేటర్లను ఆహ్వానించనున్నారు.



# ప్రైవేటురంగాన్ని తలదన్నేలా ప్రభుత్వ విద్య

- తీర్చిదిద్దుతామని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికే సంస్కరణలు
- రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం
- కష్టపడి చదివే బాధ్యత మీది... మేం చేయూత అందిస్తాం
- జీవితంలో ఏస్థాయికి చేరినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి
- షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రదానం చేసిన మంత్రి లోకేష్



పార్వతీపురం(చైతన్యరథం):ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేటురంగానికి మించి అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తెస్తున్నా.. అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నా.. సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినవారిని ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ – 2025లో భాగంగా పార్వతీపురంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన 95మంది, ఇంటర్మీడియట్‌లో ప్రతిభకనబర్చిన 26 మందికి మంత్రి లోకేష్ అవార్డులు అందజేశారు.ఈసందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... మెరుగైన ఫలితాల సాధనకు వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాం.ఇది సంస్కరణల్లో తొలి అడుగు మాత్రమే. మీరు ఆంధ్రప్రదేశ్ బిడ్డలు, మీ ప్రతిభను గుర్తించే బాధ్యత నాది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తిరిగి మీ పాఠశాలలకు సేవచేయాలి. మీ జూనియర్లకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా స్ఫూర్తినివ్వాలని విద్యార్థులకు మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## మీరు సాధించిన విజయాలు దేశానికి తెలియాలి

ఈ రోజు మీరు సాధించిన విజయాలు భారతదేశానికి తెలియాల్సిన అవసరం ఉంది. పేదరికం నుంచి బయటపడటానికి చదువే ఏకైక మార్గం. జీవితంలో ఏం కోల్పోయినా చదువును ఎవరూ దూరం చేయలేరు. మీరంతా కష్టపడి బాగా చదివారు. హ్యాట్రిక్ సాధించిన పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు. మిమ్మల్ని చూసి మేము గర్వపడుతున్నాం. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే లక్ష్యంతో అనేక సంస్కరణలు తెస్తున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా పనిచేస్తున్నాం. మీకు అద్భుతమైన ఫౌండేషన్ ఉంది. అవకాశాలను నిచ్చెనమెట్లుగా ఉపయోగించుకుని మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలి. మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## ఇప్పటినుంచే జీవితంలో అసలు పరీక్ష

పదోతరగతి విద్యార్థులకు ఇప్పటినుంచే అసలు పరీక్ష మొదలవుతుంది, దానిపేరే జీవితం. పరీక్ష పెట్టే భగవంతుడే జయించే శక్తి కూడా ఇస్తాడు. కష్టాలు అందరికీ ఉంటాయి, వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్న వారే విజేతలుగా నిలుస్తారు. విద్యార్థులు ప్రశ్నించడం ద్వారా తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు వయసు 75 సంవత్సరాలు. ఇప్పటికీ ఆయనలో ఎక్కడా వయోభారం కనపడదు. మా అందరికంటే స్పీడ్‌గా పరుగెడతారు. మహానాడు 3రోజుల్లో అందరం పడిపోయాం, చంద్రబాబు మాత్రం యాక్టివ్‌గా ఉన్నారు. క్రమశిక్షణ లేకపోతే జీవితంలో ఏదీ సాధించలేరు. ఆయన నుంచి ప్రతిఒక్కరూ క్రమశిక్షణ నేర్చుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

## విద్యార్థులారా... పక్కదారి పట్టొద్దు

కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు కొత్తజీవితం ప్రారంభవుతుంది. ఒకసారి మీరు పక్కదారి పడితే జీవితాలు నాశనమవుతాయి. మీ తల్లిదండ్రులు గర్వించేలా మీ ప్రవర్తన ఉండాలి.యువగళం పాదయాత్రలో చంద్రగిరి నియోజకవర్గంలో ఓ తల్లి ఆవేదన చూశాక డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని గుర్తించి డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపెయిన్ ప్రారంభించాం. డ్రగ్స్‌పై మన ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. తప్పుచేస్తే మీతోపాటు తల్లిదండ్రులు ఇబ్బందిపడతారు. మంచి చెడులకు తేడా, తెలుసుకుని ముందుకువెళ్లాలి. పట్టుదల, క్రమశిక్షణ వల్ల మీరంతా ఈ స్థాయికి వచ్చారు. భారతదేశం గర్వపడేలా మీరంతా ఉన్నతస్థానాలకు చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి లోకేష్ అన్నారు.

## జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకోండి

విద్యార్థులు జీవితంలో ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలి. మంచి మెంటార్స్ ద్వారా స్ఫూర్తి పొంది, నిరంతరం నేర్చుకోండి. ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు పూర్తిస్వేచ్ఛ ఇస్తారు. ఎన్ని కష్టాలు వచ్చినా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. విద్యార్థులు జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకుంటే మంచి ఫలితాలు వస్తాయి.

అందుకు నేనే ఉదాహరణ. ఎన్నికల్లో పోటీకి 35 ఏళ్లలో టీడీపీ ఎప్పుడూ గెలవని మంగళగిరిని ఎంచుకున్నా. 2019లో ఓడిపోయాను, అయినా పట్టుదలతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ధైర్యంగా ముందుకు సాగా. అయిదేళ్లు కష్టపడి రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీ సాధించా. విద్యాశాఖ వద్దని చాలామంది చెప్పారు. ఎన్నికష్టాలు వచ్చినా ఫర్వాలేదని ఈ శాఖనే ఎంచుకున్నానని మంత్రి లోకేష్ చెప్పారు.

## మీ విజయానికి కారణమైన వారిని మరువొద్దు

మార్పు మీ నుంచే రావాలి. మీరు డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై రాసినవి చూశాను. స్కూలు ఎడ్యుకేషన్ కమిషనర్ విజయరామరాజు ప్రతిభ అవార్డు పొంది, ఐఎఎస్ సాధించి కమిషనర్ అయ్యారు. జీవితంలో మీ విజయానికి కారణమైన వారిని మరువద్దు. నా మెంటార్ రాజిరెడ్డిని ఇప్పటికీ కలుస్తుంటా. మీ ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మరువద్దు. కాలం మారినా గౌరవం తగ్గకూడదు. విద్యార్థులంతా బాధ్యత కలిగిన పౌరులుగా మెలగాలి. విద్యార్థులు జీవితంలో ఎన్ని పరీక్షలు ఎదురైనా వ్యక్తిత్వాన్ని వదులుకోవద్దని మంత్రి లోకేష్ హితవు పలికారు.

## నూరుశాతం అక్షరాస్యతకు మిషన్ అ.ఆ.

లిటరసీ రేటుపై ఇటీవల వచ్చిన రిపోర్టు చూసి ఆశ్చర్యపోయా. ఏపీ దేశంలో అత్యంత దిగువన ఉంది. రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా మిషన్ అక్షర ఆంధ్రను (అ.ఆ.) ప్రకటించాం. మంచి విధానాలతో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళతాం. భారత్ శాంతియుత దేశం. పెహల్గాం మారణకాండకు సమాధానంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని ముష్కరులకు సరైన గుణపాఠం చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్‌ను కోల్పోయాం. ఆయన తల్లిదండ్రులకు ఒకేఒక బిడ్డ. ఏదైనా జరిగితే దేశం నా వెనుక నిలుస్తుందని చెప్పిన ధీరోదాత్తుడు మురళీనాయక్. అటువంటి జవాన్లు సరిహద్దుల్లో మనకోసం పోరాడుతున్నారు. వారికి అండగా మనం నిలబడాలి. ప్రధాని ఏ పిలుపునిచ్చినా దేశభక్తిని చాటాలి, ఇప్పటివరకు 25 ఉగ్రదాడులు జరగ్గా, తొలిసారి ప్రధాని మోదీ నేతృత్వంలో సరైన గుణపాఠం చెప్పాం, వందే మాతరం అంటూ మంత్రి లోకేష్ విద్యార్థులతో కలిసి నినదించారు.

## డ్రీమ్ వాల్ పై విద్యార్థుల జీవిత లక్ష్యాలు

ఈ సందర్భంగా డ్రీమ్ వాల్, యాంబిషన్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై విద్యార్థినీ, విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తీకరించారు.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయి దేశానికి సేవచేస్తానని భీమిని ఎపి మోడల్ స్కూలు విద్యార్థిని జి.జితు, ఐఎఎస్ అధికారిని అవుతానని జి.జగదీష్, టీచర్‌నై ఉత్తమ పౌరులను తయారుచేస్తానని భీమిని కెజిబివి జూనియర్ కాలేజి విద్యార్థిని సిహెచ్ ప్రియాంక, ఇంజనీరింగ్ చదివి దేశాభివృద్ధిలో కీలకమైన రోడ్లు వేస్తానని బోదెల జ్యోత్స్న తమ జీవిత లక్ష్యాలను వాల్ పై రాశారు. డాక్టర్ అయి పేదలకు సేవచేస్తానని నిడగల్లు జడ్‌పిహెచ్‌ఎస్‌కి చెందిన ఆర్.ప్రజ్ఞ, ఎఐ ఇంజనీర్ అవుతానని పాలకొండ తమ్మినాయుడు స్కూలుకు చెందిన వావిళ్లపల్లి గాయత్రి, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ చదివి చాట్ జిపిటి వంటి నవీన ఆవిష్కరణలు చేస్తానని పాలకొండ సత్యసాయి జూనియర్ కళాశాలకు చెందిన కొమరపు గుణశ్రీ తెలియజేశారు.

## తల్లిదండ్రులను బాగా చూసుకుంటా

గ్రాటిట్యూడ్ వాల్ పై పలువురు విద్యార్థులు తమ ఉన్నతికి కారకులైన వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. తాను పిహెచ్‌డి చేసి పేరెంట్స్‌ను బాగా చూసుకుంటానని కోటిపాం జడ్‌పిహెచ్‌ఎస్ కు చెందిన కె.లోకేష్ తెలుపగా, పాలకొండకు చెందిన ప్రహర్షిణి.. మంత్రి లోకేష్, కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ప్రత్యేకశ్రద్ధ వహించి, ప్రోత్సహిస్తున్న చంద్రబాబు, లోకేష్‌లకు రుణపడి ఉంటానని పాలకొండ సత్యసాయి కాలేజికి చెందిన కొమరపు గుణశ్రీ గ్రాటిట్యూడ్ వాల్ పై రాశారు. వాల్స్ పై విద్యార్థులు రాసిన మనోభావాలను ఆసక్తిగా చదివిన లోకేష్... విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికాశుక్లా, కళాశాల విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్త, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఐటిడిఎ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ, తదితరులు పాల్గొన్నారు.





చైతన్యరథం

## మరో ఏడాదిలో ప్రభుత్వ స్కూళ్లు..

# సీట్ల కోసం సిఫార్సు చేయించుకునే స్థాయికి

- సమస్యలపై స్పందించే విద్యామంత్రి రావడం అదృష్టం
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి అచ్చెన్న
- గిరిజన పాఠశాలలో చదివి మంత్రిస్థాయికి చేరానన్న సంధ్యారాణి
- అభివృద్ధిలో వెనుకబడ్డా విద్యలో ముందున్నామన్న బోనెల

పార్వతీపురం(చైతన్యరథం): మరో ఏడాదిలో ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు సిఫారసు చేయించుకునే పరిస్థితి వస్తుంది.. ప్రభుత్వ విద్యను మరింత ముందుకు తీసుకెళ్లడానికి కలసికట్టుగా పనిచేద్దామని పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పార్వతీపురంలో సోమవారం జరిగిన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... ఎపిలో చిట్టచివరి, అత్యంత వెనుకబడిన జిల్లా పార్వతీపురం మన్యం అన్నారు. ఎక్కువగా గిరిజనులు నివసించే జిల్లా. షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఈ జిల్లాను ఎంపిక చేసుకున్నందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను అభినందించాలి.



గత పాలకులకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించాలన్న ఆలోచన ఎన్నడూ రాలేదు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో మన్యం జిల్లాకు రాష్ట్రంలో ప్రథమస్థానం వస్తుందని ఎవరూ ఊహించరు. విద్యద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారమని గుర్తించి ఎన్‌టిఆర్, చంద్రబాబు,లోకేష్ ఎన్నో సంస్కరణలు తెచ్చారు. కష్టమైన విద్యాశాఖను పట్టుబట్టి తీసుకున్నారు లోకేష్. గత ప్రభుత్వం సమస్యలపై స్పందించిన దాఖలాలు లేవు, ఎవరినీ వారి సమస్యలు చెప్పుకోనీయలేదు. ఇప్పుడు ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ ఇచ్చారు. వైసీపీ అయిదేళ్ల పాలన వల్ల రాష్ట్రం పూర్తిగా దివాలా తీసి, తీవ్ర నష్టం జరిగింది. వ్యవస్థలు కుప్పకూలాయి. అభివృద్ధి కుంటుపడింది. కష్టాలతో ప్రయాణం ప్రారంభించి ముందుకెళ్తున్నాం. సమస్యలపై స్పందించే మంత్రి దొరకడం అదృష్టం. తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపని విధంగా విద్యార్థులకు మంచి యూనిఫాం డిజైన్ ఇచ్చారు. గత అయిదేళ్లలో దుర్మార్గ పాలకులు నాడు-నేడు పేరుతో రూ.4,500 కోట్లు దుర్వినియోగం చేశారు, భవనాలు పాడుచేశారు, అసంపూర్తిగా వదిలేశారు. డబ్బు ఖర్చుపెట్టి స్కూళ్లు ఎత్తేశారు. అనాలోచిత నిర్ణయాలతో చాలా సమస్యలు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.



### గిరిజన స్కూలులోనే చదివి ఈ స్థాయికి చేరా: మంత్రి సంధ్యారాణి

గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ... విద్యార్థులకు స్ఫూర్తినిస్తున్న మంత్రి లోకేష్ ఇక్కడకు రావడం తమ అదృష్టం అన్నారు. టెన్త్, ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు. మంత్రిగా లోకేష్ బాధ్యతలు చేపట్టాక విద్యారంగంలో పెను మార్పులు తెచ్చారు. గతంలో చంద్రబాబు ప్రతి గ్రామానికి స్కూలు, మండలానికో కాలేజి ఉండేలా చర్యలు తీసుకున్నారు.



గురుకుల విద్యాలయాలు అన్న నందమూరి తారకరామారావు భిక్ష. ఆయన వల్లే మా విద్యార్థులు చదువు కొనసాగించగలుగుతున్నారు. అభివృద్ధిలో వెనకబడ్డా విద్యలో మాత్రం మా విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. 8 గిరిజన మండలాల్లో ఫోన్ సిగ్నల్స్ సరిగా రావడం లేదు. ఇంటర్నెట్ సమస్య లేకుండా చూడాలని కోరుతున్నా. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో కడుపు నింపిన ఘనత లోకేష్ దే. జోగంపేట స్కూలులో ఇద్దరు ఐఐటి, ముగ్గురు ఎన్ఐటి సీట్లు సాధించారు.

చదువుకుని సాధించాలన్న పట్టుదల మా విద్యార్థులకు ఉంది. ప్రోత్సహం ఇస్తే ఉన్నత స్థానానికి చేరుతారు. నేను గిరిజన స్కూలులో చదవుకొని ఈస్థాయికి వచ్చా. ప్రభుత్వ జూనియర్ కాలేజిలు తక్కువగా ఉన్నాయి, నియోజకవర్గానికి ఒక బాలికల జూనియర్ కాలేజి ఏర్పాటు చేయాలని మంత్రి సంధ్యారాణి కోరారు.




### అభివృద్ధిలో వెనకబడ్డా విద్యలో ముందున్నాం: ఎమ్మెల్యే బోనెల

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ... పార్వతీపురం జిల్లా ఒరిస్సాకు ముఖద్వారం. తెలుగు, ఒరియా సంస్కృతులు ఇక్కడ ఉంటాయి. అభివృద్ధిలో మేం వెనుకబడ్డాం కానీ, చదువులో వెనుకబడలేదు. టెన్త్ లో గత మూడు సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన జిల్లాలను వెనక్కునెట్టి ముందువరుసలో నిలిచాం. మంత్రి లోకేష్ స్ఫూర్తితో టీచర్లను సత్కరించాం. ఇక్కడ ఎక్కువమంది ప్రభుత్వ స్కూళ్లు, కళాశాలల్లోనే చదువుతున్నారు.



ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటున్న జిల్లా మాది. ఐఐటిలో మా ప్రాంత విద్యార్థికి 15వ ర్యాంకు వచ్చింది. మీ పర్యటనతో మాకు స్ఫూర్తినిచ్చారు. మీ అడుగు మా జిల్లా భవిష్యత్తు, జీవితాలను మార్చుతుందని నమ్ముతున్నాం. గతంలో టిడిపి ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకులాలను ఏర్పాటుచేసింది. రాబోయే రోజుల్లో మీ నేతృత్వంలో ప్రభుత్వస్కూళ్లు.. సీట్లకోసం ప్రజాప్రతినిధులు సిఫారసు చేసేస్థాయికి ఎదుగుతాయని ఎమ్మెల్యే బోనెల విశ్వాసం వ్యక్తం చేశారు.

### మంచి ఫలితాలు సాధించాం: కలెక్టర్

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... అత్యధికంగా గిరిజన మండలాలు కలిగి వెనుకబడిన మా జిల్లాల్లో టెన్త్, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించామ న్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఒకేషనల్ జూనియర్ కాలేజీల్లో కూడా మంచి ఫలితాలు వచ్చాయి.



ఇందుకోసం కృషిచేసిన ఉపాధ్యాయ బృందాలకు అభినందనలు. మా ప్రాంతంలో సగం గిరిజన మండలాలు ఉన్నాయి. ఎక్కువమంది ప్రభుత్వ స్కూళ్లలోనే చదువుతారు. లక్షలో 40శాతం సంక్షేమ పాఠశాలల విద్యార్థులు, వారికి ప్రత్యేకమైన తర్ఫీదు ఇచ్చాం. ఆడపిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు, వారికి భవితకార్డు ద్వారా తెలియజేశాం. మెగా పిటిఎం సక్సెస్ ఫుల్‌గా నిర్వహించామని చెప్పారు.







# షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ప్రదానం చాలా మంచి ఆలోచన

- **విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది**
- **వంద రోజుల యాక్షన్ ప్లాన్ వల్ల మంచి స్కోర్ చేయగలిగాం**
- **జనరల్‌తో పాటు ఇంటర్ ఒకేషనల్‌కూ ప్రాధాన్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు**
- **పేదరికానికి, చదువుకు సంబంధం లేదని షైనింగ్ స్టార్స్ అవార్డ్ రుజువు చేసింది**
- **పార్వతీపురంలో షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్న విద్యార్థుల భావోద్వేగం**

పార్వతీపురం (చైతన్యరథం): పదో తరగతి, ఇంటర్మీయట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం చాలా మంచి ఆలోచన అని, దీనివల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అవార్డులు అందుకున్న విద్యార్థులు అభిప్రాయపడ్డారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం పట్ల పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు.

### 1. ఇది చాలా మంచి ఆలోచన

*సాయి భువనకృతి వకుదావత్*, **పదో తరగతి విద్యార్థిని**
**మార్కులు : 594/600**
**పాఠశాల : నారాయణ స్కూల్, పార్వతీపురం పార్వతీపురం మన్యం జిల్లా**

పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించాలనేది చాలా మంచి ఆలోచన. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డ్ అందుకోవడం చాలా సంతోషంగా ఉంది.



ఎంతో అదృష్టం ఉంటే తప్పితే ఇక్కడకు రాలేము. లోకేష్‌తో వ్యక్తిగతంగా మాట్లాడాలని ఉంది. మా అమ్మ గుంటూరులో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. పార్వతీపురం ట్రాన్స్‌ఫర్ చేస్తే చాలా బాగుంటుంది. నేను, మా చెల్లి, మా నాన్న చాలా ఇబ్బంది పడుతున్నాం. ఈ విషయాన్ని లోకేష్ దృష్టికి తీసుకెళ్ళాలని ఉంది. షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇవ్వడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వంద రోజుల యాక్షన్ ప్లాన్ వల్ల విద్యార్థుల్లో భయం పోయి కాన్ఫిడెన్స్ లెవల్స్ ఇంప్రూవ్ అయ్యాయి. దీనివల్ల పరీక్షల్లో మంచి స్కోర్ చేయగలిగాం. ఐఏఎస్ కావాలనేది నా లక్ష్యం.

### 2. జనరల్‌తో పాటు ఇంటర్ ఒకేషనల్‌కూ ప్రాధాన్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు

*సింగ్ బంగారుతల్లి*, **ఇంటర్ ఒకేషనల్ విద్యార్థిని**
**మార్కులు : 901/1000**
**కాలేజీ : గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, సాలూరు. పార్వతీపురం మన్యం జిల్లా**

నేను సాలూరు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఓఏ ఒకేషనల్ కోర్సు చదివాను. జనరల్ గ్రూప్స్ వారితో పాటు ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకూ ప్రాధాన్యత ఇచ్చినందుకు



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు. ఇంటర్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం వల్ల చదువుపై దృష్టిసారించే వీలు కలిగింది. ఉచిత పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన బ్యాగ్ అందించారు. దీంతో బాగా చదవడానికి, ఉత్తీర్ణత పొందడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. నన్ను ప్రతిభ అవార్డుకు ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. భవిష్యత్‌లో బ్యాంక్ ఆఫీసర్ కావాలనేది నా కల.

### 3. పేదరికానికి, చదువుకు సంబంధం లేదని షైనింగ్ స్టార్స్ అవార్డ్ రుజువు చేసింది

*కరణం రోహిత్ కుమార్*, **ఇంటర్ విద్యార్థి**
**మార్కులు : 940/1000**
**కాలేజీ : శ్రీ సత్యసాయి జూనియర్ కాలేజీ, సాలూరు. పార్వతీపురం మన్యం జిల్లా**

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. పేదరికానికి, చదువుకు



సంబంధం లేదని షైనింగ్ స్టార్స్ అవార్డ్ రుజువు చేసింది. ఇలాంటి అవార్డులు ఇచ్చినందుకు ధన్యవాదాలు. భవిష్యత్‌లో సీఎస్ఈ గ్రూప్ తీసుకుని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనేది నా లక్ష్యం. నూతన ఆవిష్కరణల ద్వారా దేశానికి నా వంతుగా సేవచేస్తా. నూతన ఆవిష్కరణల ద్వారా పేదవారికి అండగా నిలవాలని కోరుకుంటున్నాను.

### 4. లోకేష్ పార్వతీపురం వచ్చి వెన్నుదన్నుగా నిలవడం ఆనందంగా ఉంది

*వసంతల శ్రీనివాసరావు*, **ఇంటర్ విద్యార్థి తండ్రి**
**మార్కులు : 761/1000**
**కాలేజీ : శ్రీ సత్యసాయి జూనియర్ కాలేజీ, సాలూరు. పార్వతీపురం మన్యం జిల్లా**

నా కుమారుడు దీక్షిత్ సాయి షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. మా కుమారుడికి దృష్టి లోపం ఉంది. స్క్రైబ్ సాయంతో ఇంటర్ పరీక్షలు రాశాడు. మంచి మార్కులు సాధించాడు. విద్యాశాఖ



మంత్రి నారా లోకేష్ పార్వతీపురం వచ్చి వెన్నుదన్నుగా నిలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన చెప్పారంటే చేస్తారంతే. మా అబ్బాయికి తొలిసారిగా అవార్డు వచ్చింది. ఇంకా బాగా చదువుకోవడానికి ఈ అవార్డ్ స్ఫూర్తి.

### 5. ఉన్నత చదువులకు సాయం చేయాలి

*అలువూరి సంతోషి*, **పదో తరగతి విద్యార్థిని తల్లి**
**మార్కులు : 576/600**
**పాఠశాల : జిల్లా పరిషత్ హైస్కూల్, మక్కువ పార్వతీపురం మన్యం జిల్లా**



మా పాప తనూజకు ఇలాంటి అవార్డు వస్తుందని అనుకోలేదు. లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా భర్త మెకానిక్. నేను గృహిణిని. మా పాప ఉన్నత చదువులకు కూడా ఆర్థికసాయం చేయాలని కోరుతున్నాను.



చైతన్యరథం

# అన్ని విధాలా పతనమైంది జగన్ ముఠానే

- కుటుంబ విలువలు, సామాజిక విలువలు, రాజకీయ విలువలు అన్నీ దిగజార్చారు
- తండ్రి మాటను తుంగలో తొక్కి.. తల్లీ చెల్లిని మోసం చేసి కుటుంబ విలువలు పతనం చేశారు
- ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను నరికి చంపిన నరహంతకుల్ని రక్షిస్తూ.. రక్త సంబంధాల్ని పతనం చేశారు
- కుల, మత ప్రాంతీయ విద్వేషాలతో సామాజిక విలువలు పతనం చేస్తున్నారు
- మితిమీరిన లూటీలు.. నేరాలతో రాజకీయ విలువలు పతనం చేశారు
- మహిళల శీలహనన ప్రచారాలతో నైతిక విలువలు పతనం చేశారు
- తమ పతనాన్ని ఎదుటివారికి అంటకట్టి కిరాయి రాతలు రాయిస్తున్నారు
- తన కంట్లో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసులు వెతుకున్న వర్ధెల్లి మురళి కుతంత్రం -21
- కుల విద్వేష రాజకీయాలకు దిగజారింది జగన్ ముఠానే
- ప్రజా రాజధానిని కమ్మరావతి అంటూ దిగజారుడు ప్రచారం చేశారు
- 49మంది డిఎస్పీల ప్రమోషన్లలో 45మంది కమ్మవారికి ఇచ్చారని జగన్ ముఠా పచ్చి అబద్ధపు ప్రచారం చేసింది
- 73 ఏళ్ల ఏపీ చరిత్రలో ఒక్క కమ్మకు కూడా మంత్రి పదవి ఇవ్వనిది జగన్ హయాంలో మాత్రమే
- కమ్మవారి పరిశ్రమలు, ఆస్తులపై దాడి చేయించింది జగన్ పాలనలోనే
- నిరాధార నిందలతో కోడెల శివప్రసాద్ ప్రాణాలు తీశారు
- పవన్ నాయుడు అంటూ పదేపదే కుల విద్వేషాలు రెచ్చగొట్టారు

## దళితులపై మొసలికన్నీరు..

- తెనాలి వెళ్లి రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్ పరామర్శ పేరుతో కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేశారు.
- మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై బట్టలూడదీసి పోలీసులు చావగొడితే దాన్ని సమర్ధించారు. అతని చావుకు కారకులయ్యారు.
- ఇసుక మాఫియాను ప్రశ్నిస్తే దళిత యువకునికి పోలీస్ స్టేషన్‌లో గుండు కొట్టారు. రాష్ట్రం ప్రతిస్పందించినా.. జగన్ స్పందించలేదు.
- మద్యం మాఫియాను ప్రశ్నించిన ఓంప్రతాప్ పుంగనూర్‌లో శవమై తేలాడు.
- దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారు.
- కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా కోడి కత్తి శ్రీనును 5 ఏళ్లు జైల్లో మగ్గబెట్టారు. అలాగే తండ్రి పాలనలో సత్యంబాబును జైలుపాలు చేసి అతని జీవితం నాశనం చేశారు.
- 5 లక్షల ఎకారాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేశారు.
- ఎన్‌సిఆర్‌బి రిపోర్ట్ ప్రకారం జగన్ పాలనలో 188మంది దళితులు హత్య కావించబడ్డారు.
- ఉన్నతాధికారులు జైళ్లపాలుకు కారణం జగన్ మితిమీరిన అవినీతే..
- పోలీసుల్ని ప్రయివేటు సైన్యంగా వాడింది జగన్ పాలనలోనే.
- అందుకే వారు నేడు జైళ్లపాలయ్యారు. జగన్ పాలనలో డీజీపీని హైకోర్టులో నిలబెట్టి న్యాయమూర్తులు మందలించడానికి కారణం జగన్ దుర్వినియోగపరచడంకాదా..?
- రాజధానిలో 3 వేలమంది రైతుల్ని కేసుల్లో ఇరికించడం పోలీసుల్ని ప్రైయివేటు సైన్యంగా వాడడంకాదా..?
- చంద్రబాబు, లోకేష్ పర్యటనల్ని అడుగడుగునా అణచివేయడం పోలీస్ అధికార దుర్వినియోగం కాదా..?
- కనీస ఆధారాలు లేకున్నా.. చంద్రబాబు అరెస్టుకు పోలీసుల్ని దర్వినియోగపరచారు.
- ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా చేయడం వల్ల 11 సీట్లకు పరిమితమయ్యారు.
- కర్నులులో సీబీఐపైనే తిరగబడ్డారు. సీబీఐ ఎస్పీపై అక్రమకేసు పెట్టించారు.
- జ్యుడీషియల్ కస్టడీలో రఘురామ కృష్ణంరాజును చిత్రహింసలు పెట్టారు.
- చంద్రబాబు పాలనలో ఒక్క ఐఏఎస్, ఐపీఎస్ జైలుపాలు కాలేదు. చట్టబద్ధ పాలనే ఇందుకు కారణం.
- చంద్రబాబు పాలనలో ప్రజలు స్వేచ్ఛ అనుభవించారు. రౌడీలు, లూటీదారులు, డ్రగ్స్, గంజాయి బ్యాచ్, మాఫియాలు, ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపబడింది. మతసారస్యం, శాంతి భద్రతలు కాపాడబడ్డాయి. ఫ్యాక్షన్ రక్తపాతం అదుపు చేయడమైంది.
- అవినీతి: తమకంట్లో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసులు వెతుకుతున్నారు.
- వైఎస్ఆర్ పార్టీ పునాదే అవినీతిపై నిర్మింప బడింది. తండ్రి పాలనలో లూటీచేసిన వేల కోట్లు కాపాడుకోవడానికే వైసీపీని స్థాపించారు. అందుకు సంబంధించిన సీబీఐ చార్జిషీట్లపై కోర్టులో విచారణ జరుగుతుంది. గాలి జనార్ధన్‌రెడ్డి, రాజగోపాల్‌కు శిక్షపడి జైల్లో వున్నారు.
- 2019 -24 మధ్య ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజా, ఎర్రచందనం, రేషన్ బియ్యం మాఫియాలు రాష్ట్రాన్ని లూటీ చేసినందునే 11 సీట్లకు పరిమితమయ్యారు.
- ఒక్క మద్యం కోనుగోళ్ల కమిషనే రూ.3,200 కోట్లకు సిట్ అధారాలు సేకరించింది. కంటిముందు ఆధారాలు కనిపిస్తుంటే.. బెయిల్ ఎలా ఇవ్వగలమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది నిజం కాదా..?
- జగన్ నీతిపరుడైతే సీబీఐ కోర్టు వాయిదాలకు ఎందుకు గైర్హజరౌతున్నారు..?
- తమకంట్లో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసులు వెదకడం చూస్తే ప్రజలకు ఎగటు పుట్టదా..?
- ప్రజలు జగన్ దుష్ప్రచారాలకు ఒక్కసారి మోసపోవచ్చుగానీ, పదే పదే మోసపోరు.
- లాండ్ పూలింగ్: కందకులేని దూరద కత్తికెందుకు..?
- ప్రపంచస్థాయి రాజధాని ఆంధ్రుల కోసం నిర్మించాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం, రైతులు స్వచ్ఛందంగా లాండ్ పూలింగ్‌కు ఇస్తున్నప్పుడు వీరికెందుకు దురద..?
- భూమికొరతవున్న సింగపూర్‌లో 12 వరుసల రోడ్ల నిర్మాణాలు చేశారు ఎందుకు?. దుబాయి ఎయిర్ పోర్ట్ ఆ దేశ ప్రగతికి పెన్నిధిగా ఉన్నది.
- షంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5 వేల ఎకరాలు సేకరించే నాడే విమర్శలు చేశారు. హైటెక్ సిటీ నిర్మాణాల్ని హేళన చేశారు. ఆనాడు విమర్శలు చేసిన వారి దుర్బుద్ధి నేడు స్పష్టమైంది కదా..?
- అమరావతి నిర్మాణాలపైన, అమరావతి మహిళల శీలహననం చేస్తున్నవారు చరిత్రహీనులు కాకమానరు.
- విజన్ 2020 నిజమై రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలోని 30 లక్షలమందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించి, అమరావతి మరో సైబరాబాద్‌గా అవతరించేది తథ్యం.

**- గురజాల మాల్యాద్రి,**
**ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**



# విజయనగరంలో మంత్రి లోకేష్‌కు భారీస్థాయిలో స్వాగతం



విజయనగరం (చైతన్యరథం): విశాఖ నుంచి రోడ్డు మార్గంలో పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు వెళుతున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు విజయనగరం జిల్లాలో పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. విజయనగరం బైపాస్ చెల్లూరు వద్ద టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన వారిలో కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పూసపాటి అదితి గజపతిరాజు, కళా వెంకట్రావు, కోళ్ల లలిత కుమారి, జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి, విజయనగరం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మంత్రి లోకేష్ అర్జీలు స్వీకరించారు.




















# ఎన్టీఆర్, చంద్రబాబు కుటుంబంలో పుట్టడం నా అదృష్టం

- రాజకీయాల్లో చంద్రబాబు, మాజీ ప్రధాని వాజ్ పేయి స్ఫూర్తి
- ఐఐటి, ఎన్ఐటిల్లో సీట్లు సాధించిన వారికి ప్రోత్సాహకాలిస్తాం
- డీఎస్సీ ఎలాగైనా ఆపాలని 23 కేసులువేశారు
- షైనింగ్ స్టార్స్‌తో ముఖాముఖిలో విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

పార్వతీపురం (చైతన్యరథం): రాజకీయంగా తాను అదృష్టవంతుడినని, ఎన్టీఆర్ లాంటి తాత, చంద్రబాబు లాంటి విజనరీ కుటుంబంలో జన్మించడం తన అదృష్టమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా పార్వతీపురంలో సోమవారం విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థుల ప్రశ్నలకు లోకేష్ సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా మీకు రాజకీయాల్లో స్ఫూర్తినిచ్చింది ఎవరు అని కురుపాం జడ్‌పి హైస్కూలుకు చెందిన రిషిత అనే విద్యార్థిని అడిగినపుడు లోకేష్ సమాధానమిస్తూ... నిత్యం రాష్ట్రం కోసం పరితపించే చంద్రబాబువద్ద చాలా ఆలోచనలు ఉంటాయి. ఆయన వద్ద చాలా నేర్చుకుంటాం. వాజ్ పేయి నుంచి కూడా స్ఫూర్తి పొందాను. దేశంలో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెస్తే, వాజ్ పేయి టెలికం, రోడ్డు, ఎడ్యుకేషన్ రంగాల్లో సంస్కరణలు తెచ్చారు. అంతర్జాతీయంగా సింగపూర్ మాజీ ప్రధాని లిక్వాండో నాకు ఇన్స్పిరేషన్. మత్స్యకార గ్రామాన్ని ప్రపంచంలోనే ఫైనాన్సియల్ పవర్ హౌస్‌గా తీర్చిదిద్దారు. జులై 15 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలను సందర్శిస్తా. అన్నిరంగాల్లో ఏపీ నెం.1గా ఉండాలన్నదే మా లక్ష్యం, రాబోయే రెండేళ్లలో ఏపీ మోడల్ ను ప్రపంచానికి చూపిస్తామన్నారు.

సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన తాను ఇంజనీర్ కావాలని భావిస్తున్నట్లు రిషిత చెప్పింది. పాఠశాలల్లో లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాలని ఆమె కోరగా లోకేష్ స్పందిస్తూ... గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి లైబ్రరీలపై దృష్టిపెడుతున్నామన్నారు. రీజనల్ లైబ్రరీలు ఏర్పాటుచేస్తున్నాం. అమరావతిలో వరల్డ్ క్లాస్ లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. కేవలం విద్యపైనేగాక స్పోర్ట్స్, ఎన్‌సిసి, యోగా పై కూడా విద్యార్థులు దృష్టిపెట్టాలి. ప్రధాని మోదీ యోగాపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బాల రాజ్యాంగాన్ని తయారుచేశాం. నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావుతో పుస్తకాలు తయారుచేయించాం. మహిళలను గౌరవించడం ఇంటినుంచే మొదలు కావాలి. గాజులు తొడుక్కున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు, చీరకట్టుకున్నావా వంటి మాటలు మాట్లడవద్దు. పాఠ్యపుస్తకాల్లో ఇంటిపనుల బొమ్మలను స్త్రీ, పురుషులిద్దరికీ చెరిసమానంగా ఉండేలా మార్చా. చట్టాలు ఎన్ని తెచ్చినా మనలో మార్పురాకపోతే కష్టం. అందుకే కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ లో మార్పులు తెస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## నా ఫేవరేట్ ప్రొఫెసర్ రాజిరెడ్డి

పార్వతీపురానికి చెందిన కెజిబివి విద్యార్థిని జాహ్నవి మీ ఫేవరేట్ టీచర్ ఎవరు అని అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ స్పందిస్తూ ఇంజనీరింగ్ లో ప్రొఫెసర్ రాజిరెడ్డి నా ఫేవరేట్. అని చెప్పారు. నేను చిన్నపుడు అల్లరి చేసినా ఎప్పుడూ లక్ష్మణరేఖ దాటలేదు. పేరెంట్ -టీచర్ మీటింగ్ పెట్టినపుడుల్లా అమ్మతో దెబ్బలు తినేవాడినని గుర్తు చేసుకున్నారు. గుమ్మ లక్ష్మీపురానికి లంకా హారిక షైనింగ్ స్టార్స్ లాంటి అవార్డులు మీకు ఏమైనా వచ్చాయా అని అడిగినపుడు లోకేష్ స్పందిస్తూ నేను చిన్నపుడు బ్యాక్ బెంచి విద్యార్థిని అని చెప్పారు. అయితే అనుకున్నది సాధించాలన్న పట్టుదల నాలో ఉండేది. నేను చదివిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీకి అనేక దేశాలనుంచి విద్యార్థులు వచ్చేవారు. వారి జీవన విధానాలన్నీ అక్కడ తెలుసుకున్నానని చెప్పారు. హారిక మాట్లాడుతూ... చుట్టుపక్కల ప్రాంతాల్లో తగినన్ని సీట్లులేని కారణంగా చాలామంది ఆసక్తి ఉన్నా చదువుకు దూరమయ్యారని తెలిపింది. కెజిబివి 6వ తరగతికి 40సీట్లే ఉన్నాయి, మరికొన్ని సీట్లు పెంచాలి. మెగా పిటిఎం బాగా నచ్చింది, సంతోషాన్ని కలిగించింది. నేను ఐపిఎస్ ఆఫీసర్ కావాలని అనుకుంటున్నా. మా ఫ్యామిలీలో ఎవరూ ఉన్నత చదువులు చదవలేదు. మా ఫాదర్ సాధారణ రైతు. బాగా చదివి ఆయన రుణం తీర్చుకోవాలని అనుకుంటున్నా. పోలీసు అధికారినై బాలికలను వేధించినవారి పనిపడతా. క్రమశిక్షణ నేర్పిన కెజిబివి గురువులను మర్చిపోలేనని చెప్పింది.

## మీ వెంట నేనుంటా... ధైర్యంగా ముందుకెళ్లండి

పెదదిమిలి జడ్‌పిహెచ్ స్కూలు దివ్యాంగ విద్యార్థిని కుసుమ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎటువంటి గుర్తింపు లేదు. ఇప్పుడు తగిన గుర్తింపునిచ్చారు. మా పేరెంట్స్ సహకారంతో స్కూలుకు వెళ్లా. మా క్లాస్‌మేట్స్ కూడా సహకరిస్తున్నారు. నేను చిన్నపుడు నడవగలిగేదాన్ని కూడా కాదు. నా తల్లిదండ్రులు రోజువారీ కూలీలు. నేను సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలని అనుకుంటున్నానని చెప్పింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ... మీ విజయాన్ని చూసి నేను గర్వపడుతున్నా. ధైర్యంగా ముందుకు సాగండి, మీ వెంట మేముంటామని భరోసా ఇచ్చారు. సాలూరు సాయిసూర్య స్కూలుకు చెందిన సాహితీ పాండా మాట్లాడుతూ... మాకు గుర్తింపునిచ్చిన నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు, విద్యారంగాన్ని సమూలంగా మార్చేస్తున్నా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపింది. కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన దివ్వాంగ విద్యార్థి కలిశెట్టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ... మా అమ్మ రోజువారీ కూలీ.. ఈ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది.. పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ కావాలని అనుకుంటున్నా.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్యాగులు, టెక్ట్స్ బుక్స్ ఇవ్వడం సంతోషం..మధ్యాహ్నభోజనం కాలేజిలోనే చేయడం వల్ల చదువుకునే అవకాశం కలిగిందని చెప్పాడు.

## జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశా!

సాలూరు భాష్యం హైస్కూలు విద్యార్థి హరికీర్తన మాట్లాడుతూ... జీవితంలో మీరు కష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నారా, ఆ సమయంలో ఎవరు అండగా నిలిచారని ప్రశ్నించగా, లోకేష్ సమాధానమిస్తూ... చదువుకునే సమయంలో ఆశించిన మార్కులు రానపుడు, యూనివర్సిటీ సీటు రాకపోతే బాధపడ్డా. అయిదేళ్లు హెరిటేజ్‌లో పనిచేసి, ఆ సంస్థను అభివృద్ధిచేశా. ఓటమి నాకు పాఠాలు నేర్పింది. జీవితంలో మీకు కూడా అనేక పరీక్షలు రాబోతున్నాయి. ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని అన్నారు. డిఎస్సీ పరీక్షకు సమయం ఇస్తే బాగుండేదని హరికీర్తన అన్నపుడు లోకేష్ సమాధానమిస్తూ...డిసెంబర్ నుంచి ఇప్పటివరకు డిఎస్సీకి 7నెలలు సమయం ఇచ్చాం. డిఎస్సీ ప్రకటించాక 23 కేసులువేశారు. విద్యామంత్రిగా రాజకీయాలు మాట్లాడను. ఇక్కడ కూడా నా ఫోటోలు పెట్టవద్దని చెప్పాను. ఎలాగైనా నోటిఫికేషన్ ఆపాలని చూశారు. కావాలని కొంతమంది స్వార్థపరులు అడ్డుకోవాలని చూశారు. నిర్ణీత సిలబస్‌లో ప్రిపేర్ అయ్యేందుకు చాలా సమయం ఇచ్చామని చెప్పారు. పార్వతీపురం వేదాంత జూనియర్ కాలేజికి చెందిన మహమ్మద్ సద్దార్ మాట్లాడుతూ... నా తండ్రి బిజినెస్ మ్యాన్. ఆయన ప్రోత్సాహంతో బాగా చదువుకోగలుగుతున్నా. వెనుకబడిన పార్వతీపురం ప్రాంతంలో రోడ్లు, ఇతర మౌలిక సదుయాలు కల్పించాలని కోరగా, వాటిపై దృష్టి సారిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.జోగిపేట ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో చదివి ఐఐటి సీటు సాధించిన కె.అభిరామ్ మాట్లాడుతూ...నాకు ఐఐటి,ఎన్ఐటిలో కూడా ర్యాంకు కూడా వచ్చింది. మా నాన్న ఆటో డ్రైవర్. ఆయన కష్టాన్ని చూసి చదువుకున్నా. మా కాలేజిలో ఇద్దరు ఐఐటి, ముగ్గురికి ఎన్ఐటి సీట్లు వచ్చాయి. కలెక్టర్, పిఓ బుక్స్ సమకూర్చారు. గతంలో మాలాంటి ప్రతిభగల విద్యార్థులకు 50వేలు, ల్యాప్ ట్యాప్ ఇచ్చేవారు. 2019 తర్వాత వాటిని ఇవ్వడం లేదు. మాకు ఆర్థికసాయం అందిస్తే ఇంకా ముందుకు వెళతామని అన్నారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు గతంలో మాదిరిగా నగదు ప్రోత్సహకం, ల్యాప్ ట్యాప్ లను ఇప్పటినుంచే అందిస్తామని ప్రకటించారు.





# నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు పనిచేయాలి

- ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పులేదు, ఇకపై ఊరుకోను
- ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదు
- సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం
- పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్



పార్వతీపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం.. కోటిమంది సభ్యులున్న కుటుంబం.. కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు.. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. పార్వతీపురం సమీపంలోని చినబొండపల్లిలో సోమవారం టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ.... పొలిట్‌బ్యూరోలో సంస్కరణ తేవాలంటేనే అందరినీ ఒప్పించడానికి 3నెలల సమయం పడుతోందన్నారు. మహానాడు విధానం మార్చడానికి ఎంతో కష్టపడాల్సి వచ్చింది. పట్టుదలతో చేసిన కడప మహానాడు సక్సెస్ మీరంతా చూశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రత్యేకమైన పరిస్థితులను గమనించాను. గతంలో నియోజకవర్గంలో వైసీపీ వాళ్లు మన ఫ్లెక్సీలు చించారు, ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటా, ఉద్దేశపూర్వకంగా టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## ఆరు శాసనాలు నరనరాన ఎక్కించాలి

యువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించినా, చంద్రబాబు అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీ వద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ కడప మహానాడులో ఆరు శాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాతకు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ - పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్‌బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## కార్యకర్తల ఆకాంక్షల మేరకు నేతలు పనిచేయాలి

ఈ రోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల మేరకు నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. వైసీపీ అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే అందుకు అవసరమైన డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లా స్థాయిల్లో ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి

వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగళూరు ప్యాలెస్‌లో పడుకుంటారు. కార్యకర్తలను కలువరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలు మాదిరి గేటు కట్టుకున్నాడు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3తప్పు అవుతాయి, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తామని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.























## ప్రాంతాలు, కుల, మతాల మధ్య..

# విభేదాలకు వైసీపీ కుట్ర

పార్వతీపురం (చైతన్యరథం): ప్రాంతాలు, కుల, మతాల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రతిపక్షం కుట్ర పన్నుతోందని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని టీడీపీ నేతలు, కార్యకర్తలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. పార్వతీపురం మండలం చినబొండపల్లిలో సోమవారం నియోజక వర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మన సమస్యలు మనమే పరిష్కరించుకుందామని ఉద్బోధించారు. ఈ రోజు చాలా వింత పరిస్థితి. దారిపొడవునా ఎక్కడ చూసినా పోలీసులే. యువగళంలో పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. ఆనాడు అడ్డుకున్న పోలీసులే నేడు సెల్యూట్ చేస్తున్నారు. అదీ ప్రజాతీర్పు. ప్రతిపక్షంలో ఆనాడు చంద్రబాబు చలో ఆత్మకూరు పిలుపునిస్తే గేట్లకు తాళ్లు కట్టారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. నాపై 23 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. యువగళం పాదయాత్రలో మైక్, స్టూల్ లాక్కున్నారు. అయినా బిల్డింగ్ పైకి ఎక్కి మాట్లాడా. ఇప్పుడు మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షం మాదిరిగా వ్యవహరించాలని మంత్రి లోకేష్ అన్నారు.

### అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజలు పట్టం కట్టారు

నేడు పోలీసు ఎస్కార్ట్ ఉన్నా, చుట్టూ పోలీసులు ఉన్నా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావడం లేదు. 1985 తర్వాత గెలవని మంగళగిరి నియోజకవర్గాన్ని నేను ఎంచుకున్నా. 2019లో ఓడిపోయాను. కసితో పనిచేసి 2024 ఎన్నికల్లో 91వేల భారీ మెజార్టీతో విజయం సాధించాను. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నడూ రాని మెజార్టీ మంగళగిరిలో వచ్చింది. అహంకారం, అడ్డగోలు అరెస్టులు, బూతులు వద్దని ప్రజలు వైసీపీని తిరస్కరించారు. అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తొడగొట్టిన అంజిరెడ్డి తాత, రక్తం కారుతున్నా బూత్‌లో చివరి ఓటు వరకు ఎదురొడ్డి నిలిచిన మంజులా రెడ్డి, మెడపై కత్తిపెట్టి వాళ్ల నాయకుడు పేరు చెప్పమన్నా భయపడకుండా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించిన తోట చంద్రయ్యలే నాకు స్ఫూర్తి. తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలంటే అధికారులు చట్టప్రకారం కుదరదన్నారు. కేబినెట్‌లో పెట్టి చట్టాన్ని మార్చి తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించామని మంత్రి లోకేష్ తెలిపారు.

### జులై 1 నుంచి గడపగడపకు వెళ్లాలి

నేడు కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు రూ.4వేల పెన్షన్, దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు చెల్లిస్తున్నాం. దీపం-2 పథకం ద్వారా కోటి మందికి గ్యాస్ సిలిండర్లు అందజేశాం. వచ్చే నెల నుంచి గ్యాస్ సబ్సిడీ నేరుగా బ్యాంక్ అకౌంట్లకే బదిలీ చేస్తాం. సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్. వచ్చే నెల తల్లికి వందనం కార్యక్రమం అమలుచేస్తాం. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. జులై 1 నుంచి గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని వివరించాలి. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలుస్తామనే హామీని నిలబెట్టుకున్నాం. టీడీపీ సిద్ధాంతాలను మార్చకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా మహానాడులో ఆరు శాసనాలను ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, యువగళం, స్త్రీశక్తి, పేదల సేవలో సోషల్ రీ ఇంజనీరింగ్, అన్నదాతకు అండగా శాసనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువనేత లోకేష్ పిలుపు ఇచ్చారు.

- నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- అడుగడుగునా మహిళలను అవమానిస్తున్నారు
- ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం
- వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- జులై 1 నుంచి గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని వివరించాలి
- నిరంతరం కష్టపడి ప్రజలకు అందుబాటులో ఉండాలి
- పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం



### అడుగడుగునా మహిళలను అవమానిస్తున్నారు

సాక్షి టీవీలో ఇప్పుడు కూడా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడారు. ఈ అంశంలో ఒకరిని అరెస్ట్ చేశాం. మరొకరు పారిపోయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నాకు చీర, గాజులు పంపిస్తానని గతంలో వైసీపీ మహిళా నేత అన్నారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. వారు ఇప్పటికీ మారలేదని మంత్రి లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### విభేదాలు సృష్టించడానికి కుట్ర

నేతలు, కార్యకర్తలు నిరంతరం కష్టపడి ప్రజలకు అందుబాటులో ఉండాలి. జగన్ రెడ్డి ఐదేళ్లలో తిరగనిది.. చంద్రబాబు 11 నెలల్లోనే తిరిగారు. రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నారు. ప్రాంతాల మధ్య, కుల, మతాల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ నేతలు కుట్ర పన్నుతున్నారు. విశాఖ ఉక్కును కాపాడింది కూటమి ప్రభుత్వం. విశాఖకు టీసీఎస్, గూగుల్ తీసుకువస్తోంది కూటమి ప్రభుత్వమే. రైల్వే జోన్ ఏర్పాటు చేసిందీ కూటమి ప్రభుత్వమే. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఇది సాధ్యమైంది. మిత్రధర్మం పాటించాలి. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి లోకేష్ అన్నారు.



### పార్వతీపురంలో రౌడీల ఆగడాలకు ఫుల్ స్టాప్ పెడతాం

పార్వతీపురంలో రౌడీల ఆగడాలకు మూడు వారాల్లో ఫుల్ స్టాప్ పెట్టే బాధ్యత నాది. అధికారుల్లో ఇంకా మార్పు రాలేదని అంటున్నారు. కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసుల్లో సగానికి పైగా ఎత్తివేశాం, ఈ ఏడాది చివరి నాటికి అక్రమ కేసులు మొత్తం ఎత్తివేస్తాం. మీ భవిష్యత్-నా బాధ్యత. పెండింగ్ బిల్లులు త్వరలోనే చెల్లిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### మాది కక్షసాధింపు కాదు

రెడ్ బుక్ చూస్తేనే ఒకరికి గుండెపోటు వచ్చింది. మరొకరు టాయిలెట్ లో జారిపడ్డారు. ఒకరేమో బెంగళూరుకు పరారయ్యారు. మాది కక్షసాధింపు కాదు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని చట్టపరిధిలో శిక్షిస్తాం. ఒకరికి నల్లజుట్టు కాస్తా తెల్లదైంది. అర్థమైందా..రాజా! ఎవరూ అహంకారంతో వ్యవహరించవద్దు. ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలి. టీడీపీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం ఉందని, దానిని నిలబెట్టుకుందామని మంత్రి లోకేష్ అన్నారు.

### జవాన్లు ఎక్కడ కనిపించినా సెల్యూట్ చేయాలి

పహల్గాంలో అమాయక ప్రజలను ఉగ్రవాదులు కాల్చిచంపారు. 2004 నుంచి 2014 వరకు దేశంపై 25 వరకు ఉగ్రదాడులు జరిగాయి. ప్రధాని మోదీ వచ్చిన తర్వాత దీటైన సమాధానం చెబుతున్నారు. మనం క్షేమంగా ఉంటున్నామంటే సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే. రాష్ట్రానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ ఆ కుటుంబానికి ఒకే ఒక బిడ్డ. ఇంటి దగ్గరే ఉండాలని కోరినా వినలేదు. తాను చనిపోతే దేశం మొత్తం కదిలివస్తుందని చెప్పాడు. మొన్న దాడులు జరుగుతున్న సమయంలో కూడా మిత్రుడికి మెసేజ్ పెట్టాడు. ధైర్యంగా ఉండాలని తల్లిదండ్రులకు చెప్పి తాను అమరుడయ్యాడు. జవాన్లు ఎక్కడున్నా అండగా నిలవాలి. ఉగ్రవాదానికి ఫుల్ స్టాప్ పెట్టాలంటే మనం ఐక్యంగా ఉండాలి. ప్రధానికి అండగా నిలుద్దాం. జవాన్లు ఎక్కడ కనిపించినా వారికి సెల్యూట్ చేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా జోహార్ మురళీ నాయక్, వందేమాతరం అంటూ మంత్రితో పాటు అందరూ నినదించారు.




### బదిలీల్లో ఎస్జీటీలకు

# మాన్యువల్ కౌన్సిలింగ్

- మంత్రి లోకేష్ కీలక ప్రకటన
- అంతకుముందు పార్టీ ఎమ్మెల్సీలతో విస్తృత చర్చ

పార్వతీపురం (చైతన్యరథం): ఉపాధ్యాయుల బదిలీల్లో ఎస్జీటీలకు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ బదులుగా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. పార్వతీపురం మన్యంజిల్లాలో క్షేత్రస్థాయి పర్యటన అనంతరం సోమవారం ప్రజా ప్రతినిధులు, టీడీపీ ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి, ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌తో ఎస్జీటీ కౌన్సిలింగ్‌పై చర్చించామన్నారు. బదిలీల కౌన్సిలింగ్‌పై ఉపాధ్యాయుల అభిప్రాయాలను ఎమ్మెల్సీలు తనకు తెలియజేశారన్నారు. అన్ని విషయాలు పరిశీలించిన మీదట, ఎమ్మెల్సీల విజ్ఞప్తి మేరకు ఎస్జీటీలకు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ బదులుగా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు.

# మహిళలపై ఆ భాషేమిటి?

**- వైసీపీ నేత సజ్జలపై మంత్రి లోకేష్ మండిపాటు**

అమరావతి (చైతన్యరథం): మహిళలను అవమానించేలా వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో తప్పుబట్టారు. మహిళలు ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన తెలిపితే అవమానిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను అవమానించిన వారి ఫోటోల వద్ద మహిళలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తే, వైసీపీ నాయకులకు సంకరజాతి వారుగా కనిపిస్తున్నారా? ఏమిటీ ఈ భాష? ఏమిటీ విపరీత ప్రవర్తన? తలపండిన సాక్షి జర్నలిస్టులు.. మహిళలను వేశ్యలు అంటూ అవమానించారు. ఇప్పుడు వైసీపీ నేతలు మహిళల్ని కించపరుస్తూ సంకరజాతి అంటూ దిగజారి మాట్లాడుతున్నారు. మహిళలు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు! జగన్‌రెడ్డి తల్లి, చెల్లిని తరిమేసిన అమానవీయ ప్రవర్తనను వైసీపీ నేతలు ఆదర్శంగా తీసుకున్నట్లుగా ఉన్నారు. మహిళల జోలికి వస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### మంత్రి నారా లోకేష్ సమక్షంలో

# బాలయ్య ముందస్తు జన్మదిన వేడుకలు

పార్వతీపురం (చైతన్యరథం): ఈ నెల 10వ తేదీ పద్మభూషణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సోమవారం ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. చినబొండపల్లిలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం అనంతరం పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే విజయచంద్రకు తినిపించారు. నందమూరి బాలకృష్ణకి అడ్వాన్స్ బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.








# విశాఖ విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం





విశాఖపట్నం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు వెళ్లేందుకు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు సోమవారం ఉదయం ఉత్తరాంధ్ర ప్రాంత పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. విశాఖ, అనకాపల్లి ఎంపీలు శ్రీభరత్, సీఎం రమేష్, హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతల ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు భారీగా స్వాగతం పలికారు. విశాఖ విమానాశ్రయం నుండి పార్వతీపురంలో జరిగే షైనింగ్ స్టార్స్ అవార్డ్స్-2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి లోకేష్ బయలుదేరి వెళ్లారు.



















# కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగిన మంత్రి నారా లోకేష్

## సుమారు 11 వందల మందితో ఫోటోలు - కార్యకర్తల నుంచి వినతులు స్వీకరణ




పార్వతీపురం (చైతన్యరథం): కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ.. మన్యం జిల్లా చినబొండపల్లిలో సోమవారం పార్వతీపురం నియోజకవర్గ సమన్వయ సమావేశం అనంతరం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రతి కార్యకర్తను కలుసుకుని వారితో ఫోటోలు దిగారు. సుమారు 11 వందల మంది కార్యకర్తలు మంత్రి నారా లోకేష్‌ను కలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారితో కలిసి ఫోటోలు దిగారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సందర్భంగా వినతులు స్వీకరించారు. తర్వాత గతిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని వారికి మంత్రి హామీ ఇచ్చారు.






















చైతన్యరథం







పార్వతీపురం మన్యం జిల్లా పర్యటన ముగించుకొని విశాఖ చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం రాత్రి స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వాటిని పరిశీలించి వివిధ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.





### పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు

# ఈ నెల 30కి పూర్తి చేయాలి



- **రానున్న 20 రోజులు అత్యంత కీలకం**
- **అధికారులతో సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు**

రాజమహేంద్రవరం (చైతన్యరథం): పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించి పనులను ఈ నెల 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక ఇరిగేషన్ కాటన్ గెస్టు హౌస్‌లో ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టులు సలహాదారు ఎమ్. వెంకటేశ్వర రావు, ఈఎన్‌సీ నరసింహ మూర్తి తో కలిసి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతిపై సోమవారం మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా జూన్ 30 కి నాటికి నీరు అందించాలని ఉద్దేశ్యం తో అందుకు అనుగుణంగా షెడ్యూల్ నిర్ణయించామన్నారు. ఎనిమిది ప్యాకేజీలతో కూడిన పనులను వేగవంతం చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఆయా ప్యాకేజీలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. వివిధ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులు పురోగతి, ప్రస్తుత వాస్తవ స్థితిపై సమీక్షించామన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరణ కోరాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. ఇప్పటికే ఆమేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలియచేయగా, ఏ విధమైన వివరణ కోరారో తనకు తెలియజెయ్యా లన్నారు. పనులు చేపట్టడంలో నిర్లక్ష్య వైఖరి ఉంటే, రొటీన్ పద్ధతిలో వివరణ కోరడం సముచితం కాదన్నారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి చెయ్యడం కోసం ఇంకా 20 రోజుల సమయం ఉందని, ఈ సమయం అత్యంత కీలకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి, నీరు విడుదల చేయాలని లక్ష్యంతో ఉందని, అధికారులు పూర్తిగా దృష్టిపెట్టి, దృఢ సంకల్పంతో ముందుకు అడుగులు వేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మంత్రి తెలిపారు. నిధులు మంజూరు విషయంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ విషనాగుల కోరలు పీకాల్సిందే!

మీడియా విశ్లేషణల పేరిట రాజధాని అమరావతి మహిళలపై దారుణ వ్యాఖ్యలు చేయడం జగన్ ముఠా నీచ సంస్కృతికి నిదర్శనం. అమరావతి రాజధానిపై విషంచిమ్మే కుట్రలో భాగంగా హద్దుదాటి వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. రాజకీయ కక్షతో చేసిన వ్యాఖ్యలను చూస్తే.. తినేది, అన్నామా? అసిద్దమా? అన్న సందేహం కలగకపోదు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ చేసిన వ్యాఖ్యలను దిక్కుమాలిన సాక్షి మీడియా సమర్థించుకొనే ప్రయత్నం చేయడం మరో తప్పు. సొంత మీడియా చేసిన పాపకార్యాన్ని ఖండించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి నోరు లేవకపోవడం తప్పుల్లోకెల్లా పెద్ద తప్పు. అమరావతి అంటే ఆదినుంచీ జగన్‌కి, పాపపు పరివారానికి కడుపుమంటే. అవకాశాలు సృష్టించుకుని మరీ.. అమరావతిపై వివిధ రూపాల్లో విషంగక్కుతూనే వున్నారు.

వైకాపాలను జనం ఛీకొట్టినా.. రోతబుద్ధులు మారవన్న విషయం తాజా ఘటనతో మరోసారి రుజువు చేసుకున్నారు. అమరావతి వేశ్యల రాజధానిగా ఉన్మాదులు అభివర్ణించిన విధానాన్ని మహిళాలోకం జీర్ణించుకోలేకపోతోంది. పైగా ఆ ప్రబుద్ధుడి మాటలతో తమకు సంబంధం లేదని జగన్ మురికి మీడియా అవకాశవాద రాజకీయాన్ని ప్రదర్శించడం.. ఆ పార్టీ దౌర్భాగ్య విధానాన్ని తేటతెల్లం చేసేదే!

మనిషికీ జంతువుకీ కొన్ని తేడాలుంటాయి. ముఖ్యంగా భాష, ఆలోచన, యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం అనేవి మనుషులకు ప్రత్యేకం. ఇవేమీలేని అనాగరిక జంతువులు జగన్ ముఠా. అధికారంలో ఉన్నపుడు తన భజన బృందం పలికే బూతులకు పరవశించి పోసాని కృష్ణకు ఏపీ చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టాడు జగన్‌రెడ్డి. దాంతో పోసాని మరింత బరితెగించి.. ప్రత్యర్థి పార్టీల అగ్రనేతలు, వారి కుటుంబాలపై అశ్లీల పదజాలాన్ని ప్రయోగించాడు. ఆ బూతుల బురదగుంట కంపును ఇంపుగా ఆస్వాదిస్తూ.. బూతుల సంస్కృతిని పెంచి పోషించింది నిస్సందేహంగా జగన్‌రెడ్డే. చెత్తకుప్పలను గెలకకపోతే కోడికి కడుపు నిండదు. అట్లాగే గిట్టనివారిని బూతులు తిట్టకపోతే వైకాపా సైకోలకు రోజు గడవదు. అసభ్యతకు బ్రాండ్ అంబాసిడర్ అంబటి రాంబాబు అన్నది అందరి మాట. వల్లభనేని వంశీ, అనిల్, రోజా, గజ్జల వెంకటలక్ష్మి, శ్రీరెడ్డి, వర్రా రవీంద్రారెడ్డి, పంచ్ ప్రభాకర్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే, తమ రోత బూతులతో తెలుగుకు, తెలుగువారికీ కళంకం తెచ్చిన దుర్మార్గులు. జగన్ వందిమాగధులు నోరుతెరిస్తే– ఆ కంపు ముందు మురుగు డ్రైనేజీలు కూడా చిన్న బోతున్నాయి.

ఎక్కడెక్కడి బూతు పిశాచాలన్నీ కట్టగట్టుకుని జగన్మోహన్‌రెడ్డి దుప్పట్లోనే దూరాయి. తనకు నచ్చనివారిపై అతిదారుణమైన తిట్ల విషాన్ని టన్నుల కొద్దీ గుమ్మరిస్తుంటే.. అవతలివారు బాధతో విలవిల్లాడిపోతుంటే.. కేరింతలు కొట్టే వికృత స్వభావి జగన్‌రెడ్డి. బండబూతులు మాట్లాడే ప్రబుద్ధులందరినీ పోగేసి, తన ప్రత్యర్థులపైకి ఉసిగొల్పి, ఇళ్లలో మహిళలూ పిల్లలతో సహా అందరినీ చెడ తిట్టించడమే పనిగా పెట్టుకున్నాడు. పైకి మాత్రం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అంటూ మొసళ్లు సైతం సిగ్గుపడేంతగా కన్నీళ్ళు కారుస్తుంటాడు. మహిళల మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి, అవమానించి మానసికంగా చంపేయడానికి అలా వారిని రాజకీయాలకు దూరం చేయడానికి, విమర్శకులను బెదిరించడానికి అశ్లీల ఆయుధాన్ని నమ్ముకొని ఏపీ రాజకీయాలను రోతమయం చేస్తున్నది నిస్సందేహంగా వైకాపా.. ఆ పార్టీ నాయకుడు. జగన్‌కు అధికారం కావాలి. దానికోసం ఎటువంటి రోత రాజకీయాలు చెయ్యడానికైనా జగన్‌రెడ్డి వెనుకాడడన్న విషయం అనేక సందర్భాలలో రుజువైంది. జగన్ రోత మీడియాలో ప్రసారమైన డిబేట్‌లో అమరావతి మహిళలపట్ల ఓ ఉన్మాది విషంకక్కుతుంటే, డిబేట్ నిర్వాహకుడు ముసిముసి నవ్వులు నవ్విన ప్రబుద్ధుడిని అరెస్టు చేస్తే కక్షగట్టారు, అప్రజాస్వామికమంటూ జగన్‌రెడ్డి, ఆయన పేటీఎం బ్యాచ్‌లు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

గడచిన ఐదేళ్ల వైకాపా పాలనలో అమరావతి మహిళలమీద జగన్ ముఠా చేసిన దాడులు అన్నీ ఇన్నీ కావు. అమరావతి పేరిట కులాల, ప్రాంతాలమధ్య చిచ్చుపెట్టడానికి జగన్ పార్టీ చేయని కుట్రలు, కుతంత్రాలు లేవు. ఆ కుట్రలను అర్థం చేసుకున్న ప్రజలు 2024 ఎన్నికల్లో వైకాపాను పాతాళంలో పాతిపెట్టారు. ఆ కక్షతోనే వేశ్యల రాజధాని అనే జుగుప్సాకర తిట్లదండకాన్ని జగన్ ముఠా ఆయన సొంత రోత మీడియాలో మొదలుపెట్టింది.

జగన్ ముఠాది భావప్రకటనా స్వేచ్ఛ కాదు, సిగ్గూశరం వదిలేసిన విచ్చల విడితనమది. నేరపూరిత రోత రాజకీయమది. మురుగులో పుట్టి మురుగులో పొర్లాడే జుగుప్సాకర వైసీపీ మృగాలే ఖద్దరు కట్టి ప్రజాశ్రేయస్సు అంటూ ఊరేగుతున్నాయి. టీవీ డిబేట్‌లో రాజధాని ప్రాంత స్త్రీలను చులకన చేసిందికాక.. దాన్ని మళ్లీ సమర్థించుకుంటున్న ముఠాకు కఠిన దండన విధించాలి. గౌరవప్రదంగా జీవించే హక్కు పౌరులందరికీ మన రాజ్యాంగం కల్పించింది. వ్యక్తి గౌరవాన్ని కాపాడటం రాజ్యం కర్తవ్యం. హేయమైన బూతులతో వ్యక్తుల గౌరవాన్ని బజారు కీడ్చే వాళ్లందరినీ చట్టం ముందు నిలబెట్టాలి. అందుకే –వైకాపా విషనాగుల కోరలు పీకాల్సివుంది. బూతుల ఫ్యాక్టరీనే నడుపుతున్న ఆ పార్టీపై ఉక్కుపాదం మోపాల్సివుంది. బూతు భాషను తన దుర్రాజకీయ పరిభాషగా మార్చడం జగన్ పార్టీ చేసిన నేరం. విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలు చేసేవారిపై సుమోటోగా కేసులు పెట్టాలని సుప్రీంకోర్టు గతంలోనే అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. అలాంటి వారిపై ఫిర్యాదులొచ్చే దాకా ఎదురుచూడకుండా ప్రభుత్వాలే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఉత్తర్వులిచ్చింది. కాబట్టి నైతిక విలువలూ ప్రజాస్వామ్య సూత్రాలను అడుసులోకి తొక్కి ద్వేషపూరిత వ్యాఖ్యలతో మహిళా లోకాన్ని అవమానించి మీడియా ముసుగులో వున్న వైసీపీ ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా కటకటాల్లోకి నెట్టాలి. గిట్టనివారిపై విద్వేష విషాన్ని విరజిమ్మే క్రూరమృగాలను పట్టి బోనులో పెట్టకపోతే జగన్ ముఠా ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా బరితెగించి వ్యవహరించగలదు!

- నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

# మీడియా ముసుగులో..
# ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీ

- సాక్షి టీవీలో అమరావతిపై జుగుప్సాకర వ్యాఖ్యలు
- మహిళా లోకం మొత్తాన్ని అవమానించడమే
- సాక్షి డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నీచ వ్యాఖ్యలకు వంతపాడిన కొమ్మినేని కూడా శిక్షార్హుడే
- మహిళలను అవమానించిన సాక్షి మీడియాపై చర్యలు తప్పవు
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా పాత్ర అమోఘం, అద్భుతం.. అయితే దురదృష్టం కొద్దీ అలాంటి మీడియా ముసుగులో సాక్షి ఛానల్, పత్రిక ప్రతినిత్యం ప్రభుత్వంపై విషం కక్కుతోందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. సోమవారం రాజమహేంద్రవరంలో మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల మట్లాడుతూ రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అంటూ అక్రమాలకు, అవినీతికి వేదికైన సాక్షి మీడియా అభివర్ణించటం అత్యంత హేయమైన చర్యగా తీవ్రంగా ఖండించారు. ఇది అమరావతి రాజధాని మహిళా రైతులను మాత్రమే కాకుండా యావత్తు మహిళా లోకాన్ని కించపరచడమే అన్నారు. వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని నమ్మి...13 జిల్లాలకు కేంద్ర బిందువుగా ఉన్న అమరావతి రాజధాని కోసం కించిత్తు నిరసన, వ్యతిరేకత లేకుండా 33 వేల ఎకరాల భూములను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన సంగతి మంత్రి గుర్తు చేశారు. ఔదార్యాన్ని చాటుకున్న అమరావతి రైతు కుటుంబాలను, రైతులను, ప్రత్యేకించి మహిళా మూర్తులను, వారి వ్యక్తిత్వాన్ని దిగజారుస్తూ అవినీతి సాక్షి మీడియా దారుణమైన దుర్మార్గానికి ఒడిగట్టిందన్నారు. పక్షపాత రాహిత్యంగా ఉండాల్సిన మీడియా వైకాపాకు కొమ్ము కాస్తూ ఆ పార్టీ రాజకీయ ప్రయోజనాలను, ఎజెండాను అమలు చేస్తోందని నిమ్మల విమర్శించారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ సైతం అమరావతి రాజధానికి మద్దతు పలుకుతూ 30 వేల ఎకరాలు భూములు కావాలని చెప్పి, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట మొదలెట్టిన సంగతి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. అలాగే అమరావతి రాజధాని కోసం ఆనాడు ఉవ్వెత్తున లేచిన ఉద్యమంలో మహిళల పాత్ర మరువలేనిదన్నారు. అప్పుడు కూడా దుర్మార్గ వైకాపా ప్రభుత్వం ఉద్యమంలో పాల్గొన్న మహిళల దుస్తులు లాగి, లాఠీ ఛార్జ్ చేసి తీవ్రంగా అవమానించింది అన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై విష ప్రచారం మొదలెట్టడమే కాకుండా వేశ్యల రాజధాని అనడం క్షమించరాని నేరంగా ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర మహిళా లోకం యావత్తు రగిలిపోయి నిరసన వ్యక్తం చేస్తోందని రామానాయుడు చెప్పారు. సీనియర్ పాత్రికేయుడైన కొమ్మినేని శ్రీనివాసరావు ఒకవైపు వారిస్తున్నట్లు నటిస్తూనే మరోవైపు సాక్షి టీవీలో డిబేట్‌ను కొనసాగించటం, జర్నలిస్టు ముసుగులో వైకాపాకు కొమ్ముకాస్తున్న కృష్ణంరాజుకు మద్దతు పలకడం అంటే ఆ పార్టీ విష ప్రచార ఎజెండా అమలు జరపడమేనని మంత్రి ఆక్షేపించారు. దేశంలోనే కాదు ప్రపంచంలో గొప్పగా ఉండే విధంగా అమరావతి రాజధాని నిర్మాణం జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని మంత్రి నిమ్మల చెప్పారు

అమరావతి వల్ల ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని, సంపద సృష్టి జరిగి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.. తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉండడానికి ఆ రాష్ట్ర ఆదాయంలో 62 శాతం ఒక్క హైదరాబాదు నుంచి రావడమే కారణం అన్నారు. అలాగే అమరావతి పూర్తయితే మన రాష్ట్రం కూడా గొప్పగా వృద్ధి చెందుతుందన్నారు. ఇలా రాష్ట్రం వృద్ధి చెందటం వైకాపాకు ఏ మాత్రం ఇష్టం లేదన్నారు. అందుకనే అమరావతిపై మీడియా ముసుగులో విష ప్రచారం చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటోందని ధ్వజమెత్తారు. మనలో సగం..సమాజంలో సగం అయిన మహిళల నిరసన మేరకు వారిని గౌరవించటంలో భాగంగా సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు.

# మసూలా బీచ్ ఫెస్ట్ సూపర్ సక్సెస్

***- అందరికీ మంత్రి కొల్లు రవీంద్ర ధన్యవాదాలు***



మచిలీపట్నం (చైతన్యరథం): మసులా బీచ్ ఫెస్ట్‌ను విజయవంతం చేసిన ప్రజలు, అధికారులకు గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధన్యవాదాలు తెలిపారు. మంగినపూడి తీరంలో నిర్వహించిన మసులా బీచ్ ఫెస్ట్ -2025 నభూతో న భవిష్యతి అనేలా విజయవంతం చేసిన రాష్ట్ర ప్రజానీకానికి, అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలు. అడుగడుగునా వెన్నంటి ప్రోత్సహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. నాలుగు రోజుల పాటు విందు వినోదాల మేళవింపుగా జరిగిన కార్యక్రమానికి మచిలీపట్నం వేదికగా నిలవడం గర్వంగా ఉంది. రాష్ట్రాన్ని పర్యాటక, క్రీడా కేంద్రంగా మార్చాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాల సాధనకు మసులా బీచ్ ఫెస్ట్ -2025 ద్వారా తొలి అడుగు మచిలీపట్నం నుండి పడినందుకు గర్వంగా ఉంది. రాష్ట్రాన్ని కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, క్రీడల కేంద్రంగా మార్చేందుకు ఈ బీచ్ ఫెస్టివల్ ఒక అద్భుత అవకాశం. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక శక్తిగా మార్చాలనే ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తాం. మచిలీపట్నానికి ఉన్న అతిపెద్ద వరం అయిన సముద్ర తీరాన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాల బాంఢాగారంగా మార్చుకుంటాం. కృష్ణా జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని మంత్రి రవీంద్ర ఉద్ఘాటించారు.

# పోలవరంపై సాక్షిలో అసత్య కథనాలు

**- అంతర్జాతీయ నిపుణులు, సీడబ్ల్యూసీ సూచనల మేరకే పనులు**

**- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించి శరవేగంగా పనులు చేస్తుంటే వైసీపీ కరపత్రిక సాక్షిలో అబద్ధాలు ప్రచురిస్తున్నారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పై ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ ఏజెన్సీల ప్రతినిధులతో రాజమండ్రి కాటన్ గెస్ట్ హౌస్ లో మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. అనంతనం ఆయన మాట్లాడుతూ దేవతల రాజధాని కాదు, వేశ్యల రాజధాని అంటూ అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి మీడియా వ్యవరిస్తోందని దుయ్యబట్టారు. అమరావతి మహిళల పై చేసిన వ్యాఖ్యలపై వ్యక్తమవుతున్న ఆగ్రహజ్వాలల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే పోలవరంపై అసత్యాలు ప్రచురిస్తున్నారని ధ్వజమెత్తారు. నాడు వైసీపీ పాలనలో డయాఫ్రం వాల్ ను ధ్వంసం చేసి, పోలవరం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారు. నేడు అంతర్జాతీయ నిపుణులు, సీడబ్ల్యూసీ నిపుణుల సూచనలమేరకే పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే అంతర్జాతీయ నిపుణులు 4 సార్లు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పోలవరం డయాఫ్రం వాల్ మందం తగ్గించి నిర్మిస్తున్నారు అంటూ సాక్షి లో రాసిన రాతలు పూర్తిగా అవాస్తవం. 100 మీటర్ల లోతులో నిర్మించేటప్పుడు కొద్దిగా వ్యత్యాసం వస్తుంది. ఇది డిజైన్స్‌లో కూడా అనుమతి ఇచ్చినదే. ఏ ప్యానల్ అయినా కూడా 1.5 మీటర్ల మందం తోనే ఉంటుంది. డిజైన్స్ కి విరుద్ధంగా ఉందంటూ ప్రజలను, రైతులను సాక్షి పత్రిక తప్పుదోవ పట్టిస్తోంది. టెంపరేచర్ విషయంలో కూడా ఐఐటీ తిరుపతి సూచనలకు అనుగుణంగానే నడుచుకుంటున్నాం. 2022, 2023లో మేఘాకు ఇచ్చిన ధరల ప్రకారమే పనులు చేయడానికి అనుమతులు ఇచ్చాం. గతంలో జగన్ చేసిన తప్పిదం మేము చేయకూడదనే, పనులు ఆలస్యం అవ్వకూడదనే మేఘాకే డయాఫ్రం వాల్ పనులు అప్పగించాం. పూర్తవ్వదు అనుకున్న ప్రాజెక్ట్ పూర్తవుతుందనేదే వైసీపీ నేతల అక్కసుకు కారణమని మంత్రి నిమ్మల తేల్చిచెప్పారు.

# భవిష్యత్ అంతా షైనింగ్ స్టార్స్ దే

- **ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య**
- **కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి**
- **విద్య గొప్పతనం తెలిసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్**
- **విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



నరసరావుపేట (చైతన్యరథం): షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 10వ తరగతి, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను షైనింగ్ స్టార్స్ పేరిట ఘనంగా సన్మానించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాల్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటర్ విద్యలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్ అంతా ఇకపై షైనింగ్ స్టార్స్ దే అంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పేదల విద్యకు ఇచ్చే ప్రాముఖ్యతకు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఒక ఉదాహరణ అన్నారు. విద్య గొప్పతనం తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల విద్యకు పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ విద్య వ్యవస్థ కొత్తరూపు సంతరించుకుంటోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే కస్తూర్బా పాఠ శాలల అభివృద్ధికి, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు వేల కోట్ల రూపాయిలు వెచ్చిస్తున్నామని వెల్లడించారు.సుమారు 16,500 పోస్టులతో మెగా డీఎస్సీని కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రకటించిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు.

విద్య గొప్పతనం తెలిసిన సీఎం చంద్రబాబు, ప్రైవేటు విద్యా వ్యవస్థకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేస్తున్నారని, ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇది విద్యా వ్యవస్థకు దక్కుతున్న గౌరవం అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి తల్లిదండ్రులతో పాటు కూటమి ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకు రావాలని హితవు పలికారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, కలెక్టర్ అరుణ్ కుమార్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడు

**మృగాలకన్నా హీనంగా వైసీపీ నేతల తీరు - టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి మండిపాటు**



అమరావతి (చైతన్యరథం): అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును జగన్ రెడ్డి ఖండించడంతో ఆడపడుచుల పట్ల ఆయనకున్న ఆలోచనలు బయటపడ్డాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. విశ్లేషకుడిగా కృష్ణంరాజు తెలుగు ఆడపడుచుల గురించి నీచాతినీచంగా, అసభ్యంగా మాట్లాడుతుంటే ఆ క్షణమే ఖండించి, క్షమాపణ చెప్పించి, డిబేట్ నుంచి బహిష్కరించాల్సిన బాధ్యత కొమ్మినేనితో పాటు సాక్షి యాజమాన్యానికి లేదా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. అప్పుడు ఆ పని చేసివుంటే ప్రజలు హర్షించేవారన్నారు. అది చేయకపోగా వ్యంగ్యంగా నవ్వుతూ ఆ విశ్లేషకుడిని యాంకర్ కొమ్మినేని సమర్థించడం అందరూ చూశారన్నారు. అప్పట్లో వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వారిపై జగన్ రెడ్డి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇప్పుడు 11 సీట్లకు పరిమితమయ్యాడు. ఈ రోజు ఆడపడుచుల పట్ల తన మనస్సులోని వైఖరిని బయటపెట్టాడు. ఇక జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడని సోమిరెడ్డి అన్నారు.

### చేయకూడని తప్పులు చేశారు

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ డిబేట్‌లో జర్నలిస్టు కృష్ణంచాజు, యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు వ్యవహరించిన తీరు చాలా దుర్మార్గం అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపడుచులను కించపరిచేలా మాట్లాడిన వ్యక్తిని స్టూడియోలోనే తన్ని చొక్కా పట్టుకుని బయటకు లాగి పోలీసులకు అప్పగించాల్సిందన్నారు. విశ్లేషకుడి వ్యాఖ్యలపై సీరియస్‌గా స్పందించాల్సిన కొమ్మినేని శ్రీనివాసరావు వ్యంగ్యంగా నవ్వటాన్ని సోమిరెడ్డి తప్పుబట్టారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా పనిచేసిన కొమ్మినేని వళ్లు కొవ్వెక్కి ప్రవర్తించడం హేయం. కొమ్మినేనిని అరెస్ట్ చేయడం తప్పు, గవర్నమెంటు పొరపాటు చేసిందని జగన్ రెడ్డి వ్యాఖ్యానించడం మరింత విడ్డూరంగా ఉంది. అక్కచెల్లెళ్ల ఓట్లతో ఐదేళ్లు సీఎం పదవిలో వెలగబెట్టి ఇప్పుడు దారుణంగా ప్రవర్తిస్తారా. వైసీపీకి వచ్చిన 40 శాతం ఓట్లలో మహిళలవి లేవా. అమరావతి ఆడపడుచుల్లో ఒక్కరు కూడా వైసీపీకి ఓటు వేయలేదని భావిస్తున్నారా. సజ్జల రామకృష్ణారెడ్డి మహిళలను సంకర జాతి అని వ్యాఖ్యానించడం మరింత దురదృష్టకరం. తల్లులు, అక్కచెల్లెళ్ల గురించి ఇంత హీనంగా మాట్లాడటానికి వైసీపీ నేతలకు మనస్సు ఎలా వస్తుందో. సీఎంగా, కేబినెట్ ర్యాంకులో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా, ప్రెస్ అకాడమీ చైర్మన్ గా పనిచేసిన వ్యక్తులు ఇలా ప్రవర్తించడం బాధాకరం. సమాజంలో ఎలా తలెత్తి తిరగాలనుకుంటున్నారో అర్థం కావడం లేదు. వైసీపీ నాయకుల తీరు చాలా సహించరాని విషయం. సమాజంలో చేయకూడని తప్పులు చేసేశారు. మనుషులుగా మాట్లాడుతున్నారో...మృగాలుగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.




### విశాఖ తీరంలో ప్రత్యేక ఆకర్షణగా

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సైకత శిల్పం

విశాఖపట్నం (చైతన్యరథం): యోగాంధ్రలో భాగంగా విశాఖ సముద్ర తీరాన ఏర్పాటు చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సైకత శిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సైకత శిల్పాన్ని చూసేందుకు పర్యాటకులు, నగరవాసులు, సందర్శకులు పెద్ద ఎత్తున బీచ్‌కు తరలి వస్తున్నారు. విఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. కాగా ఈ నెల జూన్ 21న విశాఖ తీరంలో జరగబోయే ప్రపంచ యోగ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ప్రణవ్ గోపాల్ పిలుపు ఇచ్చారు.

**అమరావతి ఆడబిడ్డలపై జుగుప్సాకర వ్యాఖ్యలు**

# వైసీపీ దిగజారుడుకు పరాకాష్ట

- వైసీపీని, సాక్షి మీడియాను మూసేసే రోజులు దగ్గర పడ్డాయి
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి చీకట్లోకి తొక్కినా ఆ పార్టీ నేతల తీరు మారలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. సోమవారం నాడు ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ....వైసీపీ నాయకులకు మహిళలంటే మొదటి నుంచి చిన్న చూపే. అన్నారు. వైసీపీ నాయకులు మహిళల్ని కించపర్చేలా మాట్లాడుతుంటే నాడు సాక్షాత్తు ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న జగన్ ఖండించకపోగా సమర్థించారు. ఇప్పుడు మీడియాలో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన వారిని వెనకేసుకొస్తారా? నాడు అమరావతితో పెట్టుకునే వైసీపీ అథః పాతాళానికి వెళ్ళిపోయింది. ఇప్పుడు అమరావతి ఆడబిడ్డలపై జుగుప్సాకర వ్యాఖ్యలతో వైసీపీ పతనం సంపూర్ణమైనట్లే. వైసీపీని, సాక్షి మీడియాను మూసేసే రోజులు దగ్గర పడ్డాయి. వైసీపీ నేతల తీరును యావత్ సభ్య సమాజం చీత్కరిస్తోంది. అమరావతి మహిళలపై చేసిన వ్యాఖ్యలకు జగన్, సాక్షి యాజమాన్యం బేసరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి డోలా డిమాండ్ చేశారు.

# విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత

**మంత్రి డోలా స్పష్టీకరణ - షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో సోమవారం జరిగిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి హెూదాలో డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొని పది, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలి. వారం రోజుల్లో తల్లికి వందనం కార్యక్రమం అమలు చేస్తాం. గురుకులాల్లో నీట్ కోచింగ్ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం. లోకేష్ మంత్రి అయ్యాక విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మంత్రి డోలా చెప్పారు.

# భూముల కబ్జాకు జోగి రమేష్ అనుచరుల కుట్ర

- చర్యలు తీసుకోవాలని బాధితుడి ఫిర్యాదు
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు





అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులతో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం సోమవారం కిటకిటలాడింది. అర్జీదారుల నుండి రాష్ట్ర వ్యవసామ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేశారు.

కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం గ్రామానికి చెందిన ఏలూరి రంగబాబు విజ్ఞప్తి చేస్తూ.. జోగి రమేష్ అనుచరులు శ్రీనివాస రెడ్డి మరికొంతమందికి తమ భూములపై కన్నుపడిందని.. దీన్ని కొట్టేయాలని దొంగ రిజిస్ట్రేషన్‌లకు యత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు.వీరికి జిల్లా స్థాయి లో పోలీసు అధికారులు కొంత మంది సహకరిస్తున్నారన్నారు. వారి నకిలీ డాక్యుమెంట్స్ రద్దు చేసి దొంగ రిజిస్ట్రేషన్, డబుల్ రిజిస్ట్రేషన్‌లు జరగ కుండా చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

అనంతపురం జిల్లా రాప్తాడు మండలం హంపాపురం గ్రామానికి చెందిన ఏ. సావిత్రమ్మ విజ్ఞప్తి చేస్తూ.. గతంలో తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని మరొకరు అన్యాయంగా ఆక్రమించుకుని తమను చంపేందుకు చూస్తున్నారని.. ఆక్రమణ దారుల నుండి తమ భూమిని విడిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.

మన్యం జిల్లా మక్కువ మండలానికి చెందిన ఓ యువతి విజ్ఞప్తి చేస్తూ... తూరుమామిడి గ్రామానికి చెందిన ఏగిరెడ్డి అప్పారావు అనే వ్యక్తి.. తాను బాత్‌రూమ్ లో స్నానం చేస్తుండగా ఫోటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానని బెదిరించి తన జీవితం నాశనం చేశాడని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన వట్టికూటి దీపిక విజ్ఞప్తి చేస్తూ.. తమ ఇంట్లో జరిగిన దొంగతనంపై ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా ఎటువంటి చర్యలు లేవని.. దయ చేసి అనుమానితులను విచారించి తమకు త్వరగా న్యాయం చేయాలని కోరారు.

తనను ఉద్యోగం కోసం ఇజ్రాయిల్ పంపిస్తామని తన వద్ద రూ.4లక్షలు డబ్బులు తీసుకొని ప్రోమిసెల్ అండ్ టూర్స్‌కు చెందిన కూర్మ మోసెస్, వాడల మణమ్మ, మీసాల జైరాజు, రాజమండ్రికి చెందిన అశోక్ అనే వ్యక్తులు మోసం చేశారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఆర్. ఏసుమణి విజ్ఞప్తి చేశారు.

క్వారీ పర్మిషన్ అయిపోయినా.. అక్రమంగా మైనింగ్ తవ్వడమే కాకుండా.. అన్ని అనుమతులు తీసుకొన్న తమను అడ్డుకుంటూ.. దారి ఇవ్వకుండా తమపై దౌర్జన్యం చేస్తున్న పీవీఆర్ పై చర్యలు తీసుకోవాలని పేరేచర్ల తెల్లక్వారీ వడ్డెర క్వారీ వర్కర్ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘానికి చెందిన వ్యక్తులు విజ్ఞప్తి చేశారు.

శ్రీసత్యసాయి జిల్లా జిల్లా ఓబులవారిపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కనపర్తి సుబ్బయ్య అర్జీ ఇచ్చి 60 ఏళ్ల క్రింట ప్రభుత్వం తమకు ఇచ్చిన భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని ఇబ్బంది పెడుతున్నా రని..దయచేసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం గూడెం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. తనను పార్టీ మారమంటే మారలేదని కక్ష గట్టి వైసీపీకి చెందిన వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమ భూమిని కబ్జా చేశారని.. దయ చేసి తమ భూమిని కబ్జా నుండి విడిపించాలని అభ్యర్థించారు.

## మహిళలను అవమానించిన వారికి..

# జగన్ మద్దతు సిగ్గుచేటు

- కొమ్మినేని, కృష్ణంరాజులకు సపోర్ట్‌గా జగన్ రెండు పేజీల ట్వీట్ పెట్టడం ఘోరం
- ప్రజా సమస్యలపై ఏనాడైనా జగన్ రెడ్డి ట్వీట్ పెట్టాడా?
- జగన్ రెడ్డికి మహిళలను గౌరవించడం తెలియదు
- తెలిస్తే తల్లిని, చెల్లిని ఎందుకు దూరం పెడతాడు?
- జగన్ పాలనలో రాజ్యంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- భావప్రకటనా స్వేచ్ఛను హరించారు
- నేడు శాంతిభద్రతల గురించి జగన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



అమరావతి (చైతన్యరథం): సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ ముసుగులోని పేటీఎం బ్యాచ్ కృష్ణంరాజు.. సభ్యత్వం తీసుకోని వైసీపీ కార్యర్తలని, ప్రణాళిక ప్రకారమే రాజధానిపై విషం చిమ్ముతూ మహిళపై విమర్శలు చేశారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. మహిళలను విమర్శించిన వ్యక్తులకు జగన్ సపోర్ట్ చేస్తూ.. రెండు పేజీల ట్వీట్ పెట్టడమే దీనికి నిదర్శనమన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ రెడ్డికి మహిళలను గౌరవించడం తెలియదన్నారు. తెలిస్తే తల్లిని, చెల్లిని ఎందుకు దూరం పెడతాడని విమర్శించారు. కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్ అయితే ఆంధ్ర ప్రదేశ్‌లో శాంతి భద్రతలు లేవంటూ జగన్ రెడ్డి రెండు పేజీల ట్వీట్ పెట్టాడు. ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది. కొమ్మినేని జర్నలిస్టుగా కంటే.. జగన్ రెడ్డి, ఆయన పార్టీ కార్యకర్తగానే నాకు తెలుసు. జగన్ రెడ్డిని కాపాడటం కోసం, జగన్ రెడ్డి చేసిన తప్పులకు అడుగులకు మడుగులొత్తిన కొమ్మినేని గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. సాక్షి టీవీటో కూర్చొని మహిళలను అవమానించిన కొమ్మినేని పాపాలు పండాయి. అమరావతి మహిళలు త్యాగాలు, పోరాటాలు, పట్టుదల, దీక్ష, దక్షతలకు మారుపేరు. అలాంటి వారిపై విమర్శలు చేస్తే.. చంద్రబాబు నాయుడు అయితే కొమ్మినేని, కృష్ణంరాజులను పిలిచి వార్నింగ్ ఇచ్చేవారు. వెంటనే ఉద్యోగాల నుండి తొలగించేవారు. జగన్ మాత్రం వాళ్లనే వెనకేసుకొస్తున్నారు. దీనిని ఏమనుకోవాలి? శాంతి భద్రతలపై మాట్లాడే జగన్ రెడ్డి ఐదేళ్ల తన పరిపాలనను గురించి ఒకసారి మననం చేసుకోవాలి. ఐదేళ్ల పరిపాలన ఒక రాక్షస పరిపాలన.... భూతద్దం పెట్టి వెతికినా శాంతి భద్రతలు కనిపించేవికాదని వర్ల రామయ్య విమర్శించారు.

నేడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ప్రజాస్వామ్య పరిపాలన, రాజ్యంగబద్ద పరిపాలన సాగుతోంది. జగన్ పాలనలో ఏనాడైనా ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన జరిగిందా? పాలన రాజ్యాంబద్ధంగా నడిచిందా? మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్టికల్ 19 ప్రకారం భావప్రకటనా స్వేచ్ఛ ఉన్నదా జగన్ రెడ్డి? మా నాయకుడు అమరావతిని చూడటానికి వెళితే.. బస్సుపై రాళ్లతో దాడి చేశారు. కర్రలతో కొట్టారు. చెప్పులు విసిరారు. ఆనాడు డీజీపీగా ఉన్న సవాంగ్ దానిని భావప్రకటనా స్వేచ్ఛ అన్నారు. చంద్రబాబు నాయుడు ఆత్మకూరు పర్యటనకు వెళ్తుంటే.. ఆయన్ను బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లతో కట్టారు.. అదేనా ప్రజాస్వామ్య పరిపాలన అంటే? ప్రజాస్వామ్య పరిపాలన అంటే ఈ నెల 4న మీరు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేసినా ఎక్కడా మీకు అడ్డంకులు కలగలేదు. ఇది రాజ్యంగబద్ధ, ప్రజాస్వామ్య పరిపాలన అంటే అని వర్ల వివరించారు.

**ప్రజాస్వామ్యంపై జగన్ మాటలు హాస్యాస్పదం**

ఆ రోజు మా అధినేత విజయనగరం పర్యటను వెళ్లేందుకు ముందుగానే అనుమతి తీసుకున్నా విశాఖ ఎయిర్‌పోర్టులోనే అడ్డుకొని హైదరాబాద్ కు పంపించారు, తిరుపతిలో నేల మీద కూర్చునేలా చేశారు. శాంతి,భద్రతలు బాగుండడం అంటే అదా? ఈరోజు జగన్ ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్లగలుగుతున్నారు. ఇది ప్రజాస్వామ్య పరిపాలన అంటే. జగన్ ఐదేళ్ల పాలన ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన. రాజ్యంగ వ్యతిరేక పాలన. అరాచక పాలన. పోలీసు వ్యవస్థను గుప్పెట్లో పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు ఏకపక్షంగా చేశారు. మిమ్మల్ని ప్రశ్నించే వారిని తొక్కిపెట్టారు. మీరు కూడా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. ఆ రోజు కరోనా వస్తే ఇంత ట్వీట్ పెట్టి ప్రజలను అప్రమత్తం చేయలేదే? ఈ రోజు కొమ్మినేనిని అరెస్ట్ చేశారని ఇంత బాధపడుతున్నారు. దళిత డాక్టర్ సుధాకర్‌ను రోడ్డుమీద ఈడ్చుకొచ్చినప్పుడు ఇంత ట్వీట్ పెట్టలేదే. డాక్టర్ సుధాకర్ చావు మీ హయాంలో శాంతి భద్రతలు లేవని చెప్పడానికి పెద్ద తార్కాణం. ఇసుక అక్రమ రవాణాపై ప్రశ్నిస్తే.. వరప్రసాద్ అనే దళిత బిడ్డను పోలీస్ స్టేషన్ లో గుండు కొట్టించారు.. మీ పాలనలో శాంతి భద్రతలు లేవని చెప్పడానికి తార్కాణం ఇదే. మీరు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలందరూ భయపడ్డారు. మిమ్మల్ని కాదంటే పోలీసులు దొంగ కేసులు పెట్టారు, అక్రమ కేసులు పెట్టి బాధించారు. లిక్కర్ రేట్లు, కల్తీ లిక్కర్ పై ఓం ప్రకాశ్ అనే దళిత బిడ్డ మీ పాలనను ప్రశ్నిస్తే.. చెట్టుకు వెళాడుతూ అనుమానస్పదంగా శవమై కనిపించాడు. తప్పుడు కేసులు, దొంగ కేసులు పెట్టిన మీరు శాంతి భద్రతల గురించి మాట్లాడుతారా అని వర్ల రామయ్య ధ్వజమెత్తారు.

**నేడు భేషుగ్గా శాంతిభద్రతలు**

జగన్ హయాంలో ఆయనతో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడిన అధికారులు నేడు జైలు పాలవుతున్నారు. చంద్రబాబు నాయుడుతో కలిసి నడిచిన అధికారులు అందలమెక్కుతున్నారు. నేడు పీఎస్ఆర్ ఆంజనేయులు ఎక్కడ ఉన్నారు? జగన్ రెడ్డి అవినీతికి సై అనడం వలన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు విజయవాడ జైల్లో కటిక నేల మీద పడుకుంటున్నారు. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, క్రాంతి రాణా టాటా, వీశాల్ గున్నీల ఈ దుస్థితికి కారణం జగన్ కాదా? మీ పరిపాలనలో ఉన్న అవినీతి కాదా? అంబటి రాంబాబు ఐపీఎస్‌లను ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నిస్తున్నాడు. ఐపీఎస్‌లు తప్పు చేస్తే వదిలేయమని ఎక్కడైనా చట్టంలో ఉందా? రాంబాబు లా చదువుకున్నావా. లా చదువుకొన్నావా? రాజమండ్రిలో కూర్చున్న మరొకాయన ఐఏఎస్ , ఐపీఎస్‌లను ఎలా అరెస్ట్ చేస్తారంటున్నారు. ఇండియన్ లా చాలా పవర్ ఫుల్. తప్పు చేసిన నేతలు ఎందరో ఊచలు లెక్కబెట్టారు. చంద్రబాబు పాలనలో పోలీసుకు వ్యవస్థకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు? శాంతి భద్రతలకు ఏమీ ఇబ్బంది లేదు. జగన్ రెడ్డి ఇకనైనా ఇటువంటి పనికిమాలిన ట్వీట్‌లు పెట్టకండి. కొమ్మినేని పొరపాటున కూడా.. అమరావతి పరిసర ప్రాంతాలకు వెళ్లకపోవడం మంచిదని వర్ల రామయ్య హితవు పలికారు.

## మీడియా విశ్లేషణల పేరుతో

# మహిళలను కించపరిచడం హేయం

***అసభ్యకర వ్యాఖ్యలు చేసినవారిపై కఠిన చర్యలు - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ***



అమరావతి (చైతన్యరథం): రాజధాని ప్రాంత మహిళలను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసినవారిపై కఠినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ స్పష్టం చేశారు. ఆంధ్రపదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి గురించి, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే మహిళలను కించపరుస్తూ సాగిన మీడియా విశ్లేషణను ఖండిస్తూ రాయపాటి శైలజ సోమవారం విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని ప్రైవేట్ హోటల్లో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలను దూషించడం సరైన పద్దతి కాదని, భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో రాజధాని ప్రాంత మహిళలను అవమానించడమే కాకుండా, అవహేళన చేయడం వారిని మరింత వేదనకు గురిచేసిందన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఒక రాజధాని ప్రాంత మహిళలకు మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తం ఉన్న మహిళలందరినీ బాధించాయన్నారు. వివిధ మీడియా వేదికలలో మహిళలను అవహేళన చేసి, వారిని మానసిక హింసకు గురిచేసే విషపు సంస్కృతికి గత పాలకులే తెర తీసారన్నారు. 5 సంవత్సరాల వైసీపీ పాలనలో రాజధాని ప్రాంత మహిళలు న్యాయం కోసం రోడ్లెక్కినా, ధర్నాలు చేసినా, పోలీసుల చుట్టూ, మహిళా కమిషన్ చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. పైగా వారిని మరిన్ని చిత్రహింసలకు గురిచేసారని, అందుకు సమాధానంగానే తమ ఓటు ద్వారా గత పాలకులను అధికారం నుండి ప్రజలు తొలగించారన్నారు. ప్రభుత్వం మారితే తమ భవిష్యత్తు బాగుపడుతుందని ఆశించిన రాజధాని ప్రాంత మహిళలకు ఇలాంటి మాటలు మరింత వేదనకు గురిచేస్తున్నాయని, రాజధాని ప్రాంతం పట్ల గత పాలకుల వ్యతిరేక వైఖరి మారడంలేదని విమర్శించారు.

ఒక మీడియా ఛానల్ లో మహిళల పట్ల సంకుచిత భావాలు వ్యక్తం చేయడమే కాకుండా విద్వేషాలు రెచ్చగొట్టేలా సంభాషణలు సాగడం, ఈ విషయం పట్ల ఇంతవరకు సదరు వ్యక్తులు, చానెల్ యాజమాన్యం తగిన రీతిలో స్పందించకపోవడం విచారించదగ్గ విషయం అన్నారు. జర్నలిజం పేరుతో సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ఇలాంటి విశ్లేషకులపైన, పాత్రికేయుల పైన, చానళ్ళ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని, ఇలాంటి అసభ్య ప్రసారాలు చేసే టీవీ ఛానెల్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేంద్ర ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ మంత్రిత్వశాఖకు వినతులు సమర్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయాన్ని సుమోటోగా తీసుకున్నామని, న్యాయం కోసం తమ పరిధిలో శాయశక్తులా కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ విషయంలో చట్ట పరంగా పోలీసులు స్పందించిన తీరుపై ఆమె హర్షం వ్యక్తం చేసారు. ఇప్పటికే ఈ సంబాషణలు చేసిన వారిపై, వారికీ సహకరించిన వారిపై పలు చోట్ల కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అంతే కాకుండా ఈ విషయంలో మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, తమకు మీడియా సహకారం కూడా కావాలని సమావేశంలో పాల్గొన్న పాత్రికేయులను రాయపాటి శైలజ కోరారు.

# ఎన్టీఆర్‌ది మరణం లేని జననం

## కొనియాడిన టీడీ జనార్ధన్ - అడిలైడ్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీవజ్రోత్సవ వేడుక





అడిలైడ్ (చైతన్యరథం): ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ గ్లోబల్ నెట్ వర్కింగ్ కమిటీ, ఆస్ట్రేలియాలోని అడిలైడ్ ఎన్నారై తెలుగుదేశం, స్థానిక తెలుగు సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో అడిలైడ్‌లో ఎన్టీఆర్ 75 సంవత్సరాల సినీ వజ్రోత్సవం, సీబీఎన్ 75 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ గ్లోబల్ నెట్ వర్కింగ్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్, నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నన్నూరి నర్సిరెడ్డి, అట్లూరి అశ్విన్, తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యుడు, తెలంగాణ సీనియర్ తెలుగుదేశం నేత నన్నూరి నర్సిరెడ్డి యతి, ప్రాసలు, చమక్కులతో తనదైన శైలిలో ప్రసంగించి ఆహుతుల్ని సమ్మోహితుల్ని చేశారు. అన్న ఎన్టీఆర్ సినీ రాజకీయ జీవిత విశేషాల్ని ప్రస్తావించారు. నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో హైదరాబాద్ లో జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేయడం వల్లనే కోవిడ్ కు వ్యాక్సిన్ తయారు చేసుకోగలిగామని, తద్వారా కోట్లాది మంది ప్రాణాలు కాపాడుకోగలిగామని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ వ్యక్తిత్వంలోని ఔన్నత్యాన్ని తెలియజెప్పే పలు ఉదాహరణల్ని చెప్పారు. ఎన్టీఆర్ వ్యక్తి కాదని ఓ శక్తి అని పేర్కొన్నారు. ఆయన కుమారుడిగా పుట్టడం తన అదృష్టం అన్నారు.

టీడీ జనార్ధన్ తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితంలోని విశేషాలను, చంద్రబాబు నాయుడి పాలనా విజయాలను ప్రస్తావించారు. ఎన్టీఆర్ ది మరణం లేని జననం అని... కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెబుతూ... ఇక నుంచి ఎవరూ 'ఎన్టీఆర్ జోహార్' అనవద్దని, 'ఎన్టీఆర్ జై' అని మాత్రమే అందాం అన్నారు. ఎందుకంటే సినీ, రాజకీయ రంగాలలో తన ధర్మం నిర్వర్తించి ఆయన తనువు చాలించారని, అవసరమైనప్పుడు ఎన్టీఆర్ కొత్త అవతారంలో వస్తారంటూ అజరామరమైన ఎన్టీఆర్ కీర్తి ప్రతిష్ఠలను తెలియజేశారు. మహానుభావుడైన ఎన్టీఆర్ చరిత్రను అందరూ తెలుసుకోవాలని టీడీ జనార్ధన్ పేర్కొన్నారు. 'మనదేశం' అనే సినిమాతో సినీరంగం ప్రవేశం చేసిన ఎన్టీఆర్ 'తెలుగుదేశం' పార్టీతో రాజకీయ రంగ ప్రవేశం చేయడం విశేషమన్నారు. ఎన్టీఆర్ ఏ పని చేసినా ప్రజల కోసమే చేశారన్నారు. ఆయన నటించిన పాత్రలన్నీ ఉదాత్తమైనవనీ, సందేశాత్మకమైనవనీ, సమాజాన్ని సరైన మార్గంలో నడిపించే చిత్రాల్లోనే నటించారని గుర్తుచేశారు. ప్రపంచ చరిత్రలో ఏ సినిమా నటుడుకూడా ఎన్టీఆర్ మాదిరిగా అన్ని వైవిధ్యమైన పాత్రలు ధరించడం, సినిమా నిర్మాణ, దర్శకత్వ బాధ్యతల్ని ఏకకాలంలో చేయడం జరగలేదు. అదీ ఎన్టీఆర్ ఘనత అన్నారు. చరిత్రను చెప్పాలి... చెబుతూనే ఉండాలని జనార్ధన్ పేర్కొన్నారు.

### సంక్షేమానికి ఆద్యుడు

రాజకీయరంగంలో అన్న ఎన్టీఆర్ నెలకొల్పిన ప్రమాణాలు అనితర సాధ్యం అని టీడీ జనార్ధన్ అన్నారు. అధికారంలోకి రాగానే పేదవాడి సంక్షేమమే తొలి ప్రాధాన్యత అంశంగా తీసుకున్నారు. ఆనాడే పేదవారికి ఆహార భద్రత కల్పించారన్నారు. ఇప్పుడు అందరూ... అన్ని దేశాలవారు ఆహారభద్రత గురించి మాట్లాడుతున్నారన్నారు. ఆహార భద్రతతోపాటు పేదవారికి పక్కా గృహాలు, జనతా వస్త్రాలు అందించారని, వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ. 30 ల చొప్పున సామాజిక పెన్షన్లు అందించారని, ఇప్పటి విలువతో లెక్కిస్తే దాని విలువ నెలకు రూ. 6,600 అవుతుందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నేడు నెలకు రూ. 4 వేలు చొప్పున పేదవారికి పెన్షన్ అందిస్తున్నారన్నారు. రాజకీయాలలో యువతను తొలుత ప్రోత్సహించిన వారు అన్న ఎన్టీఆరేనని, 30 ఏళ్లక్రితం యువకుడినైన తనకు కృష్ణాజిల్లా సహకార బ్యాంకు అధ్యక్ష పదవిని ఇచ్చి ప్రోత్సహించారని, ఎంతోమంది హేమాహేమీలు ఆ పదవి కోసం పోటీపడినా... వారందరినీ కాదని తనకు పదవి ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆ తర్వాత తనను చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారన్నారు. నీతి నిజాయితీ, సమర్థతలను గౌరవించడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు.

ఎన్టీఆర్, చంద్రబాబుల పట్ల అభిమానంతోనే తాను ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ కమిటీ ఏర్పాటు చేసి వారిద్దరికీ సంబంధించిన కార్యక్రమాల్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని ముఖ్యనగరాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలానే వారిద్దరి పాలనా దక్షతను, విజయాలను, ప్రజల తరపున నిలబడి చేసిన ఉద్యమాలు, పోరాటాలు చరిత్రను గ్రంథాల రూపంలో వెలువరిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కాగా, 2024 ఎన్నికల ముందు అన్ని దేశాల్లో ఉన్న తెలుగువారు... తెలుగుదేశం అభిమానులు చంద్రబాబు నాయుడి గెలుపుకోసం ఎంతో కృషిచేశారని... వారందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, భవిష్యత్‌లో కూడా చంద్రబాబుకి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి జనార్ధన్, నందమూరి రామకృష్ణ శాలువాలు కప్పి సత్కరించారు. అంతకుముందు ఎన్టీఆర్, చంద్రబాబుపై వెలువరించిన పుస్తకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్, బాలకృష్ణల పాటల కచేరీ, నృత్యాలు స్థానికులే నిర్వహించడం హైలైట్ గా నిలిచాయి. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

# ఎన్టీఆర్‌తో రాజకీయాల్లో పెనుమార్పులు

- టీడీపీలో మూడోతరం నేతగా రాణిస్తున్న లోకేష్
- చరిత్ర సృష్టించిన యువగళం
- ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి
- అడిలైడ్‌లో ఘనంగా వేడుకలు



సిడ్నీ (చైతన్యరథం): దేశంలోని ఏ ముఖ్యమంత్రికీ రాని ఆలోచనలు ఎన్టీఆర్‌కు వచ్చాయని, వాటిద్వారా రాజకీయాల్లో ఆయన పెనుమార్పులు తీసుకొచ్చారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ కుటుంబంలో మూడో తరం లీడర్‌గా యువనేత లోకేష్ రాణిస్తున్నారన్నారు. తెలంగాణలోనూ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీకి తాను ఎప్పటికీ రుణపడిఉంటానన్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. ఆస్ట్రేలియాలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చి ఇక్కడి తెలుగు ప్రజలను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నందమూరి తారక రామారావు 302 సినిమాల్లో నటించారు...అందులో 270 సినిమాలు హిట్. 94 సినిమాలు 300 రోజులు ఆడగా, 185 సినిమాలు 175 రోజులు ఆడాయి. 1962లో నెల్లూరులో మా కుటుంబ పెద్దలు శ్రీనివాసమహల్ థియేటర్ ను ప్రారంభించారు. ఆ థియేటర్ లో ఎన్టీఆర్ నటించిన వెంకటేశ్వర మహత్యం సినిమాను చూడటం ఇంకా గుర్తుంది. ఇంకా అనేక సూపర్ హిట్ సినిమాలు చూశాం. 1983 నుంచి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నాను. 1991లో దూబగుంట రోశమ్మ సారథ్యంలో మొదలైన సారా వ్యతిరేక ఉద్యమానికి అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ గా వ్యవహరించాను. ఉమ్మడి ఏపీలోని అన్ని జిల్లాల్లో సారా వేలం పాటలు నిర్వహించగా, ఒక్క నెల్లూరు మాత్రం జరగకుండా అడ్డుకున్నాం. అప్పట్లో ఎన్టీఆర్ ను కలిసి ఉద్యమం గురించి వివరించాం. మా ఆహ్వానం మేరకు నెల్లూరుకు వచ్చిన ఆయన సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ ఇచ్చిన ఆ హామీతో అప్రమత్తమైన అప్పటి కాంగ్రెస్ సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండు నెలల్లోనే సారా నిషేధం అమలులోకి తెచ్చారు. 1994లో అధికారం చేపట్టగానే ఎన్టీఆర్ ఇచ్చిన మాట ప్రకారం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేశారు. రాష్ట్రం ఆదాయం కోల్పోతుందనే ఆందోళన ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడ్డారు. 2019 ఎన్నికల సందర్భంగా వైసీపీకి ఓట్లు వేస్తే మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఆ మద్యంతోనే వ్యాపారం చేశాడు. సిట్ విచారణలో రూ.3200 కోట్ల కుంభకోణం జరిగిందని తేలింది. అనధికారికంగా జరిగిన విక్రయాలను లెక్కిస్తే ఏపీ లిక్కర్ స్కాం రూ.10 వేల కోట్లకు పైగానే. మద్యం స్కామ్ జరుగుతోందని నేను 2019 నుంచి ఏటా ప్రెస్ మీట్లు పెట్టి చెబుతూనే వచ్చాను. ఈ రోజు సిట్ విచారణలో అదే తేలింది. నటుడిగా సినిమాల్లో అలుపెరగకుండా పనిచేసిన ఎన్టీఆర్ అధికారం చేపట్టగానే పేదలకు పింఛన్ ఇవ్వాలని సంకల్పించారు. ఒక్క పింఛనే కాదు..మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, సింగిల్ విండో వ్యవస్థ, మండలాల ఏర్పాటు, రైతులకు హార్స్ పవర్ కరెంట్ రూ.50కే తదితర ఎన్నో పథకాలు, వ్యవస్థలను ఆవిష్కరించారు. తెలుగు గంగ ప్రాజెక్టుతో ఆ రోజుల్లోనే నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. ఈ రోజు కృష్ణా జలాలు.. కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు ప్రజలకు అందుతున్నాయన్నా, చెన్నైకి తాగునీరు అందుతోందన్నా ఎన్టీఆర్ ఆలోచనలతోనే సాధ్యమైంది. దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలు ఎన్టీఆర్ కు వచ్చాయి. ఆ రోజుల్లో విమానంలో ప్రయాణిస్తుంటే పేదల ఇళ్లు శ్లాబులతో కనిపిస్తే అది ఏపీ అని ఒక కేంద్ర మంత్రి చెప్పారంటే ఎన్టీఆర్ చేపట్టిన పక్కా ఇళ్ల నిర్మాణం పుణ్యమే. రైతులకు 7 శాతం వడ్డీకే రుణాలు..సకాలంలో చెల్లిస్తే 5 శాతమే వడ్డీ వంటి పథకాలు అందించారు. ఎన్నో మంచి పనులు చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేసే అదృష్టం నాకు లభించింది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు మంత్రివర్గాల్లో మూడు సార్లు మంత్రిగా వ్యవహరించా. నారా లోకేష్‌తోనూ కలిసి మంత్రిగా పనిచేశా. ఇప్పుడు వారితో కలిసి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నా. యువగళం పాదయాత్రతో లోకేష్ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టించి ఎన్టీఆర్ కుటుంబంలో మూడో తరం హీరోగా నిలిచారు. తెలంగాణలోనూ టీడీపీ -జనసేన- బీజేపీ కూటమి ఘనవిజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయమని సోమిరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ గ్లోబల్ నెట్ వర్కింగ్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నన్నూరి నర్సిరెడ్డి, అట్లూరి అశ్విన్, సినీ నటుడు నారా రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలి

- **ఆలోచనతో వస్తే చేయూత ఇస్తాం**
- **ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి**
- **కోనసీమ స్టార్టప్ సమ్మిట్ సదస్సులో మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం (చైతన్యరథం): యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని, అందుకు అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్, పరిశ్రమల స్థాపనపై జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేస్తున్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. ఎమ్మెస్ఎంఈల ద్వారా పరిశ్రమలు ప్రారంభించాలనే ఆలోచన ఉండి యువత ఒక్క అడుగు ముందుకు వేస్తే.. చేయూత అందించి పరిశ్రమలు స్థాపించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఏడాదికి లక్ష 75 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎలాంటి హామీ లేని రుణాలు లక్ష రూపాయల నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంతోపాటు కోనసీమ జిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు మెండుగా ఉన్నాయని జిల్లా యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. సీడాప్, ఎమ్మెస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ ల ద్వారా సూచనలు, సలహాలు అందించి, బ్యాంకు రుణ సదుపాయం పొందే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అందజేస్తున్న ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




ఎమ్మెస్ఎంఈ రాష్ట్ర చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ రానున్న 2030 నాటికి ప్రతి ఇంట్లో పారిశ్రామిక ఉండాలన్నది ప్రభుత్వ ఆశయమన్నారు. యువత వినూత్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నతంగా స్థిర పడేందుకు కృషి చేయాలన్నారు. సాధించగలననే పట్టుదల, ఆసక్తి ఉంటే అనుకున్నది సాధించగలరని ప్రోత్సహించారు. కోనసీమ జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మించాలనే పట్టుదలతో మంత్రి సుభాష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

ఫ్లిప్‌కార్ట్ కంపెనీ డైరెక్టర్ డిప్పి వంకాని ( ముంబై) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని, ఇక్కడ తయారుచేసిన ఉత్పత్తులను ఫ్లిప్‌కార్ట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్లిప్‌కార్ట్ లో సుమారు 6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, మీరు తయారు చేసిన ప్రోడక్ట్ మీరే స్వయంగా అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే తపనతో మంత్రి సుభాష్ తమ ఫ్లిప్‌కార్ట్ కంపెనీను కోనసీమ సమ్మిట్ కు ఆహ్వానించారని తెలిపారు.

అనంతరం కోనసీమ సమ్మిట్ పై రూపొందించిన బ్రోచర్ను మంత్రి సుభాష్, ఎమ్మెస్ఎంఈ చైర్మన్ శివశంకర్, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువకులు మహిళలు తమ సందేహాలను సమావేశంలో ప్రస్తావించగా, సంబంధిత జిల్లా అధికారులు వాటిని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పరిశ్రమల శాఖ జీఎం ప్రసాద్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జోనల్ మేనేజర్ మారుతి, సీడాప్ జేడీయం కిరణ్, పశుసంవర్ధక శాఖ ఏడీ రామకృష్ణ, హ్యాండ్లూమ్స్ ఏడీ పెద్దిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్, మత్స్యశాఖ, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికారులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ప్రసంగి ఆదినారాయణ, చిక్కాల దొరబాబు, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున యువతీ యువకులు హాజరయ్యారు.

## జర్నలిజంలో గంజాయి మొక్క..

# సాక్షి యాంకర్ కొమ్మినేని అరెస్ట్

**మహిళలపై అసభ్య వ్యాఖ్యల కేసు - హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి గుంటూరు తరలింపు**

అమరావతి (చైతన్యరథం): అమరావతి ప్రాంత మహిళల్ని వేశ్యలుగా చిత్రీకరించేందుకు దిగజారిపోయిన సాక్షి టీవీ యాంకర్, ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో ఆయన్ను అరెస్టు చేశారు. హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ఏపీకి తీసుకువచ్చారు.

కృష్ణంరాజు అనే జర్నలిస్టుతో చర్చా కార్యక్రమం నిర్వహించి ఓ నివేదిక పేరుతో వేశ్యల రాజధాని అమరావతి అని వీరిద్దరూ తమ వికారాన్ని చూపించారు. మహిళల్ని వీరు అవమానించిన తీరుపై ఏపీ వ్యాప్తంగా ప్రజలు భగ్గుమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో పాటు నారా లోకేష్ సహ ప్రభుత్వ పెద్దలందరూ వీరి తీరుపై మండిపడ్డారు. పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. ఏ వన్ గా కృష్ణంరాజు, ఏ టు గా కొమ్మినేని శ్రీనివాసరావు, ఏ త్రీగా సాక్షి యాజమాన్యాలను ఈ కేసులో చేర్చారు.

సాక్షి టీవీ ఛానెల్లో చర్చ సందర్భంగా అసభ్య వ్యాఖ్యల అంశంలో రాజధాని రైతులు, మహిళలు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అమరావతిలో ఉన్న తాడికొండ ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదయ్యాయి. కొమ్మినేనితోపాటు జర్నలిస్ట్ వీవీఆర్ కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపైనా కేసు నమోదు చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ అయోధ్యనగర్ కాలనీలోని ఇంటికి తాళం వేసి కృష్ణంరాజు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

కొమ్మినేని గతంలో న్యాయవ్యవస్థపైనా అనుచితమైన కథనాలు రాసి.. వివాదాస్పదుడయ్యారు. జగన్ రెడ్డి కోసం పని చేస్తూ.. ఆయన జర్నలిస్టు ముసుగులో న్యా వ్యవస్థపై దాడి చేసే ప్రయత్నం చేశారు.

జర్నలిజంలో ఓ గంజాయి మొక్క కొమ్మినేని

మహిళా లోకాన్ని, నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అవహేళన చేసేలా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాస్‌రావుకు వార్తల్లో ఉండడం కోసం, కొందరు నాయకుల మెప్పు కోసం వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అలవాటు. జర్నలిజం విలువలను దిగజార్చిన వ్యక్తి కొమ్మినేని శ్రీనివాస్ రావు. ఒక వ్యక్తి రాజకీయ స్వలాభం కోసం జర్నలిస్టుల ప్రయోజనాలను తాకట్టు పెట్టాడు. కొమ్మినేని

సాక్షి టీవీలో కేఎస్ఆర్ లైవ్ షో కార్యక్రమం ద్వారా వైసీపీకి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన జడ్జీలు, కోర్టులపై తప్పుడు ప్రచారాలు చేయడం, ప్రజారాజధాని అమరావతిపై విషం చిమ్మడం పరిపాటి.

1978లో జర్నలిజంలో ప్రవేశించి తొలుత ఈనాడులో, తరువాత ఆంధ్రజ్యోతి. ఎన్టీవీ, టీవీ5లో పనిచేసి ఆ తర్వాత సాక్షి టీవీలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి జర్నలిజానికి నీళ్లు వదిలి వైసీపీ తప్పుడు ప్రచారాలలో భాగస్వామ్యం అయ్యాడు. సాక్షిలో కొమ్మినేని బాధ్యతలు చేపట్టనప్పటి నుంచి ఆ సంస్థ అధినేత మెప్పు కోసం అనేక అప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక కథనాలు వండి వార్చాడు. సాక్షిలో చేరిన తర్వాతే కోట్లకు పడగెత్తాడు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, కథనాలు రాయడం వంటి దిగజారుడు చర్యలతో జర్నలిజం విలువలకు మాయని మచ్చలా మారాడు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత వ్యవహారాల్లో కూడా అసత్యమైన ఆరోపణలతో ఆయన అభిమానుల మనోభావాలు దెబ్బతీశాడు. అభాగ్యులకు అండగా నిలిచే అన్న క్యాంటీన్లు రద్దు చేసినప్పుడు, ప్రజాసమస్యలను తీర్చే ప్రజా వేదిక కూల్చినప్పుడు, ప్రజారాజధాని అమరావతిని అవహేళన చేస్తూ వ్యాఖ్యానాలు చేసి అందరితో చివాట్లు తిన్నాడు. సరిగ్గా 11 రోజుల క్రితం మే 29న సాక్షి టీవీ డిబేట్‌లో లక్ష్మీ పార్వతిని ఒక కాలర్ నిలదీస్తే మహిళల వ్యక్తిత్వం గురించి మాట్లాడితే ఊరుకోనని కేకలు వేసిన కొమ్మినేని శ్రీనివాస్ రావు నేడు అమరావతి మహిళలను వేశ్యలుగా చిత్రీకరిస్తే వ్యంగ్య నవ్వులతో సమర్థించాడు. 2022 డిసెంబర్ 28న ప్రకాశం జిల్లా కందుకూరులో జరిగిన తొక్కిసలాటపై వక్రభాష్యం చెప్పి నవ్వులపాలయ్యారు. "ఎవరి అక్షయపాత్ర అమరావతి" అంటూ అమరావతిపై తప్పుడు కథనం రాసి ప్రజా రాజధాని అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. ఇప్పుడు ప్రజారాజధాని అమరావతి అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, దానిని అడ్డుకోవాలని యాజమాన్యం చెప్పడంతో అమరావతి మహిళలపై వైశ్య అనే ముద్ర వేశాడు.



**ప్రెస్ అకాడమీ దుర్వినియోగం**

గత వైసీపీ ప్రభుత్వం క్యాబినెట్ ర్యాంక్‌తో కొమ్మినేని శ్రీనివాస్ రావును సీఆర్ మీడియా అకాడమీ (ప్రెస్ అకాడమీ) చైర్మన్‌గా నియమించింది. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొమ్మినేని.. సాక్షి సిబ్బందికి అక్కడ ఉద్యోగాలు ఇచ్చి వైసీపీ అనుకూల ప్రచారాలకు వాడుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టుల నైపుణ్యం పెంపొందించడానికి, వర్క్ షాపులు నిర్వహించడానికి పనిచేయాల్సిన ప్రెస్ అకాడమీని వైసీపీ అకాడమీగా మార్చి వైసీపీ ఫేస్ బుక్ పేజీలు, వెబ్ సైట్లు వైసీపీ ప్రచారాల కోసం ఉపయోగించుకున్నారు. 2023 జూన్, జూలైలో అమెరికాలో కొమ్మినేని పర్యటించిన సమయంలో అతనికి విలాసవంతమైన అత్యంత ఖరీదైన హోటల్‌లో వసతి ఏర్పాటు చేయడంతో పాటు కోట్ల రూపాయిలు ఖర్చు చేశారు.

**న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై వివాదాస్పద వ్యాఖ్యలు...**

"న్యాయస్థానం తీర్పు హేతుబద్ధంగా లేదు, ఏ కారణంతో బెయిల్ ఇచ్చారు, ప్రజాస్వామ్యానికి ఈ తీర్పు స్వీయ వైరుధ్యంగా ఉంది, ఓవర్ స్టెప్ జడ్జిమెంట్, జడ్జి ఆధారాలను కొమ్మినేని చేసిన వ్యాఖ్యలు

"ఎన్నికల కమిషన్ తన పరిధికి మించి వ్యవహరిస్తోంది. డివిజన్ బెంచ్ ఎందుకు ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది? ఒకసారి డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా సింగిల్ బెంచ్ ఎన్నికల రద్దుకు తీర్పు ఇవ్వవచ్చా? నిమ్మగడ్డ ఎందుకు ఎన్నికలు నిర్వహించడం లేదు? ఏ కోర్టూ ఎందుకు ప్రశ్నించడం లేదు? కొత్త కమిషనర్ నీలం సహానీపై కోర్టు అంత తీవ్రమైన వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏంటి?'- 2021 మే 29న కొమ్మినేని శ్రీనివాస్ రావు వ్యాఖ్యలు

"చంద్రబాబు ప్రభావంతో కోర్టులు తీర్పులిస్తున్నాయి"- 2020 మే లో ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కొమ్మినేని వ్యాఖ్యలు. దీంతో పాటు ఏపీ హైకోర్టు న్యాయమూర్తులపై పలు అవినీతి ఆరోపణలు చేశారు.

బెంగళూరు తొక్కిసిలాట ఘటనలో అక్కడ న్యాయస్థానం వెంటనే చర్యలు తీసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం తొక్కిసిలాటలు జరిగినా న్యాయస్థానాలు పట్టించుకోవడం లేదు. హైకోర్టు ఎందుకు మౌనంగా ఉంటోంది- ఈ నెల 7న సాక్షి పత్రికలో కొమ్మినేని ఆర్టికల్, 6న డిబేట్‌లో వ్యాఖ్యలు

**సాక్షిలో కొమ్మినేని విద్వేష వ్యాఖ్యల్లో కొన్ని...**

- ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బడ్జెట్‌లో ఏది సోది బడ్జెట్?, ఏపీ బడ్జెట్ అంకెల గారడీగా సోది పత్రంగా ఉంది. తెలంగాణ బడ్జెట్ కొంత బెటర్ గా ఉంది - ఈ ఏడాది మార్చి 22న
- అపరిచితుడికి నెక్స్ట్ లెవల్‌లో పవన్ కళ్యాణ్ ఉంటాడు. పవన్ కళ్యాణ్ తన వ్యక్తిగత జీవితంలో ఎలాంటి పనులు చేసింది? ఎవరెవరిని ఎలా ఇబ్బందులు పెట్టింది? ఆయన మనసుకు తెలియదా- ఈ ఏడాది మార్చి 20న
- కావలి గ్రీష్మ అనే చిన్న స్థాయి నేత బూతులు తిడితే నవ్వుకొని ఆమెను శాసనమండలి సభ్యురాలిని చేశారు - ఈ ఏడాది మార్చి 15న
- ఎమర్జెన్సీలో జైలుకి వెళ్ళి వచ్చిన వెంకయ్యనాయుడు ఏపీలో ఉన్న ఎమర్జెన్సీని సమర్థిస్తూ చంద్రబాబుని పొగడడం బాగోలేదు - ఈ ఏడాది మార్చి 11న
- గాలి కబుర్లు, సోది లెక్కలు తెలుసుకోవాలని ఉంటే పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే చాలు - ఈ ఏడాది మార్చి 3న
- నరేంద్ర మోదీ యూటర్న్ తీసుకున్న విషయాన్ని పవన్ కళ్యాణ్ మరిచిపోవచ్చు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు ఆ తర్వాత దేశ ప్రధాని అయినప్పుడు తొలి రోజుల్లో ఆయనకున్న గౌరవం ఇప్పుడు లేదు. సొంత అవసరాల కోసం అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారు - ఈ ఏడాది మే 5న
- చట్టం కొందరికి చుట్టమైంది. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో సీఎం రేవంత్ రెడ్డి చట్టం తనపని తాను చేసుకుపోయేలా చేసి రామోజీ గ్రూప్ మార్గదర్శిలో మాత్రం అదే రీతిలో వ్యవహరించలేదు - ఈ ఏడాది ఫిబ్రవరి 4న
- దేవాలయాల్లో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. చాగంటి కోటేశ్వరరావు తిరుమలకు వెళ్తే కనీస గౌరవం కల్పించలేదు - ఈ ఏడాది ఫిబ్రవరి 6న
- సినిమాల్లో పవన్ విన్యాసాలు చేయవచ్చు కానీ నిజజీవితంలో కాదు - 2024 డిసెంబర్ 2న

## మరో ఏడాదిలో ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు సిఫారసులు

●సమస్యలపై స్పందించే విద్యా శాఖ మంత్రి రావడం అదృష్టం

●షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



పార్వతీపురం (చైతన్యరథం): రాష్ట్రంలో మరో ఏడాదిలో ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు సిఫారసుచేసే పరిస్థితి వస్తుందని, ప్రభుత్వ విద్యను ఇంకా ముందుకెళ్లడానికి కలిసికట్టుగా పనిచేద్దామని మన్యం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో చిట్టచివరి, అత్యంత వెనుకబడిన జిల్లా పార్వతీపురం మన్యం. ఎక్కువగా గిరిజనులు నివసించే జిల్లా. షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఈ జిల్లాను ఎంపిక చేసుకున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందించాలి. గత పాలకులకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించాలన్న ఆలోచన ఎన్నడూ రాలేదు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో మన్యం జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానం వస్తుందని ఎవరూ ఊహించరు. విద్యద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారమని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. కష్టమైన విద్యాశాఖను పట్టుబట్టి తీసుకున్నారు లోకేష్. గతంలో ప్రభుత్వ సమస్యలపై స్పందించిన దాఖలాలు లేవు, ఎవరినీ వారి సమస్యలు చెప్పుకోనీయలేదు. ఇప్పుడు ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ ఇచ్చారు. అయిదేళ్ల పాలకుల వల్ల రాష్ట్రం పూర్తిగా దివాలా తీసి, తీవ్ర నష్టం జరిగింది. వ్యవస్థలు కుప్పకూలాయి. అభివృద్ధి కుంటుపడింది. కష్టాలతో ప్రయాణం ప్రారంభించి ముందుకెళ్తున్నాం. సమస్యలపై స్పందించే మంత్రి దొరకడం అదృష్టం. తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపని విధంగా విద్యార్థులకు మంచి యూనిఫాం డిజైన్ ఇచ్చారు. గత అయిదేళ్లలో దుర్మార్గ ప్రభుత్వం నాడు-నేడు పేరుతో 4,500 కోట్లు దుర్వినియోగం చేశారు, భవనాలు పాడుచేశారు, అసంపూర్తిగా వదిలేశారు. డబ్బు ఖర్చుపెట్టి స్కూళ్లు ఎత్తేశారు. అనాలోచిత నిర్ణయాలతో సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు.గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు అభినందించారు.

## సాక్షి ఛానెల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

● రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి




రాజానగరం (చైతన్యరథం): సాక్షి ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి అన్నారు. రాజానగరం సాక్షి కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గ మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మజ్జి పద్మ మాట్లాడుతూ ఇటీవల సాక్షి టీవీలో కొమ్మినేని శ్రీనివాసరావు లైవ్ షోలో విశ్లేషకుడు కృష్ణంరాజు అమరావతి రాజధానిని వేశ్యల రాజధానిగా మాట్లాడం చాలా అన్యాయమని ఇది కేవలం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో అమరావతి రాజధాని ప్రతిష్ట దిగజారే విధంగా వేశ్యల రాజధానిగా అభివర్ణించడం చాలా దురదృష్టకరం అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు పైన సాక్షి ఛానల్ పైన వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. సాక్షి దినపత్రిక నడుపుతున్నటువంటి వైయస్ భారతి ఆంధ్రప్రదేశ్ మహిళలకు క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు.

## స్వర్ణాంధ్ర 2047 జిల్లా యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి

స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్ను హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత కలెక్టరేట్లో సోమవారం ప్రారంభించారు. సీఎం చంద్రబాబు అమరావతి అమరావతి నుంచి నిర్వహించిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి అనిత మాట్లాడుతూ.. వికసిత్ భారత్‌కు అనుగుణంగా, స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధించేందుకు అన్ని నియోజకవర్గాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో జిల్లా, నియోజకవర్గం, మండలం, సచివాలయ స్థాయి విజన్ డాక్యుమెంట్లు రూపొందించామన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా షైనింగ్ స్టార్స్ - 2025 వార్డుల కార్యక్రమం



రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డు-2025 పేరుతో అవార్డుల అందజేత కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ జిల్లాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విద్యార్థులను సత్కరించారు. వారికి ధ్రువపత్రం, పురస్కారంతో పాటు రూ.20,000ల నగదును అందజేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో పదో తరగతి ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనపరిచిన 172 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పురస్కారం మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్ ప్రదానం చేశారు. రాజమహేంద్రవరంలోని త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమాత్యులు పాల్గొని వారిని సత్కరించారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రులు తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యార్థులు మెరుగైన ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలన్న ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పని చేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. అనకాపల్లి జిల్లాలో పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన 185 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్‌కుమార్, ఎంపీ సీఎం రమేష్, కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొన్నారు.

కాకినాడ జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డును బహుకరించారు. బాలాజీ చెరువు టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని 171 మంది విద్యార్థులకు రూ.20,000ల నగదు చొప్పున ప్రోత్సాహకంతో పాటు మెడల్, ప్రశంసాపత్రాన్ని ఆయన అందజేశారు. ఏలూరు శివారు వట్లూరులోని సర్ సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో షైనింగ్ స్టార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని 163 మంది విద్యార్థులను సత్కరించారు.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. 2024-2025 విద్యా సంవత్సరానికి గాను టెన్త్, ఇంటర్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, నగదు బహుమతులను ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్‌రావు, యార్లగడ్డ వెంకట్రావులతో కలిసి మంత్రి అందజేశారు.

చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరింత ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత చెప్పారు. అనంతపురంలో పది, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె షైనింగ్ స్టార్స్ ప్రోత్సాహకాలను అందించారు.

## క్షమాపణ చెప్పే వరకు సాక్షిని విడిచి పెట్టేది లేదు

● 24 గంటల్లో తమకు క్షమాపణ చెప్పాలని రాజధాని మహిళా రైతుల డిమాండ్

● రాష్ట్రవ్యాప్తంగా నిరసనలతో హోరెత్తించిన తెలుగు మహిళలు



అమరావతి రాజధానిని, ఆ ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. గత ఐదేళ్లు మహిళలను అనేక ఇబ్బందులకు గురిచేసిన వైఎస్సార్సీపీ, ఆ పార్టీ ఛానల్ సాక్షి ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తోందని మహిళలు ధ్వజమెత్తారు. ఘటనపై జగన్, ఆయన భార్య భారతీరెడ్డి కనీసం క్షమాపణ చెప్పకపోవడం దారుణమని మండిపడ్డారు. భారతీరెడ్డిపై విమర్శలు చేసిన వ్యక్తిని 24 గంటల్లో పట్టుకున్న కూటమి ప్రభుత్వం, కృష్ణంరాజును ఎందుకు అరెస్టు చేయట్లేదని నిలదీశారు. అమరావతి మీద మొదటి నుంచి విషం చిమ్ముతున్న సాక్షి, ఇప్పుడు ప్రణాళిక ప్రకారం రాజధాని మహిళలపై సభ్య సమాజం తలదించుకునేలా అనుచిత వ్యాఖ్యలు చేయించిందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి అంబేద్కర్ కూడలిలో కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు చిత్రపటాలను తగలబెట్టారు. అనంతరం మంగళగిరి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు, మందడం, తాడికొండతో పాటు ఇతర ప్రాంతాల్లో మహిళలు పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించారు. సాక్షి టీవీ చర్చా వేదికలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు, కొమ్మినేనిపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని అమరావతి ఐకాస నేతలు స్పష్టం చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే తుళ్లూరులో రాజధాని రైతుల ఐకాస నాయకులు కీలక సమావేశం నిర్వహించారు. జగన్ హయాంలో మహిళలపై దాడులు చేసినా ఓర్పుతో సహించామని, ఇప్పుడు కూటమి సర్కార్ అధికారంలో ఉన్నా రాజధాని మహిళలపై అసభ్యకరంగా మాట్లాడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

**మరింత రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు:** అమరావతి ప్రాంత మహిళలు, తెలుగు మహిళ, యువత, టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం ముట్టడికి యత్నించారు. అసభ్య పదాలు వాడినప్పటికీ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పకపోగా మరింత రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారంటూ సాక్షి యాజమాన్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయం బోర్డును పీకేశారు. కోడిగుడ్లు విసిరారు. లోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కార్యాలయం గేటుకు తాళం వేసి నిరసనకు దిగారు. సాక్షిని అడ్డం పెట్టుకుని మహిళలపై ఇంత నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు.

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఏలూరులోని సాక్షి ఆఫీసు వద్ద టీడీపీ మహిళా నేతలు ఆందోళనకు దిగారు. విశాఖ అక్కయ్యపాలెంలోని సాక్షి కార్యాలయం వద్ద తెలుగు మహిళలు నిరసన చేపట్టారు. కార్యాలయాన్ని ముట్టడించి నినాదాలు చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి ఆధ్వర్యంలో మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో తెలుగు మహిళ నియోజకవర్గ కన్వీనర్ బొగ్గు అర్చన ఆధ్వర్యంలో మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్షి మీడియా రాజధాని మహిళలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఎచ్చెర్లలో టీడీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఎచ్చెర్లలోని సాక్షి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన నేతలు, ప్రహరీ గోడపై ఎక్కి ఆందోళన చేశారు. మహిళలను కించపరిచి ఇంటికి వచ్చిన వైఎస్సార్సీపీ నేతలను ఇంట్లో ఆడవాళ్లు నిలదీయాలని, లేకపోతే వారికీ ఇదే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని మహిళలు పేర్కొన్నారు.

**అమరావతిపై అక్కసుతోనే:** జర్నలిస్టు కృష్ణంరాజును వెంటనే అరెస్టు చేయాలంటూ తిరుపతి జిల్లా చంద్రగిరిలో తెలుగు మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొమ్మినేని, కృష్ణంరాజుపై కఠిన చర్యలు కోరుతూ టీడీపీ నేతలు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా పత్తికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కర్నూలు సాక్షి కార్యాలయం ఎదుట టీడీపీ శ్రేణులు జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సాక్షి ప్రతులను తగులబెట్టారు. సాక్షికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కడప సాక్షి ఆఫీసు వద్ద తెలుగు మహిళలు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆందోళనకు దిగారు. గేటు వద్ద పార్టీ జెండాలు, ప్లకార్డులు పట్టుకుని ధర్నా చేశారు. సాక్షి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమరావతిపై అక్కసుతోనే ఇలాంటి వాటిపై డిబేట్ పెట్టి ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.

# ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధిలో వైభవంగా జిల్లా స్థాయి యోగా ఉత్సవం

- యోగాసనాలు వేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్
- జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలో ప్రధాని మోదీ పర్యటన... ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపు



కోనసీమ (చైతన్యరథం): డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జిల్లా స్థాయి యోగా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 2500 మంది పాల్గొని చేసిన యోగ సాధనకు ద్రాక్షారామ వేదిక గా మారింది.సాంస్కృతిక వారసత్వంతో విరసిల్లే పవిత్ర క్షేత్రంలో నిర్వహించిన ఈ విశిష్ట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా వచ్చిన 2500 మందికి పైగా యోగా ప్రియులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాల్ని నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ద్రాక్షారామ లో ఈ యోగా శిబిరాన్ని నిర్వహించారు. మొదటగా ద్రాక్షారామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పిఠాపురం శ్రీ పీఠికాపుర యోగా విద్యాపీఠం విద్యార్థులు చే యోగాసనాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాత్రేనికోన మండలం , నల్లూరు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమూహంగా ఏర్పడి వివిధ రకాల ఆసనాలు వేశారు. అనంతరం ప్రముఖ యోగ గురువులు పి.రామచంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న యోగ ప్రియులచే కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూక్ష్మ, స్థితిలీకరణ వ్యాయామాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహించారు.యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ..**

నేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదని ..దానిని తిరిగి మన జీవితం లోకి తీసుకురావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగాపై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొనేల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలన్న, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి మాట్లాడుతూ..

యోగాను ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, ప్రతిరోజూ జీవనశైలిలో భాగంగా చేర్చుకోవాలన్నారు. శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేసిన యోగా ఉత్సవం మన సంస్కృతి, ఆరోగ్యం రెండు కలసి పోవడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు యోగా సాధన ద్వారా ఒత్తిడిని అధిగమించి, ఉత్సాహంగా తమ బాధ్యతలు నిర్వహించగలరన్నారు. యోగాంధ్ర-2025 అనేది ఒక చైతన్యాత్మక ఉద్యమం అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామసభల ద్వారా ప్రజల్లో యోగా పట్ల ఆసక్తిని పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టుతున్నానన్నారు. దీని వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం - 'ఆరోగ్య ఆంధ్ర' సాకారతని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# రాజధాని అమరావతిపై జగన్ దుష్ప్రచార దాడి



విజయవాడ (చైతన్యరథం): సాక్షి ఛానల్‌లో రాజధాని అమరావతి మహిళలై అసభ్య పదజాలంతో దూషించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి పేపర్ కార్యాలయాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు మహిళల ఆధ్వర్యంలో ముట్టడించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాథ మాట్లాడుతూ... తల్లిలాంటి అమరావతిని కించపరస్తూ అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో రిపోర్టర్ కృష్ణంరాజు, కొమ్మినేని వ్యాఖ్యల్ని ఖండిస్తూ వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా తెలుగు మహిళా అద్యక్షురాలు తలశిల స్వర్ణలత మాట్లాడుతూ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులను వెంటనే అరెస్టు చేయాలి, సాక్షి ఛానల్‌ను వెంటనే మూసివేయాలి, మహిళల్ని వేశ్యలుగా మాట్లాడిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని మహిళలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలి, లేనిపక్షంలో మహిళలందరూ చెప్పులతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ... ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అని సాక్షి డిబేట్‌లో రిపోర్టర్ కృష్ణంరాజు ఆడబిడ్డలను అవమానించారు. సాక్షిలో 5 కోట్ల మంది భవిష్యత్తుతో ముడిపడిన రాష్ట్ర రాజధాని విషయంలో ఇదే విధంగా విషం చిమ్ముతూనే ఉన్నారు. సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలను చేయడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్. ఆషా, యార్లగడ్డ సుచిత్ర, మాదాల రాజ్యలక్ష్మి, మూల్పూరి కళ్యాణి, తెలుగు మహిళా పార్లమెంట్ కమిటీ సభ్యులు మల్లంపాటి విజయలక్ష్మి, మేడసాని రత్నకుమారి, మైనేని ఇందిర, కొనసాని నాగమణి, దాసరి ఉదయశ్రీ, దండమూరి సాయిసుధ, బొప్పన లావణ్య, రాయి రంగమ్మ, అంకెం ఇందిర, మాలంపాటి కళ్యాణి, దండమూరి లక్ష్మి, నీరుకొండ శేషకుమారి ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక గోదావరి గట్టున ఉన్న శ్రీ త్యాగరాజా కళ వేదికలో తూర్పు గోదావరి జిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులు - విద్యలో నక్షత్రాల వెలుగు కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేష్ తన తోటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతిభా అవార్డులు అందుకుంటున్న విద్యార్థులందరికీ ఆశీస్సులు... అభినందనలు తెలిపారు. ఇప్పుడు ఇక్కడ మీరు ఈ అవార్డులు అందుకుంటున్నారంటే దాని వెనుక మీ కృషి... పట్టుదల ఎంతగానో ఉంటుందని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మీ కష్టానికి తోడు మీ తల్లిదండ్రులు... ఉపాధ్యాయులు ప్రోత్సాహం కూడా ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలు, కళాశాలల్లో చదివి ఉన్నతమైన మార్కులు సాధించిన మీ అందరూ భవిష్యత్తులో మరింత శ్రమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని నేను ఆకాంక్షిస్తున్నాని అన్నారు. కూటమి ప్రభుత్వం కూడా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం కావాల్సిన అన్ని సదుపాయాలు సమకూరుస్తోందన్నారు.

# యోగా అనేది మహోన్నత సాధనం : ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): యోగా అంటే ఆశయాలు మాత్రమే కాదని అదో మహోన్నత సాధనం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా కొత్తపేట మండలం వాడపాలెం పంచాయితీ కార్యాలయంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన కాలంలో యోగులు,ఋషులు మానవాళికి అందించిన అమూల్యమైన కానుక అని తెలిపారు.యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కోరారు.మనసును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే శక్తి యోగా సాధన ద్వారా సాధ్యమవుతుందన్నారు.ఇలాంటి మహోన్నతమైన యోగా సాధనకు ప్రపంచ దేశాలు సైతం ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు.ప్రాంగణంలో అందరి చేత యోగా ప్రతిజ్ఞ చేయించిన అనంతరం గ్రామంలో యోగా అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే సత్యానందరావు నిర్వహించారు.

# సాక్షి ఛానెల్‌ను మూసివేయాలి : తెలుగు మహిళలు



నరసరావుపేట (చైతన్యరథం): సాక్షి ఛానల్‌లో రాజధాని అమరావతి మహిళలను అసభ్య పదజాలంతో దూషించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ నరసరావుపేట పట్టణంలోని సాక్షి పేపర్ కార్యాలయాన్ని జిల్లా తెలుగు మహిళల ఆధ్వర్యంలో ముట్టడించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ... తల్లిలాంటి అమరావతిని కించపరస్తూ అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో రిపోర్టర్ కృష్ణంరాజు, కొమ్మినేని వ్యాఖ్యల్ని ఖండిస్తూ వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీలహననం చేయించినందుకు జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. సాక్షి ఛానల్‌ను వెంటనే మూసివేయాలి, మహిళల్ని వేశ్యలుగా మాట్లాడిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని మహిళలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో మహిళలందరూ చెప్పులతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అని సాక్షి డిబేట్‌లో రిపోర్టర్ కృష్ణంరాజు ఆడబిడ్డలను అవమానించారు. సాక్షిలో 5 కోట్ల మంది భవిష్యత్తుతో ముడిపడిన రాష్ట్ర రాజధాని విషయంలో ఇదే విధంగా విషం చిమ్ముతూనే ఉన్నారు. సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలను చేయడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిలు వేగుంట రాణి, గద్దె అనంతలక్ష్మి, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి గంగినేని లీలావతి, తెలుగు మహిళ పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి ఉదయ శ్రీ, పల్నాడు జిల్లా అంగన్వాడి అధ్యక్షులు క్రోసూరి రాధిక, కదం నాగజ్యోతి, ఉడత రాజలక్ష్మి, దావులూరి విజయలక్ష్మి, శారద, మొగిలి పువ్వ నాగలక్ష్మి, కృష్ణకుమారి, మునికొండ రంగమ్మ, దామరచర్ల శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి మీడియాను బహిష్కరించాలి

**●అమరావతిపై జగన్ నిత్యం దుష్ప్రచారం... పొన్నూరులో మహిళలతో కలిసి నిరసన తెలిపిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ**



పొన్నూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ జర్నలిస్ట్ అని చెప్పుకునే కృష్ణంరాజు, సాక్షి ఛానెల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పొన్నూరులో మహిళలు పెద్దఎత్తున నిరసన చేపట్టారు. మహిళల నిరసనకు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మద్దతు పలికి నిరసన ర్యాలీ చేపట్టారు. పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్ వద్ద నుండి నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ... ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చి 11 స్థానాలకు పరిమితం చేసి కనీస ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేసిన జగన్‌లో ఇప్పటికీ అహంకారం తగ్గలేదని, అమరావతి రాజధానిపై నిత్యం దుష్ప్రచారం చేయిస్తున్నారని మండిపడప్డారు. రాష్ట్రంలోని మహిళలను కించపరిచే విధంగా వై.ఎస్ భారతీరెడ్డి తన ఛానెల్లో చేయించిన అసభ్యకర వ్యాఖ్యాలను సభ్యసమాజం ఖండిస్తుందన్నారు. తన ఇంట్లో మహిళలు ఉన్న సంగతి మర్చిపోయి కొమ్మినేని శ్రీనివాస్, కృష్ణంరాజులతో మాట్లాడించడం వారి బరి తెగింపుకు నిదర్శనమని, జగన్ మహిళలు తనకు ఓట్లు వేయమని కారణంగా అధికారం కోల్పోయానన్న ద్వేషంతో వారిపై ఈ విధంగా మాట్లాడిస్తున్నాడని అన్నారు. భారతిరెడ్డిపై వ్యాఖ్యలు చేసిన కిరణ్‌కుమార్ అనే వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేస్తే పోలీసుల అదుపులో ఉన్న అతనిపై వైసీపీ మాజీ ఎంపీ దాడి చేశాదని, మహిళలపై చేసిన వ్యాఖ్యలకు వారు తిరగబడితే జగన్ తాడేపల్లి నుండి పారి పోయేవాడని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్న సాక్షి పత్రిక, మీడియా ఛానెల్‌ను ప్రజలు బహిష్కరించాలని, సాక్షి సంస్థల్లో పని చేస్తున్నవారి ఇళ్లకు వెళ్లి నిరసన తెలియజేస్తామని నరేంద్రకుమార్ హెచ్చరించారు. సాక్షి సంస్థ ఇప్పటికైనా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేకపోతే వారిని మహిళలు తగిన విధంగా సత్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పు తెచ్చేందుకే 'పి.4' ప్రవేశపెట్టాం

**● గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడి**



గుడివాడ (చైతన్యరథం): పేదరికలేని సమాజం నిర్మాణమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ.4 లో సేవా తత్పరులు, పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ ఎండిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గుడివాడ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను సీఎం చంద్రబాబు సోమవారం మధ్యాహ్నం వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే రాము మరియు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలనకు పీ.4 ద్వారా చేయనున్న కార్యక్రమాలను సీఎం చంద్రబాబు వివరించారు. అనంతరం అధికారులు మరియు పీ.4 సభ్యులతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు.నియోజకవర్గ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, సహజ వనరులపై దృష్టి, పేదరిక నిర్మూలనకు చేయనున్న కార్యక్రమాలపై సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. గుడివాడ నియోజకవర్గంలో పీ.4 సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గంలోని బంగారు కుటుంబాల గుర్తింపుతో పాటుగా... పీ.4లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవ్వాలనుకునే ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు మరియు ఔత్సాహకులను గుర్తించాలన్నారు. 13వ తేదీన నిర్వహించనున్న సమావేశం నాటికి పూర్తిస్థాయి నివేదికల సిద్ధం చేయాలని యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు. మనందరం కలిసికట్టుగా సమన్వయంతో ముందుకు సాగితే గుడివాడ నియోజకవర్గంలో అద్భుతాలు సాధించవచ్చన్నారు. పీ.4 అందించే సత్ఫలితాలు ఎందరో కుటుంబాల్లో వెలుగులు నింపడం ఖాయమని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. చంద్రబాబు పీ4 కార్యక్రమం ద్వారా నాలో ఎన్నో ఆలోచనలు మొలకెత్తాయని, త్వరలో అధికారులతో నిర్వహించే సమావేశంలో వాటిని ఆచరణలో పెడతానని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం, తాసిల్దార్ రామకోటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, పీ.4 సభ్యులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శిక్షలు పడితేనే పేటీఎమ్ బృందం నోళ్లు మూతపడతాయి



చిలకలూరిపేట (చైతన్యరథం): "ఎంతలా నోరు పారేసుకున్నా, ఎవరూ ప్రశ్నించడం లేదని.. తమ వెనక పెద్ద తలకాయలున్నాయని, తమను ఎవరూ ఏమీ చేయలేరన్న అహంకారం, గర్వం ఎవరినైనా, ఎప్పటికైనా సరే నేలచూపులు చూసేలా చేస్తాయని, అందుకు ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నామనే విషయం మరిచి, బరితెగింపు వ్యాఖ్యలు చేసినప్పుడు ఉన్న ధైర్యం...ఆ వ్యాఖ్యల ప్రభావం వల్ల కలిగే ఫలితాలు, అనర్థాలు ఎదుర్కొనేటప్పుడు కూడా ఉండాలి. అలా కాకుండా నాలుగ్గోడల మధ్య, కెమెరాల ముందు వీరత్వం ప్రదర్శించి, విచ్చలవిడిగా నోటికి పనిచెప్పి, పరిస్థితి చేయిదాటాక.. అంతా పాలకుల కుట్ర. తామే తప్పు చేయలేదనడం నోరుపారేసుకున్న వారి అసమర్థత, పిరికితనం కాదా? లక్షల మంది చూస్తున్నారనే కనీస స్పృహ లేకుండా సాక్షి స్టూడియో నుంచి ప్రసారమవుతున్న ప్రత్యక్ష చర్చావేదికలో, రాజధాని అమరావతిని, ఆ ప్రాంత మహిళల్ని తూలనాడటం నేరం కాదా? అని నిలదీశారు. చేసింది తప్పని తెలిసీ, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ చట్టప్రకారం ప్రజాఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వంపై నిందలేయడం, వ్యవస్థలదే తప్పు అనడం వారి విపరీత పోకడలకు పరాకాష్ట. చేసిన తప్పు ఒప్పుకోలేని,.. జరిగిన దానికి క్షమాపణ కోరలేని స్థితిలో ఉండి, ప్రజల ఆకాంక్షల ప్రకారం నడుచుకునే వ్యవస్థలపై ఎదురుదాడి చేయడం సదరు పేటీఎమ్ పనిమంతులకే చెల్లింది. తన నోటిదురుసుతనం, వెకిలి చేష్టలతో చివరకు జైలుగోడల మధ్యకు చేరే వరకు పరిస్థితి తెచ్చుకున్నందుకు కొమ్మినేని శ్రీనివాసరావు సిగ్గుపడాలి. వారు చేసిన తప్పుకు సరైన శిక్ష పడాలి. అప్పుడే భవిష్యత్‌లో చర్చావేదికలు... టీవీ షోల పేరుతో.. ఇతర కార్యక్రమాల ముసుగులో మరే సోకాల్డ్ జర్నలిస్ట్‌లు అభ్యంతరకర, ఆక్షేపణీయ చర్యలకు పాల్పడకుండా ఉంటారు.

# 'కొమ్మినేని' వ్యాఖ్యలు అత్యంత బాధాకరం : వీరంకి గురుమూర్తి



విజయవాడ (చైతన్యరథం): అమరావతి మహిళలను కించపరుస్తూ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, దారుణమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. సాక్షి టీవీలో చర్చ సందర్భంగా అమరావతిపై అసభ్యంగా కొమ్మినేని శ్రీనివాసరావు అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యల పై వీరంకి గురుమూర్తి సోమవారం తీవ్రంగా స్పందించారు. అమరావతిని టార్గెట్ చేసి ఇలాంటి వ్యాఖ్యలు చేశారంటూ మండిపడ్డారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు సీఎం చంద్రబాబు పిలుపుతో ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. రాష్ట్రంతోపాటు మన బిడ్డల విష్యత్తు కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమన్నారు. రాజధానికి 33వేల ఎకరాల భూమి కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్.. వైకాపా అధికారంలోకి వచ్చాక అమరావతిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రాజధానికి తమ విలువైన భూములు త్యాగం చేసిన రైతుల కుటుంబాలను, మహిళలను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమని 'సాక్షి డిబేట్లో జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలకు వంతపాడిన కొమ్మినేని శ్రీనివాస్ ఖచ్చితంగా శిక్షార్హుడేనని, మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన సాక్షి ఛానల్, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలు సిగ్గుతో తలదించుకునేలా సాక్షి మీడియాలో వార్తలు ప్రసారం చేస్తున్నారని, ఇంత జరిగినా జగన్, భారతిరెడ్డి కనీసం క్షమాపణ చెప్పకపోవడం దారుణమని, జగన్, భారతిరెడ్డి దీనికి బాధ్యత వహించాలని, లేకుంటే ప్రజలు వీరిద్దరిని క్షమించరని హెచ్చరించారు. ఈ ఘటనలో బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని గురుమూర్తి డిమాండ్ చేశారు.

# కాలువల మరమత్తు పనులు సత్వరమే పూర్తి చేయాలి



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన కాలవల మరమత్తు పనులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు అధికారులు ఆదేశించారు. సోమవారం ఉదయం గన్నవరం మండలం బుధవారం గ్రామ సమీపంలోని ఏలూరు కాలువ, ఉంగటూరు బ్రాంచ్ కెనాల్ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును నీటి సంఘాల అధ్యక్షులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండగా కాలవల్లో పూడిక తీత, మరమ్మతు పనులు పూర్తి కాక పోవటంతో పంట కాలువలకు సాగునీరు విడుదల చేయలేదన్నారు. కాలువల పనులు వేగవంతంగా పూర్తి చేసి సాగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని, నీటి సంఘాలు అధ్యక్షులు, డీసీ చైర్మన్లు మరమ్మతు పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని యార్లగడ్డ సూచించారు.

# విశ్లేషణల పేరుతో మహిళలను కించపరచడం హేయమైన చర్య

**●అభివృద్ధిపై విషం చిమ్ముతున్న వైసీపీ కాలనాగులను కట్టడి చేయాలి : ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): అమరావతి రాజధాని పట్ల, రాజధాని ప్రాంతంలో ఉన్న మహిళల పట్ల సమాజం సిగ్గుపడే రీతిలో మహిళలను కించపరుస్తూ మాట్లాడటం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. గత ఐదేళ్ల నీచమైన, అసమర్ధ పాలన నుంచి రాష్ట్రం విముక్తి పొంది నేడు అభివృద్ధి, శాంతి దిశగా రాష్ట్రం శరవేగంగా పరుగులు పెడుతుందని అన్నారు.సోమవారం ఆయన అర్బన్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి,ప్రశాంతం అనే పదాలు నచ్చని వైసిపి ముఠా, విషప్రచారాలు చేస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో చంప దెబ్బ కొట్టిన వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. అవినీతి, అక్రమార్జనతో పవిత్రమైన మీడియా రంగంలో కలుపు మొక్కలా సాక్షి మీడియా ఆవిర్భవించి, అబద్ధాలే పరమావధిగా నీఛపు రాతలు రాస్తుందని మండిపడ్డారు. తప్పుడు కథనాలు, అబద్ధపు ప్రచారాలను ప్రజల్లోకి పంపడమే సాక్షి ధ్యేయంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతుందన్నారు.వైసిపి కరపత్రం సాక్షి జర్నలిజం పేరుతో దారుణమైన అసత్యాలు ప్రచారం చేస్తుందన్నారు. తన సొంత మీడియా ఛానల్ ద్వారా జరిగిన ఈ దారుణాని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికి ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం దారుణమన్నారు. గత విధ్వంస పాలనపై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకొని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశపూర్వకంగా నీచాతి నీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్ని అవమానించడం అని అన్నారు.

# ఒంగోలులో ఘనంగా యోగాంధ్ర ర్యాలీ

ఒంగోలు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మినీ స్టేడియం వరకు చేపట్టిన యోగా అవగాహన ర్యాలీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ తమిమీ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ఓబులేష్ నగర్ కమిషనర్ వెంకటేశ్వరావు జిల్లాలోని వివిధ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# సీఎం దార్శనికతతో సమగ్రాభివృద్ధి

**- పేదరిక నిర్మూలనకు పక్కా ప్రణాళిక , 10 సూత్రాల అమలుతో స్వర్ణాంధ్ర 2047 సాకారం**

**సీఎం చంద్రబాబుతో వర్చువల్ కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**

కోవూరు, (చైతన్యరథం): పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, అందులో భాగంగా స్వర్ణాంధ్ర 2047ను అమలు చేయనున్నారని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం స్వర్ణాంధ్ర-2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలను సోమవారం అమరావతి సచివాలయం నుంచి సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాలెంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో విజన్ 2020 ను ఏవిధంగా అమలు చేశారో అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047ను అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. 10 సూత్రాల ద్వారా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.



పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. ఈ క్రతువులో ఎంపీలు, ఎమ్మెల్యేలను అందరినీ భాగస్వాములను చేస్తున్నారన్నారు. ఐదుగురు బృందంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. సచివాలయం దగ్గరే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరికేలా చేయనున్నారన్నారు. ఆయా నియోజకవర్గాల ప్రజల అవసరాల మేరకు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయనున్నామన్నారు. అందరూ కలిసి ఐకమత్యంగా ఈ విజన్‌ను ముందుకు తీసుకువెళతామన్నారు. సీఎం చంద్రబాబు గారి కలలను సాకారం చేసేలా ప్రయత్నిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తో పాటు ఐదు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**అమరావతిలో మాలేపాటితో డాక్టర్ జెడ్ శివప్రసాద్‌భేటీ**

# స్వర్ణాంధ్రను సందర్శించాలి

**టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పిలుపు, అభివృద్ధి ప్రణాళికను వివరించిన నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, (చైతన్యరథం): స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా దర్శి నియోజకవర్గం అభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికను వివరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్వర్ణాంధ్ర సాధన 2047 విజనరీగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీతో పాటు నియోజకవర్గంలోని అధికారులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడాది కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలోని సమస్యలను సంబంధిత కలెక్టర్లకు అందజేయాలని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రతి నియోజకవర్గం ఒక విజనరీతో ముందుకు వెళ్లాలన్నారు. పేదలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పామని మరో రెండు, మూడు రోజుల్లోనే తల్లికి వందనం పథకం అమలు చేస్తామని అన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని, ఆగష్టు-15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. దీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నామని సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకెళుతున్నామన్నారు. విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం పొలిటికల్ గవర్నెన్స్‌లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జాన్సన్, దర్శి మండల అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీవో శ్రవణ్ కుమార్, కురిచేడు మండల ఎమ్మార్వో దర్శి డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్, వ్యవసాయ శాఖ అధికారులు, హౌసింగ్ డిపార్ట్మెంట్, ఎన్నార్ఈజీఎస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు అన్ని ఇతర శాఖల అధికారులు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్న, నీటిసంగం డీసీ ఎలుగొండా రెడ్డి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# పీ4 విధానంతో పేదరిక నిర్మూలన

**- సీఎం ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు**

**- విజన్ యాక్షన్ ప్లాన్ తో సమగ్రాభివృద్ధి**

నెల్లూరు, (చైతన్యరథం): ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా మోడల్ పి-4 అని, ఈ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి బాటలు వేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలను సోమవారం అమరావతి సచివాలయం నుంచి సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్ నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్, డీఆర్వో ఉదయభాస్కర్‌రావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రఘురామయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా అమలుచేస్తున్న స్వర్ణాంధ్ర%2047 విజన్ యాక్షన్ ప్లాన్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. సరికొత్త ఆలోచనలతో ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో ఒక కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యాలయంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలు కోసం ఎమ్మెల్యేతో పాటు 9మంది సభ్యులను నియమిస్తున్నట్లు చెప్పారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యేలు మనసుపెట్టి పనిచేస్తే మంచి పేరుతో పాటు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 10సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలుచేసి పేదరికాన్ని పారదోలడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం అన్ని నియోజకవర్గాల్లో యాక్షన్ ప్లాన్‌ను రూపొందించినట్లు చెప్పారు. మన జిల్లాలో ఆక్వారంగం బాగుందని, ఈ రంగం అభివృద్ధికి పి-4 విధానాన్ని జోడించి అభివృద్ధి చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ దిశగా అడుగులు వేయాలన్నదే స్వర్ణాంధ్ర విజన్‌ప్లాన్ ప్రధాన ఉద్దేశంగా ఎంపీ చెప్పారు. తద్వారా రాష్ట్ర జిడిపి బాగా పెరిగి అన్నిరకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సమాజంలోని ఉన్నతవర్గాల వారు పేదలకు చేయూతనిచ్చి వారికి అండగా నిలిచే గొప్ప కార్యక్రమం పి-4 అని ఎంపీ కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎంపీ పిలుపునిచ్చారు.






# ప్రణాళికాబద్ధంగా పాతకాలువలను పునరుద్ధరించాలి

**ధర్మవరం సుబ్బారావు వినతి**

నెల్లూరు, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు కోరారు. ప్రజలు ఇబ్బంది పడకుండా టౌన్ ప్లానింగ్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ ఓవై నందన్‌కు వినతి పత్రం అందజేశారు. 47వ డివిజన్‌లో డీసిల్టేషన్‌స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పూడికతీత పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని ఈ సందర్భంగా తెలియజేశారు. గత వైసీపీ పాలనలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఇళ్ల చుట్టూ పరిసర ప్రాంతాలలో కాలువలు అన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, రోడ్లు కూడా అస్తవ్యస్తంగా మారేయని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ నెల్లూరు సిటీ మీద సరైన పర్యవేక్షణ లేక కాలవల పైన మ్యాన్ వాల్ లేకుండా పూర్తిగా స్లాబ్ వేస్తున్నారు. పూడిక తీయాలంటే పగులగొట్టి మళ్లీ ప్రజలకు ఇబ్బందికరంగా మారి కొత్త కాలువలు కట్టే పరిస్థితి వస్తుందన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, బూత్ ఇన్చార్జులు మదనం బేటి మునిశేఖర్ , కంచి కృష్ణ, కలవకుంట సుధాకర్, కంచి కిరణ్, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి నారాయణ తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే నెల్లూరు సిటీని వేగవంతంగా అభివృద్ధి చేయడం వల్ల ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్కులు, ఏసీ బస్సు షెల్టర్లు , అన్నా క్యాంటీన్లు , రోడ్డు ప్యాచ్ వర్కు, భగత్ సింగ్ కాలనీలో 1400 శాశ్వత పట్టాలు ఇప్పించడం , అలాగే దోమలు లేని నగరంగా నెల్లూరు సిటీని అభివృద్ధి చెందేలా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతోపాటు నెల్లూరు సిటీ అనేక అభివృద్ధి కార్యక్రమాలతో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో వేగవంతంగా స్మార్ట్ సిటీ దిశగా ముందుకు దూసుకుపోతుందన్నారు. మురికి నీళ్లు ప్రవహించే సైడ్ కాలువలు పాత బడ్డవి కొన్ని పాడైపోయాయన్నారు. కొన్ని ప్రదేశాలలో కాలువ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎక్కడా కాలువలు పాడైపోయినాయో.. పూర్తిగా పర్యవేక్షించి పునరుద్ధరించవలసిందిగా కమిషనర్‌కు సూచించారు. రాకపోకలు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



# పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందడుగు

**- మడకశిర నేతలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు**

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవసరమైన విధంగా ప్రయత్నిస్తున్నామని, దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా సహకరించాలని స్థానిక శాసనసభ్యులు, టీడీపీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు అన్నారు. మడకశిరలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాసమూర్తి,లతో కలిసి నియోజకవర్గ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. పార్టీ అంతర్గత విషయాలపై



ఎమ్మెల్యే చర్చించారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో నాయకులు చర్చించారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడడంలో నాయకులు ముఖ్యమైన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా నాయకులు అండగా నిలవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మడకశిర నాయకులు పనిచేయాలని, ప్రజల ఆదరణ పొందాలని కోరారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తెచ్చి, పరిష్కరించేందుకు నాయకులు ముందుండాలని తెలిపారు. పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టే కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. జూన్ 12కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికాబోతుందని పార్టీ నేతలకు ఎమ్మెల్యే గుర్తు చేశారు. రానున్న నాలుగేళ్లు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని, టీడీపీ అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంక్షించారు.




అనంతపురం సాక్షి కార్యాలయం వద్ద కూటమి శ్రేణుల ఆందోళన

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండండి

**మడకశిర మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ**

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు**

మడకశిర, (చైతన్యరథం): మడకశిర మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయాలని, ప్రజలకు అత్యుత్తమ సేవలందించాలని స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కాంక్షించారు. మడకశిరలో సోమవారం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బి.ఎస్.గురుమూర్తి, వైస్ ఛైర్మన్ శ్రీదేవి మనోహర్, డైరెక్టర్లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై పాలకమండలి కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశంపార్టీలో 40ఏళ్లుగా కష్టపడుతున్న గురుమూర్తికి పార్టీ అధిష్ఠానం సరైన గుర్తింపును ఇచ్చిందన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం కష్టపడిన ప్రతి ఒక్కరినీ పార్టీ సరైన గుర్తింపునిచ్చి గౌరవిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు, ప్రజలకు మడకశిర మార్కెట్ కమిటీ అన్నివిధాల సహాయ సహకారాలు అందించి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా బీఎస్ గురుమూర్తి మాట్లాడుతూ పార్టీలో 40ఏళ్ల తన ప్రస్థానంలో సహాయ సహకారాలు అందిస్తూ నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కూటమి పాలనలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. మడకశిర మార్కెట్ కమిటీ తరపున రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలబడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వివిధ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# ఎన్డీయే కూటమి పాలనలో ప్రగతిపథంలో గిద్దలూరు

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు, (చైతన్యరథం): అర్ధవీడు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ప్రాంగణంలో కోటి యాభై తొమ్మిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న అప్గ్రేడ్ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని భూమిపూజ చేశారు. అనంతరం




శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు, గ్రామ నాయకులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో అభివృద్ధి అన్నీ రంగాల్లో పరుగు పెడుతుందని, విద్యారంగంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ నరసయ్య, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, మండల అధికారులు, పాఠశాల సిబ్బంది, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతిభామూర్తులకు షైనింగ్ స్టార్స్ - 2025 అవార్డు

**అందజేసిన ఎమ్మెల్యే సింధూర వెల్లడి**

కొత్తచెరువు, చైతన్యరథం): మైలేపల్లి శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో జిల్లా విద్యాశాఖ సమగ్రశిక్ష ఆధ్వర్యంలోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 – 2025 విద్య సంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలోఅత్యధిక మార్కులు సాధించిన జిల్లాకు చెందిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ – 2025 అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, విద్యా శాఖ అధికారులు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.




# తన్మయి కుటుంబానికి న్యాయం చేస్తా

**తెలుగు మహిళల ద్వారా రూ. లక్ష సాయం అందజేత**

**జిల్లా ఎస్పీతో పాటు బాధిత కుటుంబంతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం, (చైతన్యరథం): నగరంలో కీచకులు చేతుల్లో దారుణ హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్థిక సాయం చేశారు. ఈ దారుణ సంఘటన తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. దర్యాప్తు వేగవంతం చేసి నిందితుల్ని కఠినంగా శిక్షించేలా చూడాలని కోరారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ వద్దని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా విభాగం నాయకులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తన్మయి ఇంటికి వెళ్లారు. అక్కడ వారి కుటుంబాన్ని పరామర్శించారు. దగ్గుపాటి కూడా తన్మయి తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడారు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఖచ్చితంగా ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. మీకు న్యాయం చేసే విధంగా నిందితులను కఠినంగా శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే మహిళా నేతల ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నేతలు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థినిని ఇంత దారుణంగా చంపడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం అందజేఋసై/ సమాజంలో జరుగుతున్న ఇలాంటి సంఘటనల నేపథ్యంలో విద్యార్థినుల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం కూడా వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయరాం నాయుడు, సర్పంచ్ ఉదయ్, టీడీపీ యువనాయకులు సుందర్, బోయపాటి అశోక్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, తెలుగు మహిళలు మహేశ్వరి, కంఠాదేవి, ఫరీదా, వరాలమ్మ, అలివేలమ్మ, అయేషా, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడు

**రేణిగుంటలో టీడీపీ నేతల ఘాటైన విమర్శలు**

తిరుపతి, (చైతన్యరథం): రేణిగుంటలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ ఛైర్మన్, టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. సాక్షి ఛానల్ నిర్వహించిన డిబేట్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడాన్ని, అలాగే మహిళలను అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. సాక్షి ప్రింటింగ్ ప్రెస్ ఎదుట టీడీపీ నాయకులు, మహిళా సంఘాలు నిరసన తెలిపారు. సాక్షి ఛానల్‌ను మూసివేయాలని,



బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం. సుగుణమ్మ మాట్లాడుతూ, "జగన్ రెడ్డి చేతిలో అమరావతి నాశనం అయిందన్నారు. ఇప్పుడు ఆ ద్వేషంతోనే మహిళలను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ, "అమరావతిపై ద్వేషంతో సాక్షి ఛానల్ ద్వారా దుష్ప్రచారం సాగుతోందన్నారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్ర మహిళలంతా ఖండిస్తున్నారన్నారు. జగన్ రెడ్డి కూటమి హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక దిగజారుడు ప్రచారాలకు దిగుతున్నారు" అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ శ్రీధర్ వర్మ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివ, కోదూరు బాలసుబ్రమణ్యం, మన్యం శ్రీనివాసులు, వట్టిగుంట శంకర్ నారాయణ, బిజికె కృష్ణ యాదవ్, అనిత, భారతి, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో స్వావలంబన దిశగా భారత్

## - కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశంసలు



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో మనదేశం స్వావలంబన వైపు వేగంగా పరుగులు తీస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టి సోమవారానికి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఆయన పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనను.. ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకితభావంతో కూడిన 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. దేశ ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి.. భారత్‌ను ప్రతి రంగంలోనూ నంబర్ వన్‌గా మార్చేందుకు ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది. బలమైన నాయకత్వం, దృఢమైన సంకల్పం, ప్రజాసేవ పట్ల తపన ఉంటే.. సుస్థిర పాలనను అందించొచ్చని మోదీ ప్రభుత్వం నిరూపించిందని అమిత్ షా కొనియాడారు.

2014లో మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టేనాటికి కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో విధానపరమైన లోపాలు ఉన్నాయని అమిత్ షా గుర్తుచేశారు. కుంభకోణాలు తారాస్థాయికి చేరాయని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని అప్పటి యూపీఏ సర్కారును విమర్శించారు. అస్తవ్యస్తమైన వ్యవస్థలను మోదీ సర్కారు గాడిలో పెట్టిందని అన్నారు. 11 ఏళ్ల ఆయన పాలనలో దేశాభివృద్ధి వేగంగా పయనిస్తోందని అన్నారు. రైతులు, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. బుజ్జగింపు రాజకీయాలకు బదులు.. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. జాతీయ భద్రతా విధానంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నామని, జమ్ముకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు. నక్సలిజం చివరి దశలో ఉందన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వదిలిపెట్టేదే లేదని 'ఆపరేషన్ సిందూర్ తో మోదీ సర్కారు స్పష్టమైన హెచ్చరికలు చేసిన విషయాన్ని అమిత్ షా ప్రస్తావించారు.

# ఈఐడీ పేల్చిన మావోయిస్టులు

## అదనపు ఎస్పీ మృతి - డీఎస్పీ సహా పలువురు పోలీసులకు గాయాలు

చర్ల: ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. దోండ్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేసిన ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు. సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి.



జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దగ్ధం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్ రావు, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఆకాశ్ రావు మృతికి సంతాపం తెలిపారు. ఆయన పోరాట యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాదకరమన్నారు.

### హిడ్మా సొంత గ్రామంలో ఇన్ఫార్మర్ పేరిట హత్య

మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్య శనివారం రాత్రి హత్యకు గురయ్యారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది.

# కంటైనర్ షిప్‌లో భారీ పేలుడు



ముంబై: సింగపూర్ పతాకంతో ప్రయాణిస్తున్న ఓ కంటైనర్ షిప్‌లో సోమవారం ఉదయం భారీ పేలుడు చోటు చేసుకొంది. ఈ విషయాన్ని రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. ఉదయం 10.30 సమయంలో ఎంవీ వాన్ హై 503 కేరళ తీరానికి సమీపంలోకి చేరుకొన్న సమయంలో దాని లోపల పేలుడు సంభవించింది. వెంటనే అప్రమత్తమైన నౌకాదళం యుద్ధనౌక ఐఎన్ఎస్ సూరత్‌ను అత్యవసర సహాయం కోసం సదరు నౌక వద్దకు తరలించింది. దీంతోపాటు నేవల్ స్టేషన్ ఐఎన్ఎస్ గరుడ్ నుంచి డోర్నియర్ విమానంతో ఆ ప్రదేశంలో సహాయక చర్యలు చేపట్టింది.

దాదాపు 270 మీటర్ల పొడవు, 12.5 మీటర్ల పొడవున్న ఈ నౌక జూన్7న శ్రీలంకలోని కొలంబో తీరం నుంచి బయల్దేరింది. ఇది జూన్ 10వ తేదీ నాటికి ముంబయికి చేరుకోవాల్సి ఉంది.

ఇటీవల లైబీరియాకు చెందిన ఎంఎస్సీ ఎల్సా-3 నౌక కూడా కేరళ సముద్ర తీరానికి 38 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ నౌక తొలుత ఓ వైపునకు ఒరిగిపోయింది. దీంతో అందులోని కొన్ని కంటైనర్లు సముద్రంలో పడిపోయాయి. కంటైనర్ నౌక సముద్రంలో మునగడాన్ని గమనించిన ఇండియన్ కోస్ట్ గార్డ్ వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టింది. అందులో ఉన్న మొత్తం 24 మంది సిబ్బందిని సురక్షితంగా తీరానికి చేర్చారు. నాడు దీనిలో చమురు, పర్నేస్ ఆయిల్ తోపాటు కాల్షియం కార్బైడ్ వంటి ప్రమాదకర రసాయనాలు ఉన్నాయి.

# భారత్‌తో కలిసి పనిచేసేందుకు జీఈ సంస్థ ఆసక్తి

న్యూఢిల్లీ: భారత్ చేపట్టిన ఐదోతరం యుద్ధ విమానాల ప్రాజెక్టు కోసం ఇంజిన్లను తయారుచేసేందుకు తమ సంస్థ ఆసక్తిగా ఉన్నట్లు అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో లారీ కల్ప్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో పాటు అమ్కా (అడ్వాన్డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్)కు ఇంజిన్లు అందించే కాంట్రాక్టు కోసం పోటీపడతామని పేర్కొన్నారు. పౌర, మిలిటరీ వైమానిక రంగ కార్యకలాపాల్లో భాంత్‌ను ఓ ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తున్నట్లు తెలిపారు.

ఇప్పటికే తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ కోసం ఎఫ్-404 ఇంజిన్ల కోసం కలిసి పనిచేస్తున్నామని, వాటి సరఫరాను వేగవంతం చేస్తామని జీఈ సంస్థ చెప్పింది. వాస్తవానికి వీటి సరఫరాల్లో ఇప్పటికే చాలా జాప్యం నెలకొంది. భారత్ మొత్తం 99 ఇంజిన్లు ఆర్డర్ పెట్టగా.. మార్చి నాటికి కేవలం ఒకటి మాత్రమే అందించింది. అనుకున్న దానికంటే రెండేళ్లు జాప్యం జరిగింది. దీనిపై జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో లారీ కల్ప్ మాట్లాడుతూ "విడిభాగాల సరఫరాలను పెంచేందుకు మా సప్లయర్స్ కలిసి పనిచేస్తున్నాం. ఈ ఏడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే.. ఏప్రిల్-మే నెలల్లో పురోగతి సాధించామని ఓ ఆంగ్లపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. భారత్‌లో తమకు అనుకూల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాణిజ్య విమానాల నిర్వహణ, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

వాస్తవానికి తేజస్ ఎంకే-1ఏ ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యంపై ఇప్పటికే పలుమార్లు ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్పాదక శక్తికి ఉన్న పరిమితుల వల్ల వైమానిక దళ, వాణిజ్య విమానాల డెలివరీల్లో జాప్యం చోటుచేసుకొంటోంది.

ప్రస్తుతం జీఈ సంస్థ భారత్‌కు చెందిన విమానాల్లో 1,400 ఇంజిన్లను వాడుతోంది. వీటిల్లో చిన్న, పెద్ద విమానాలు ఉన్నాయి. భవిష్యత్తులో వీటి సంఖ్య 2,500కు చేరవచ్చు.

# రైలు నుంచి జారిపడి ఐదుగురు మృతి

ముంబై: నగరంలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. లోకల్ ట్రైన్ నుంచి జారి పడి ఐదుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం ఉదయం ఓ లోకల్ ట్రైన్ ముంబై 'ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్' నుంచి థానేలోని కసరా ఏరియాకు బయలు దేరింది. ప్రయాణికులతో ఆ రైలు కిక్కిరిసిపోయింది. బస్సు డోరు దగ్గర వేలాడినట్లు.. కొంతమంది ప్రయాణికులు రైలు డోరు దగ్గర వేలాడుతూ ప్రయాణం చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రయాణికుల అధిక రద్దీ కారణంగా తోపులాట జరిగింది. దీంతో డోరు దగ్గర ఉన్న 10 నుంచి 12 మంది ప్రయాణికులు కింద పడిపోయారు. వారిలో ఐదుగురు అక్కడికక్కడే చనిపోయారు. మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే, ప్రమాదం జరగడానికి గల అసలు కారణం ఏంటో తెలియరాలేదు. తోపులాట కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# అశ్లీల చిత్రాల్లో నటించాలంటూ యువతికి చిత్రహింసలు

కోల్‌కతా: అశ్లీల చిత్రాల్లో నటించడానికి ఒప్పుకోకపోవడంతో ఓ యువతిని ఇంట్లో బంధించి 6 నెలల పాటు చిత్రహింసలకు గురిచేసిన ఘటన పశ్చిమ బెంగాల్లో చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన తల్లీ కుమారులు శ్వేతాఖాన్, ఆర్యన్‌ఖాన్ ఓ యువతికి ఉద్యోగం పేరిట వల వేశారు. అనంతరం అశ్లీల చిత్రాల్లో నటించాలని, బార్ డ్యాన్సర్‌గా పని చేయాలని బలవంతం చేయగా అందుకు ఆమె ఒప్పుకోకపోవడంతో 6 నెలలుగా ఓ ఫ్లాట్‌లో బంధించి చిత్రహింసలకు గురిచేశారు. బాధితురాలు వారి నుంచి తప్పించుకొని పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఆమె ప్రాణాపాయ స్థితిలో ఉంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లీ కుమారులు శ్వేతాఖాన్, ఆర్యన్‌ఖాన్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ముసుగులో అశ్లీల వీడియోల రాకెట్‌ను, దానికి సంబంధించిన ఫిల్మ్ ప్రొడక్షన్ హౌస్‌ను నడుపుతున్నారు. ఇందులో భాగంగానే ఎక్కువ జీతం ఆశ చూపి నిరుద్యోగ యువతులను ఉద్యోగం పేరుతో నమ్మించేవారు. అనంతరం అశ్లీల చిత్రాల్లో నటించాలని వారిని బలవంతం చేసేవారు. 6 నెలల క్రితం 24 ఉత్తర పరగణాల జిల్లాకు చెందిన ఓ యువతి ఉద్యోగం కోసం ఫేస్‌బుక్‌లో ఆర్యన్‌ను సంప్రదించింది. హౌరాలోని తమ నివాసానికి వస్తే ఉద్యోగం ఇప్పిస్తామని అతడు నమ్మబలకడంతో ఉద్యోగం గురించి చర్చించడానికి ఆమె వారి ఇంటికి వెళ్లింది.

ఆర్యన్ అతడి తల్లి శ్వేతతో కలిసి ఆ యువతిని బార్ డాన్సర్ వృత్తిలోకి దించడానికి ప్రయత్నించారు. అశ్లీల చిత్రాల్లో నటించాలని బెదిరించారు. అందుకు ఆమె ఒప్పుకోకపోవడంతో ఆమెపై దాడి చేశారు. అనంతరం ఆమె మొబైల్ లాక్కొని, ఓ ఫ్లాట్లో బంధించారు. ఆరు నెలల పాటు తనను ఇనుపరాడ్డుతో తీవ్రంగా కొడుతూ, హింసించేవారని.. నాలుగు రోజులకు ఒకసారి భోజనం పెట్టేవారని బాధితురాలు పోలీసులకు తెలిపింది. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు పరారీలో ఉన్నారని.. వారి ఆచూకీ కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. వారు సెక్స్ రాకెట్ కూడా నడుపుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామన్నారు.

# మంత్రికే లంచం: ఉపాధ్యాయుడి అరెస్ట్

జైపూర్: మంత్రికే లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాజస్థాన్ విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్ తన నివాసానికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పాఠ్యాంశాల కమిటీలో తనకు చోటు కల్పించాలని కోరుతూ చంద్రకాంత్ వైష్ణవ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూడా లిఖితపూర్వక అభ్యర్థనతో అక్కడికి వచ్చారు. అయితే మంత్రికి అభ్యర్థన పత్రాన్ని ఇస్తున్న సమయంలో ఓ స్వీట్ డబ్బాతో పాటు రూ.5 వేలు ఉన్న కవరును అందజేశాడు.

కవరులో డబ్బు ఉన్నట్లు గమనించిన మంత్రి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకొని, విచారిస్తున్నారు. అతడు ప్రస్తుతం బన్స్‌వారా జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో గ్రేడ్-3 ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ తనకు అర్జీలు ఇస్తున్న విధంగానే ఉపాధ్యాయుడు కూడా వినతి పత్రం ఇచ్చాడని తాను భావించానని మంత్రి పేర్కొన్నారు. అనంతరం అందులో డబ్బు ఉన్నట్లు తన సిబ్బంది గుర్తించడంతో అతడిని అక్కడే ఉండమని చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేశానని అన్నారు.

# విరుచుకుపడిన రష్యా

**- ఉక్రెయిన్‌పై 479 డ్రోన్లతో దాడులు**



తమ వాయు సేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులు చేసిన నాటినుంచి రష్యా మరింత కఠినంగా స్పందిస్తోంది. తాజాగా ఈ మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా.. 479 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడింది. ఈ విషయాన్ని కీవ్ వాయుసేన ధ్రువీకరించింది. దీంతోపాటు 20 క్షిపణలను కూడా తమ దేశంపై ప్రయోగించినట్లు పేర్కొంది. మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లో ప్రదేశాలను ఇవి లక్ష్యంగా చేసుకొన్నట్టు వెల్లడించింది. మాస్కో ప్రయోగించిన వాటిల్లో 277 డ్రోన్లు, 19 క్షిపణులను మార్గం మధ్యలోనే తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మొత్తంలో కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే లక్ష్యాలను తాకినట్టు వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై.. తెల్లవారే వరకు కొనసాగుతాయి. చీకట్లో చాలావరకు యూఏవీలను గుర్తించడం కష్టం కావడంతో.. ఈ వ్యూహాన్ని అనుసరిస్తోంది. ఇటీవల మాస్కో పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకొంటున్నట్లు విమర్శలున్నాయి. ఇప్పటి వరకు రష్యా దాడుల్లో 12,000 మంది ఉక్రెయిన్ వాసులు ప్రాణాలు కోల్పోయినట్టు ఐరాస గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు రష్యా మాత్రం తాము కేవలం సైనిక స్థావరాలనే లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతోంది.

**రష్యా నేవీ సరికొత్త వ్యూహం..**

రష్యా నౌకాదళం కోసం సరికొత్త వ్యూహాన్ని ఆ దేశాధ్యక్షుడు పుతిన్ ఆమోదించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ దళంగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యమని క్రెమ్లిన్ ప్రతినిధి నికోలాయ్ పత్రుషేవ్ వెల్లడించారు. ఈ ప్లాన్ గురించి మరే వివరాలను ఆయన వెల్లడించలేదు. చైనా, అమెరికా తర్వాత మూడో అతిపెద్ద నేవీ రష్యా వద్దే ఉంది. కానీ, ఇటీవల ఉక్రెయిన్‌తో చేస్తున్న యుద్ధంలో దానికి తీవ్రస్థాయిలో ఎదురు దెబ్బలు తగిలాయి. ప్రస్తుతం మాస్కో వద్ద 79 జలాంతర్గాములున్నాయి. వీటిల్లో 14 అణుశక్తితో పనిచేస్తాయి. ఇక 222 యుద్ధ నౌకలు కూడా ఆ దేశ అమ్ముల పొదిలో ఉన్నాయి.

తాజాగా పుతిన్ ఆమోదించిన వ్యూహం ప్రకారం 2050 నాటికి రష్యా నౌకాదళాన్ని శక్తిమంతంగా తీర్చి దిద్దాల్సి ఉంటుంది. ఇక మరోవైపు చైనా నౌకాదళం వేగంగా ఎదుగుతోందని అమెరికా రక్షణశాఖ నివేదిక పేర్కొంది. 2030 నాటికి దాని వద్ద 460 నౌకలు ఉంటాయని పేర్కొంది.

# మండుతున్న లాస్ ఏంజెలెస్

**- ఆందోళనలు, దాడులతో రణరంగ వాతావరణం**



అమెరికాలోని అందాల నగరం లాస్‌ఏంజెలెస్ వలసదారుల ఆందోళనలు.. దాడులతో రణరంగంలా మారింది. సిటీలోని వాణిజ్య ప్రాంతమైన డౌన్‌టౌన్‌వద్ద ఎవరూ గుమికూడవద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ భద్రతా దళాలు ఆందోళనకారులను చెదరగొట్టే క్రమంలో ఓ రిపోర్టర్‌కు రబ్బరు తూటా తగిలింది. ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) విభాగానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న 2,000 మంది ఆందోళనకారులు డౌన్‌టౌన్‌లోని పధాన హైవేను తమ అధీనంలోకి తీసుకొన్నారు. ఇక్కడ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లకు నిప్పుపెట్టారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో 101 ఫ్రీవేను ఆందోళనకారులు అడ్డుకొన్నారు. దీంతో అధికారులు ఆ మార్గాన్ని మూసేశారు. ఆందోళనకారులు పోలీసులపై రకరకాల వస్తువులు విసిరి దాడికి యత్నించారు. చాలా పోలీసు వాహనాలు తగలపెట్టారు. పసిఫిక్ సముద్రం పక్క నుంచి ఈ మార్గం దాదాపు 1500 మైళ్లు ప్రయాణిస్తుంది.

**ట్రంప్ చర్యలకు మస్క్ మద్దతు..!**

గత కొన్నాళ్లుగా ట్రంప్ నకు బద్ధవిరోధిలా ప్రవర్తిస్తున్న మస్క్.. తాజాగా లాస్ ఏంజెలెస్ నేషనల్ గార్డ్లను రంగంలోకి దింపాలనే ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించడం విశేషం. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టాడు. కాలిఫోర్నియా గవర్నర్, లాస్ ఏంజెలెస్ మేయర్లు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ట్రంప్ చేసిన పోస్టు స్క్రీన్ షాట్‌ను షేర్ చేశాడు. దీంతోపాటు జేడీ వాన్స్ పోస్టులను కూడా రీపోస్టు చేశాడు.

**మాస్కుల్లో ఉంటే అరెస్టు చేయండి..**

లాస్ ఏంజెలెస్‌లో మాస్కుల్లో ఉన్న ఆందోళనకారులను అరెస్టు చేయాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం జరిగిన ఆందోళనల్లో మాస్కుల వినియోగాన్ని ఆయన నిషేధించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లాస్ ఏంజెలెస్ స్థానిక నాయకత్వం మధ్య ఘర్షణ కూడా పెరుగుతోంది. తాజాగా ఆ నగర మేయర్ కరెన్ బాస్ మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళనలు జరగాలన్నారు. ఇక ట్రంప్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. "లాస్ ఏంజెలెస్ లోని పరిస్థితిని రెచ్చగొట్టింది. పాలకవర్గమే. పని ప్రాంగణాలు వంటి వాటిపై దాడులు నిర్వహించి తల్లిదండ్రులు, పిల్లలను వేధిస్తే.. సాయుధ బలగాలతో వీధుల్లో కవాతు చేయించి.. మీరు ప్రజల్లో భయం, ఆందోళన సృష్టిస్తున్నారు" అని పేర్కొన్నారు.

ఈ నగరంలో ఆందోళనలను అణిచివేయాలని 2,000 మంది నేషనల్ గార్డులను ట్రంప్ కార్యవర్గం సిద్ధం చేసింది. ఇప్పటికే 300మంది ఆ నగరానికి చేరుకొన్నారు. "ఒకప్పుడు అమెరికాలో గొప్ప నగరమైన లాస్ ఏంజెలెస్‌ను అక్రమ వలసదారులు క్రిమినల్స్ ఆక్రమించుకొన్నారు" అని సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు.

# విమానంమెట్లపై తూలిన ట్రంప్

**సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న నెటిజన్లు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త తడబాటుకు గురయ్యారు. విమానం మెట్లు ఎక్కుతూ తూలిపడ్డారు. ఈ దృశ్యాలను షేర్ చేస్తూ.. నెటిజన్లు అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌ను గుర్తు చేసు న్నారు. అసలేమయ్యిందంటే.. న్యూజెర్సీలోని మోరి స్టౌన్ మున్సిపల్ విమానాశ్రయం నుంచి బయలుదేరే సమయంలో ట్రంప్ విమానం మెట్లు ఎక్కుతూ.. మెట్లపై పొరపాటున తూలిపడ్డారు. అయితే ట్రంప్ తర్వాత అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో సైతం తూలిపడటం గమనార్హం.



ఈ దృశ్యాలను నెటిజన్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. గతంలో బైడెన్ విమానం ఎక్కుతూ తూలిపడటంతో ఆయన విమానం కూడా ఎక్కలేకపోతున్నారని ట్రంప్ ఎగతాళి చేయడాన్ని గుర్తు చేస్తూ వరుస పోస్టులు పెట్టారు. ఇప్పుడు ట్రంప్ స్థానంలో బైడెన్ ఉండి ఉంటే ఇప్పటికే టీవీ ఛానళ్లలో బ్రేకింగ్ న్యూస్ వచ్చేది అంటూ ఓ నెటిజన్ చమత్కరించారు. మరో నెటిజన్ స్పందిస్తూ.. ట్రంప్ మెట్లు కూడా ఎక్కలేకపోతున్నాడు కాబట్టి అధ్యక్ష స్థానానికి అనర్హుడు అని భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. మరో నెటిజన్ స్పందిస్తూ.. "గతంలో బైడెన్ ఇదేవిధంగా తూలిపడినప్పుడు ఆయన వీడియోను రోజులతరబడి పదేపదే ప్రదర్శించిన ట్రంప్ మీడియాలు ఇప్పుడు నిశ్శబ్దంగా ఎందుకున్నాయో" అంటూ రాసుకొచ్చాడు.

2021లో జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఓ కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి వెళ్లేందుకు విమానం వద్దకు వచ్చారు. ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం మెట్లు ఎక్కే క్రమంలో వరుసగా మూడుసార్లు జారిపడ్డారు. 2024లోను ఇదేవిధంగా విమానం ఎక్కుతూ తూలి పడ్డారు. దాంతో బైడెన్‌కు వృద్ధాప్య సమస్యలు తీవ్రమవుతున్నాయని.. జ్ఞాపకశక్తి కూడా క్షీణించిందని అప్పట్లో ట్రంప్ విమర్శలు గుప్పించారు. అటువంటి వ్యక్తి అమెరికాను ఎలా ముందుకు తీసుకెళ్లగలరని ప్రశ్నిస్తూ ఎగతాళి చేశారు.

# మలేసియాలో ఘోర ప్రమాదం


**15మంది విద్యార్థులు దుర్మరణం**



మలేసియాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. ఉత్తర మలేషియాలో యూనివర్సిటీ విద్యార్థులను క్యాంపస్కు తీసుకువెళ్తున్న బస్సు ఓ మినీవ్యాన్ను ఢీకొట్టడంతో 15మంది విద్యార్థులు మరణించగా.. పలువురు గాయాలపాలయ్యారు. అంత ర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర మలేసియాలోని సుల్తాన్ ఇద్రిస్ ఎడ్యుకేషనల్ యూని వర్సిటీ (Sultan Idris Education University)కి చెందిన బస్సు విద్యార్థులతో వెళ్తుండగా..అదుపు తప్పి ముందు వెళ్తున్న మినీ వ్యాన్ను ఢీకొట్టింది. అనంతరం బస్సు బోల్తా పడడంతో 13మంది విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

ఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు 30మందికి పైగా క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఇద్దరు విద్యార్థులు మరణించారు. ప్రస్తుతం ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో అందరూ 21 నుంచి 23 ఏళ్ల మధ్య ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మలేసియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయం చేయాలని ఉన్నత విద్యామంత్రిత్వ శాఖను ఆదేశించారు.

# ఐరోపా ఆస్పత్రికిందే సిన్వర్ మృతదేహం



హమాస్ టాప్ లీడర్ మహమ్మద్ సిన్వర్ మృతదేహం ఖాన్ యూనిస్‌లోని ఐరోపా ఆస్పత్రి కింద ఇజ్రాయెల్ దళాలకు దొరికింది. ఈ విషయాన్ని ఐడీఎఫ్ ప్రకటించింది. ఈ మృతదేహానికి వైద్యపరీక్షలు నిర్వహించి నిర్ధరించినట్లు పేర్కొంది. హమాస్ నాయకుడు యాహ్యా సిన్వర్ తమ్ముడే మహమ్మద్. దక్షిణ గాజాలో జరిగిన ఓ సైనిక ఆపరేషన్లో గతేడాది యాహ్యాను ఇజ్రాయెల్ బలగాలు మట్టుపెట్టాయి. తాజాగా మహమ్మద్ సిన్వర్ మృతదేహంతోపాటు రఫా బ్రిగేడ్ కమాండర్ మహమ్మద్ షబనా, ఖాన్ యూనిస్ బెటాలియన్ కమాండర్ మహది ఖుర్రా మృతదేహాలను కూడా ఇజ్రాయెల్ దళాలు గుర్తించాయి. మిగిలిన వారిని గుర్తించాల్సి ఉందని ఐడీఎఫ్ పేర్కొంది.

**హమాస్ సొరంగం చూడండి..**

ఇజ్రాయెల్ బలగాలు కొందరు విదేశీ రిపోర్టర్లను గాజాలోని ఐరోపా ఆస్పత్రి కింద ఉన్న హమాస్ సొరంగానికి తీసుకెళ్లాయి. అక్కడ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్వహిస్తున్నట్టు వెల్లడించాయి. "సాధారణ పౌరులను హమాస్ కవచాలవలే వాడుకొంటుందన్న దానికి ఇదే పెద్ద ఉదాహరణ. ఆస్పత్రి ఎమర్జెన్సీ రూమ్ కిందే కొన్ని గదులతో కూడిన నిర్మాణాన్ని గుర్తించాము. వాటిల్లోని ఓ గదిలో మహమ్మద్ సిన్వర్ మృతదేహాన్ని గుర్తించాం" అని ఐడీఎఫ్ ప్రతినిధి వెల్లడించారు. ఈ ప్రకటనపై హమాస్ నుంచి ఎటువంటి స్పందన వెలువడలేదు. దాదాపు 8 మీటర్ల లోతైన సొరంగంలో వీరు నక్కినట్టు ఇజ్రాయెల్ దళాలు చెబుతున్నాయి. ఇక్కడ తమ దళాలు దాడి చేసినా.. ఆసుపత్రి మాత్రం సాధారణంగా కొనసాగుతూనే ఉంది. మహమ్మద్ సిన్వర్ గత నెలలో మృతి చెందినా.. ఇజ్రాయెల్ బలగాలు సొరంగంలోకి ప్రవేశించాకే ఆ విషయం నిర్ధరణ అయింది.

హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ సోదరుడే మహ్మద్ సిన్వర్. ఆ సంస్థ మిలిటరీ వింగ్ సారథి డెయిఫ్ మృతి తర్వాత ఆ బాధ్యతలను మహమ్మద్ చేపట్టాడు. తన సోదరుడు యాహ్యా మరణానంతరం హమాస్ టాప్ కమాండర్‌గా ఎదిగాడు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ మెరుపుదాడి సూత్రధారిగా ఉన్న యాహ్యా సిన్వర్ గతేడాది మృతి చెందగా.. తాజాగా ఇతడు కూడా హతమయ్యాడు.



## మనసులో మాట చెప్పిన నయన్

లేడీ సూపర్ స్టార్ నయనతార, కోలీవుడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ ఇద్దరూ గత కొన్నేళ్లుగా ప్రేమించుకుని.. మొత్తానికి పెళ్లితో ఒకటైన సంగతి తెలిసిందే. ఎప్పుడూ సోషల్ మీడియా వేదికగా వీరిద్దరూ ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఉంటారు. కాగా, నేడు వీళ్ల మూడో వివాహ వార్షికోత్సవం సందర్భంగా నయనతార పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈక్రమంలో స్వచ్ఛమైన ప్రేమను పంచుతున్నందుకు విఘ్నేశ్‌కు నయన్ ధన్యవాదాలు తెలుపుతూ ఒక పోస్ట్ పెట్టింది. ఇంతకీ, నయనతార ఏం పోస్ట్ పెట్టారంటే.. 'ఒకరిపైఒకరు ఇంతగా ఎలా ప్రేమ చూపుతారనేది ఎప్పటికీ సమాధానం దొరకని ఆశ్చర్యపరిచే విషయమే.. కానీ.. నీ రూపంలో దానికి నాకు సమాధానం దొరికింది. నీ ప్రేమను వర్ణించడానికి నాకు మాటలు చాలవు. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా ప్రారంభమైన మన ప్రయాణం నలుగురుగా మారింది. ఇంతకుమించి కోరుకోవడానికి ఏముంది? స్వచ్ఛమైన ప్రేమ ఎలా ఉంటుందో నువ్వు నాకు చూపించావు. నా జీవితభాగస్వామికి పెళ్లిరోజు శుభాకాంక్షలు" అంటూ నయనతార శుభాకాంక్షలు తెలిపింది.

## అదిరిన అఖండ-2 టీజర్



ఎప్పుడెప్పుడా అని బాలకృష్ణ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసిన 'అఖండ 2' టీజర్ వచ్చేసింది. బాలకృష్ణ పుట్టినరోజు(జూన్ 10) సందర్భంగా చిత్ర బృందం ఆ సర్‌ప్రైజ్ ఇచ్చింది. బాలయ్య చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్స్, తమన్ అందించిన నేపథ్య సంగీతం అదుర్స్ అనిపించేలా ఉన్నాయి. బాలకృష్ణ- దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన విజయవంతమైన చిత్రం 'అఖండ'కు సీక్వెల్ ఇది. సంయుక్త, ఆది పినిశెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ఈ సినిమా విడుదల కానుంది.

## బ్లో అప్

శాలినీ పాండే



## రెండుసార్లు విరామం తప్పలేదు



కెరీర్‌లో రెండుసార్లు విరామం తీసుకోవాల్సి వచ్చిందన్నారు నటి సోనాలి బింద్రే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె.. నటన అంటే తనకెంతో ఇష్టమని.. ఎనిమిదో నెల గర్భిణిగా ఉన్నప్పుడు కూడా షూటింగులో పాల్గొన్నట్లు తెలిపారు. "నేను మాతృత్వపు దశను పూర్తిగా ఆస్వాదించాను. ఓ సినిమా సీక్వెల్లో నటించే సమయంలో నేను ప్రెగ్నెంట్ అని తెలిసింది. అయినా విరామం తీసుకోలేదు. 8 నెలల పాటు రోజూ షూటింగుకు వచ్చేదాన్ని. బిడ్డ కదలికలు తెలుస్తూ ఉండేవి. నా లోపల ఉన్న బిడ్డకు నేను ఏమైనా ఇబ్బంది కలిగిస్తున్నానా అనిపించింది. ఏం జరుగుతుందో తెలియలేదు. పనే ముఖ్యమనుకున్నాను. దాదాపుగా డెలివరీ సమయం వరకూ నటించాను. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత విరామం తీసుకున్నాను. అప్పటివరకూ నటిగా నా బాధ్యతలు ఎలా నిర్వర్తించానో, తల్లిగా కూడా నిర్వర్తించాలి కదా. అందుకే విరామం తీసుకున్నాను. మాతృత్వాన్ని ఆస్వాదించాను. ఆ తర్వాత టీవీ షో ద్వారా ప్రేక్షకులను పలకరించాను. అయితే ఆ షో చేస్తున్నప్పుడే క్యాన్సర్ నిర్ధరణ అయింది. దీంతో కెరీర్‌కు మరోసారి బ్రేక్ పడింది" అని చెప్పారు. ఇక క్యాన్సరు చికిత్స తీసుకున్న సమయంలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ తనకెంతో ధైర్యాన్నిచ్చారని సోనాలి తెలిపారు. న్యూయార్క్‌లో తన చికిత్స ఎలా సాగుతుందని రోజూ ఆరా తీసేవారని గుర్తు చేసుకున్నారు. రెండుసార్లు న్యూయార్క్ వచ్చి తనను పరామర్శించినట్లు చెప్పారు. ఆ సమయంలో కోలుకోవడానికి సల్మాన్ ఎంతో మద్దతిచ్చారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'నో'చెప్పిన విక్రమ్



ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులు ఎదురుచూస్తోన్న ప్రాజెక్ట్‌లో ఎస్ఎస్ఎంబి-29 ఒకటి. రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రానున్న సినిమాకు సంబంధించిన ఎలాంటి వార్తలైనా నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ భారీ ప్రాజెక్ట్‌లో ఓ పాత్రను స్టార్ హీరో విక్రమ్ రిజెక్ట్ చేసినట్టు బాక్సాఫీస్ వద్ద టాక్ వినిపిస్తోంది. దర్శకధీరుడు ఈ సినిమాను భారీస్థాయిలో రూపొందిస్తోన్న విషయం తెలిసిందే. అగ్రతారలు ఇందులో భాగం కానున్నారు. స్టార్ హీరో విక్రమ్‌ను ఇందులో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన ఈ ప్రాజెక్టుకు నో చెప్పారని సమాచారం. దీనిపై చర్చలు జరిగాయని ఈ దశలో విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్టు తెలుస్తోంది. 'సలార్'లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో సుకుమారన్ అదరగొట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు మహేశుకు విలన్‌గా ఈ హీరో నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నో నెలల ప్రీ ప్రొడక్షన్ పనుల తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో రాజమౌళి దీని షూటింగును ప్రారంభించారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నప్పటికీ.. ఇంతవరకు వాళ్ల పాత్రలకు సంబంధించి ఏ అధికారిక ప్రకటనా వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్ మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు కూడా ఇటీవల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నట్టు ప్రచారం సాగుతోంది. అటవీ నేపథ్యంలో సాగే, ప్రపంచాన్ని చుట్టేసే ఓ సాహసికుడి కథగా ఇది సిద్ధమవుతోంది.

పోస్టు ప్రొడక్షన్స్‌లో

## ది రాజా సాబ్

కమర్షియల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా 'ది రాజా సాబ్' రాబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం టీమ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను శరవేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ఈ వారంలో ప్రభాస్ డబ్బింగ్ చెప్పనున్నాడని.. అన్నట్టు తన పాత్రకు హిందీలో కూడా ప్రభాసే డబ్బింగ్ చెప్పనున్నారని తెలుస్తోంది. ఇక ఈ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ సినిమాని నిర్మిస్తున్నారు. సినిమాపై ఇప్పటికే భారీఅంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ చిత్రషూటింగ్‌తోపాటు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ నిర్విరామంగా జరుగుతుంది. అన్నట్టు ఈ చిత్రంలో సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.



## నెగెటివ్ షేడ్స్‌లో పూరి హీరో

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్.. లైగర్, డబుల్ ఇస్మార్ట్‌వంటి డిజాస్టర్ల తర్వాత కొత్త సినిమా బెగ్గర్‌ని విజయ్ సేతుపతి హీరోగా ప్రకటించాడు. విజయ్ సేతుపతి పాత్రలో మూడు కోణాలు ఉంటాయని, పైగా విజయ్ సేతుపతి నెగిటివ్ షేడ్స్‌లో కనిపిస్తాడని తెలుస్తోంది. అన్నట్టు ఈ సినిమా కోసం పూరి ప్రత్యేకంగా విజయ్ సేతుపతి లుక్‌ను కూడా డిజైన్ చేస్తున్నాడట. మొత్తానికి పూరి ఈసారి కొత్తగా ట్రై చేస్తున్నాడు. ఐతే, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వచ్చిన "డబుల్ ఇస్మార్ట్" ఆశించిన స్థాయిలో పాజిటివ్ టాక్‌ను తెచ్చుకోలేక పోయింది. ముఖ్యంగా పూరి గత సినిమాలతో పోల్చుకుంటే.. ఈ సినిమాలో బలమైన కంటెంట్ మిస్ అయ్యింది అంటూ కామెంట్స్ వినిపించాయి. ఈ నేపథ్యంలో పూరి, విజయ్ సేతుపతి కోసం ఎలాంటి కథను రాశాడో చూడాలి.

## మణిరత్నం అభిమానిని

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే ఎప్పటి నుంచో అభిమానం. నేను మణిరత్నం సినిమా లకు అభిమానిని. చాలాసార్లు ఆయన తో కలిసి పనిచేయాలి అనుకున్నాను. చెన్నై వచ్చినప్పుడల్లా ఆయన్ను కలుస్తుంటాను. ఎన్నోసార్లు మేమిద్దరం కలిసి పనిచేయాలని అనుకున్నాం' అని అమీర్ తెలిపాడు. అమీర్ ఇంకా మాట్లాడుతూ.. 'మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం. కానీ ఎన్నటికైనా మణిరత్నంతో మూవీ చేయాలని ఉంది. అది భవిష్యత్‌లో నెరవేరుతుందనే ఆశ నాకు ఉంది. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు' అంటూ అమీర్ ఖాన్ మణిరత్నం గురించి క్రేజీ కామెంట్స్ చేశాడు.